ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ శుక్రవారం 26-04-2024 సంపుటి: 17 సంచిక: 46 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

వరంగల్ పట్టభద్ర ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల సంఘం

హైదరాబాద్,ఏప్రిల్25: వరంగల్ - ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించిన షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం గురువారం విడుదల చేసింది. ఈ ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ మే 2వ తేదీన జారీ కానుంది. మే 2 నుంచి 9వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. 10వ తేదీన నామినేషన్లను

మిగతా 2లో..

నిబంధనలు ఉల్లంఘించిన కాంగ్రెస్, బీజేపీ

ఇరుపార్టీల అధ్యక్షులకు ఈసీ నోటీసులు

న్యూఢిల్లీ,ఏప్రిల్25: లోక్‌సభ ఎన్నికల్లో పోటాపోటీగా ప్రచారం చేస్తున్న పార్టీలు ఒకడుగు ముందుకేసి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ని ఉల్లంఘిస్తున్నాయి. ఎంసీసీని ఉల్లంఘించినందుకుగానూ ఈసీ దేశంలోని రెండు ప్రధాన జాతీయ పార్టీలకు షాక్ ఇచ్చింది. వివాదాస్పద వ్యాఖ్యలు చేసి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ని అతిక్రమించినందుకు బీజేపీ,

మిగతా 2లో..



రిజర్వేషన్లు రద్దుకు ప్రధాని మోదీ కుట్ర

అందుకే 400సీట్ల రాగం అందుకున్నారు

వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే..

బీజేపీకి ఓటు వేస్తే హక్కును కాలరాసుకున్నట్టే

జిఎస్టీతో ప్రజలపై మోయలేని భారం

బీజేపీ నయవంచన పేరుతో ప్రజా ఛార్జ్‌షీట్

గాంధీభవన్‌లో ఆవిష్కరించిన సిఎం రేవంత్ రెడ్డి

రిజర్వేషన్లు రద్దుకు ప్రధాని మోదీ కుట్ర చేస్తున్నారని పిసిసి చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అందుకే 400 సీట్ల రాగం అందుకున్నారని అన్నారు. పదేండ్ల బీజేపీ పాలనపై గాంధీభవన్‌లో ప్రజాచార్జ్ షీట్‌ను రేవంత్ రెడ్డి విడుదల చేశారు. బీజేపీ నయవంచన పేరుతో ప్రజా ఛార్జ్‌షీట్‌ని కాంగ్రెస్ ఆవిష్కరించింది. పదేళ్ల మోసం- వందేళ్ల విధ్వంసం అంటూ బీజేపీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్‌షీట్ విడుదల చేసింది.

హైదరాబాద్,ఏప్రిల్25:

రిజర్వేషన్లు రద్దుకు ప్రధాని మోదీ కుట్ర చేస్తున్నారని పిసిసి చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అందుకే 400 సీట్ల రాగం అందుకున్నారని అన్నారు. పదేండ్ల బీజేపీ పాలనపై గాంధీభవన్‌లో ప్రజాచార్జ్ షీట్‌ను రేవంత్ రెడ్డి విడుదల చేశారు. బీజేపీ నయవంచన పేరుతో ప్రజా ఛార్జ్‌షీట్‌ని కాంగ్రెస్ ఆవిష్కరించింది. పదేళ్ల మోసం- వందేళ్ల విధ్వంసం అంటూ బీజేపీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లు రద్దు చేయడమే బీజేపీ విధానం.. అందుకే 400 సీట్లు కావాలని అంటోంది.. 2/3 మెజారిటీతో రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోంది.. అంటూ ఆరోపించారు. బిజెపికి వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే.. బీజేపీకి ఓటు వేస్తే మీ హక్కును కాలరాసుకున్నట్టే.. అంటూ పేర్కొన్నారు. రిజర్వేషన్లు ఉండాలా, రద్దు కావాలా అనే దానికి.. ఈ ఎన్నికలు రెఫరెండం.. అంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి దీపాదాస్ మున్షీ, మంత్రులు కోమటిరెడ్డి, భట్టి ,పొన్నం పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. రిజర్వేషన్లు ఉండాలా.. వద్దా అనే దానికి ఈ లోక్‌సభ ఎన్నికలు రెఫరెండం అని అన్నారు. బీజేపీ

మిగతా 2లో..

పదేళ్ల బిజెపి పాలనలో భ్రష్టుపట్టిన దేశం

అన్ని రంగాల్లో పాలనా వైఫల్యం

బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళలపై దాడులు

రూపాయి విలువ దారుణంగా పడిపోయినా చర్యల్లేవు

నినాదాలతో హోరెత్తించడం తప్ప జరిగింది శూన్యం

సూర్యాపేట సభలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్

భువనగిరి వరకు కేసీఆర్ రోడ్ షో

పంటనష్టపోయిన రైతుకు పరామర్శ

సూర్యాపేట,ఏప్రిల్25:

పదేండ్ల బీజేపీ పాలనలో ఏ వర్గానికి అయినా న్యాయం జరిగిందా అంటే లేదనే చెప్పాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఎక్కడ చూసినా మహిళలపై దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఆరోపించారు. దళిత, పేద మహిళలపై దాడులే జరుగుతున్నాయని అన్నారు. దేశ చరిత్రలో ఏనాడు కూడా పడిపోని విధంగా రూపాయి విలువ రూ.83కి

మిగతా 2లో..

మరోమారు ప్రధానిగా మోదీ రావాలి

తెలంగాణలో 12 సీట్లు గెలవాల్సిందే

అవినీతిలో కూరుకుపోయిన బిఆర్ఎస్, కాంగ్రెస్

రఘునందన్‌కు మద్దతుగా సిద్దిపేట సభలో అమిత్ షా

సిద్దిపేట,ఏప్రిల్25:

లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు మరో పక్షం రోజుల సమయమే ఉండడంతో బీజేపీ అగ్ర నాయకత్వం తెలంగాణపై దృష్టి పెట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ బహిరంగ సభలు, రోడ్డు షోలు, వీధి సమావేశాలు, ఇంటింటి ప్రచారం ఉధృతం చేసింది. ఆయా సభలు, రోడ్డు షోల్లో పాల్గొనేందుకు బీజేపీ అగ్ర నాయకత్వం తరలివస్తోంది. మెదక్ పార్లమెంటు అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా సిద్దిపేట లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మరోసారి నరేంద్ర మోదీని ప్రధానిని చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. 400కు పైగా స్థానాల్లో భాజపాని గెలిపించాలని కోరారు.

మిగతా 2లో..

కాళేశ్వరంపై అధికారులతో జస్టిస్ చంద్రఘోష్ సమీక్ష

అవకతవకలపై పలు విషయాల్లో ఆరా

అవసరమైతే కేసీఆర్‌నూ విచారిస్తామని వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్25:

కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇరిగేషన్ అధికారులతో జ్యూడిషియల్ విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్రఘోష్ సమావేశం అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు భద్రత, పిల్లర్ల కుంగుబాటుపై జస్టిస్ చంద్రఘోష్, ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. అవసరమైతే మాజీ సీఎం కేసీఆర్ ను పిలిచి మాకు కావాల్సిన సమాచారాన్ని తీసుకుంటామన్నారు. రెండు మూడు రోజుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పేపర్ ప్రకటన ఇచ్చి ప్రజల అభిప్రాయ సేకరణ చేస్తామన్నారు. నిపుణుల అభిప్రాయాలను తీసుకొని విచారణ మొదలు

మిగతా 12లో..

ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

ప్రభాకర్‌రావుకు రెడ్‌కార్నర్ నోటీసులు?

హైదరాబాద్,ఏప్రిల్25: ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకున్నది. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయ్యాయి. ఇప్పటికే ఆయనపై పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీచేసిన విషయం తెలిసిందే. అయిదే ఆ నోటీసులకు ప్రభాకర్ రావు నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో తాజాగా రెడ్ కార్నర్ తాఖీదులిచ్చారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రణీత్ రావును పోలీసులు అరెస్టు చేసిన తర్వాత ఫ్యామిలీ ట్రిప్

మిగతా 12లో..

పరీక్షల్లో ఫెయిల్ అయ్యామనే మనస్తాపం

ఒక్కరోజులోనే ఆరుగురు ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్య

ఫెయిలవుతాననే భయంతో మరో విద్యార్థిని ఆత్మహత్య

తెలంగాణలో పలు చోట్ల విషాద ఘటనలు

హైదరాబాద్,ఏప్రిల్25: తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు బుధవారం విడుదలైన సంగతి తెలిసిందే. పరీక్షల్లో ఫెయిల్ అయ్యామనే మనస్తాపంతో కేవలం ఒక్కరోజులోనే ఆరుగురు ఇంటర్

మిగతా 12లో..

అమరవీల స్థూపం వద్దకు రా..

రాజీనామా పత్రంతో నేను వస్తా.. నువ్వు వస్తావా?

రాజీనామా లేఖలను ఇద్దరం మేధావుల చేతిలో పెడదాం

నువ్వు మాట మీద నిలబడే వాడివి అయితే రా!

సిఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే హరీష్‌రావు సవాల్

హైదరాబాద్,ఏప్రిల్25:

తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో భాగంగా మెదక్ రోడ్ షోలో ఎమ్మెల్యే హరీష్ రావు సంచలన కామెంట్స్ చేశారు. అమరవీల స్థూపం వద్దకు రాజీనామా పత్రంతో తాను వస్తానని.. నువ్వు వస్తావా.. అని ప్రశ్నించారు. ఆగష్టు 15 లోపు రుణమాఫీ చేయడం నిజమైతే, ఆరు హామీలు అమలు చేయడం నిజం అయితే అమరవీరుల స్థూపం వద్దకు రా.. రాజీనామా లేఖలను ఇద్దరం మేధావుల చేతిలో

మిగతా 12లో..

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు లైన్ క్లియర్

ఎట్టకేలకు పర్యావరణ అనుమతి లభ్యం

విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు..!

హైదరాబాద్,ఏప్రిల్25: గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు ఎట్టకేలకు పర్యావరణ అనుమతి లభించింది. పర్యావరణ అనుమతులను సిఫారసు చేస్తూ కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖకు చెందిన నిపుణుల కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో

మిగతా 12లో..

ముగిసిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

రాష్ట్ర వ్యాప్తంగా 547 నామినేషన్లు దాఖలు

హైదరాబాద్ మాధవీలత ఆస్తులు 218 కోట్లు

నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి 32కోట్లు

నామినేషన్లలో ఆస్తుల వివరాల వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్25:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. ఈరోజు ఉదయం వరకు రాష్ట్ర వ్యాప్తంగా 17 పార్లమెంట్ స్థానాలకు 547 మంది అభ్యర్థులు 856 సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల సంఘం విడుదల చేసింది. చివరి రోజు కావడంతో భారీగా నామినేషన్లు దాఖలు అయినట్టు తెలుస్తోంది. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ ప్రక్రియ ముగియగా.. మొత్తం 17 స్థానాలకు గాను 600 మందికి పైగా అభ్యర్థులు

మిగతా 2లో..

సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

శుభకార్యానికి వెళ్తుండగా ఘోర ప్రమాదం

ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు దుర్మరణం

సూర్యాపేట,ఏప్రిల్25: శుభకార్యానికి వెళ్తుండగా సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని కారు ఢీకొని ఆరుగురు దుర్మరణం పాలయ్యారు.

మిగతా 12లో..

సంపాదకీయం

జనతా పార్టీలాంటి ఊపేదీ?

తొలిదశ పార్లమెంట్ ఎన్నికలు ముగిశాయి. రెండోదశకు శుక్రవారం పోలింగ్ జరుగనుంది. మరో ఐదు దశల్లో పార్లమెంట్ ఎన్నికలు ముగిసిపోనున్నాయి. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. అయితే ఇప్పటికీ ప్రచారంలో బిజెపియే ముందున్నది. తరవాత కాంగ్రెస్ కనిపిస్తోంది. అయితే కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పడ్డ ఇండియా కూటమి ఎక్కడా బలంగా ప్రచారం చేసినట్లుగా కనిపించడం లేదు. జనతా పార్టీ హయాంలో వచ్చిన ఊపు రావడం లేదు. ఐక్యతో బలం కనిపించడం లేదు. ఈ క్రమంలో రానున్న ఐదు దశల్లో అయినా ఉమ్మడిగా ప్రచారం చేస్తేనే ప్రజల్లో కొంత మార్పు కానరావచ్చు. అలాగే సమస్యలపై ప్రజలకు జాతీయ స్థాయిలో స్పష్టమైన హామీ కూడా దక్కగలగాలి. అప్పుడే విపక్ష కూటమిని ప్రజలు నమ్ముతారు. జాతీయ రాజకీయాల్లో మార్పులీసుకుని వచ్చి..మోడీకి వ్యతిరేకంగా గంట కట్టాలని ప్రయత్నాలు ప్రారంభించిన నితీశ్ కుమార్ మళ్లీ మోడీ గూటికే చేరారు. ఇండియా కూటమిని స్థాపించినా పెద్దగా ప్రభావం చూపలేకపోతోంది. తాజాగా అఖిలేశ్ యాదవ్, తేజస్వీ యాదవ్ కలసికట్టుగా బయలుదేరారు. అయితే అంతా ఇండియా కూటమికి తలూపి ఒకే అన్నారు. ఇండియా కూటమి ఏర్పాటయ్యింది. ఎక్కడా కూటమి తరఫున ప్రచారం ఉమ్మడిగా నిర్వహించడం లేదు. కేవలం ఎవరికి వారు వారి పార్టీ గురించి మాత్రమే ప్రచారంలో చేసుకోవ డంతో ప్రజల్లో కూడ అయోమయం కనిపిస్తోంది. కాంగ్రెస్ వేరు..మిగతా పార్టీలు వేరన్న అభిప్రాయం ఉంది. ఇప్పటికే తొలిదశ పోలింగ్ ముగిసింది. రెండోదశ పోలింగ్ శుక్రవారం జరగ బోతున్నది. ఈ క్రమంలో కాంగ్రెస్, ఇతర ప్రాంతీయ పార్టీలు ఉమ్మడిగా ప్రచారం నిర్వహించిన దాఖలాలు లేవు. గట్టిగా పోరాడలేక చతికిల పడుతున్నారు. ఈ క్రమంలోమోడీ విసురుతున్న సవాళ్లకు ధీటుగా జవాబు చెప్పడంతో పాటు దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపాలో అన్నది వారిపద్ద ఖచ్చితంగా సమాధానం లేకుండా పోయింది. అధికారంలోకి వస్తే ఇప్పుడు సమస్యలను ఎలా అధిగమిస్తారో ప్రజలకు సరిగ్గా వివరణ ఇవ్వలేక పోతున్నారు. అంతెందుకు వయనాడ్‌లో రాహుల్‌పై సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి అన్నీరాజా పోటీ చేయడం ద్వారా ఎలాంటి సంకేతాలు పంపుతున్నామని గుర్తించడం లేదు. మోడీని ఢీకొనేందుకు చేస్తున్న ప్రయత్నాలకు ఇది పెద్ద విఘాతంగానే చూడాలి. కలసి నడుద్దామని ఒక్కరూ పట్టుదలగా ఉన్నట్లుగా కనబడడం లేదు. మోడీని పడగొట్టడమెలా..అంటూ తొడగొడుతన్న పార్టీల్లో జాతీయ ఐక్యత కానరావడం లేదు. జాతీయ విధానాలు ప్రకటించడం లేదు. పదేళ్ల పాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ పార్టీ కూడా తమ జాతీయ విధానం ఏమిటో ప్రకటించడం లేదు. వారు కులగణనపైనే తమ ప్రధాన దృష్టి సారించారు. మరోవైపు రాహుల్ తమ ప్రధాని అభ్యర్థి అని కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటోంది. ఇది కూడా మిగతా పార్టీలకు కొంత ఇబ్బందిగా ఉండొచ్చు. మోడీని గద్దె దించాలంటే రాజకీయా పార్టీల్లో ఐక్యత అవసరం అని గుర్తించడం లేదు. ప్రాంతీయ పార్టీల నేతలు ఎవరి స్వార్థం వారు చూసుకుంటున్నారు. కలసి నడవాల్సిన సమయంలో నితీశ్ కాడిపడేసి వెళ్లిపోయాడు. కాంగ్రెస్ బలహీన పడడంతో ఆ బాధ్యతను విపక్ష ప్రాంతీయ పార్టీలు చేపట్టాల్సి ఉంది. కానీ చేపట్టడం లేదు. సమస్య ఎక్కడ వచ్చిందంటే..ఎవరు ముందుకు వచ్చినా ముందుగా ప్రధాని ఎవరన్న చర్చ తెరపైకి తెస్తున్నారు. దీంతో విపక్షాల్లో ఐక్యత కానరావడం లేదు. దీనికి కారణం కూడా లేక పోలేదు. కేవలం ప్రధాని పదవిని ఆశిస్తున్న వారంతా జట్టు కట్టడంలో వెనకబడి పోతున్నారు. ప్రజలపై దొంగప్రేమ నటిస్తున్న వారికి కలసికట్టుగా పోరాటం చేయాలన్న సంకల్పం ఉండడం లేదు. ఎన్నికల దశలో కూడా మోడీకి గట్టి పోటీ ఇవ్వడం లేదన్న వాదనలు ఉన్నాయి. అందుకే గట్టిగా, ధృడచిత్తంతో కలసికట్టుగా బయలు దేరడం లేదు. అన్ని పార్టీల నేతలకు సొంత ఎజెండాలు ఉన్నాయి. దీంతో ఎవరికి వారు బిగుసుకుని కూర్చుంటున్నారు. మోడీకి కూడా ఇదే కలసివస్తోంది. దీనిని రాజకీయ పార్టీల నేతలు ముందుగా గమనించాలి. మోడీని పడగొట్టాలను కుంటున్న పార్టీల వారు..ఆయా రాష్ట్రాల్లో తాము ప్రజలకు ఏం చేస్తున్నామో ఆలోచించాలి. ఏ మేరకు ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామో అన్న ఆత్మవిమర్శ చేసుకోవాలి. నగదు బదిలీ కార్యక్రమాలు తప్ప అభివృద్ధి కార్యాక్రమాలపై ఆయాపార్టీలకు చిత్తశుద్ధి లేదు. దేశాన్ని ఎలా ముందుకు నడిపించాలన్న ధ్యాస లేదు. ఎంతసేపు కేంద్రం ఏం పెట్టిందన్న ధోరణిలో పాలనచేస్తూ విమర్శలతో కాలం వెళ్లదీస్తున్నారు. దేశానికి కావాల్సిన ప్రత్యమ్నాయా మార్గాలను చూపలేకపోతున్నారు. పార్టీల్లో దూకకుడు వ్యవహారం తీసుకుని వచ్చి మోడీని దింపుదామన్న నమ్మకం కలిగిస్తున్నా..ఆచరణ సాధ్యం కావడం లేదు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఎట్టిపరిస్థితుల్లోనూ గెలవ కూడదని అన్ని పార్టీలకు కూడా బలంగానే ఉంది. కేంద్రంలో ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి రాకూడదని అంతా పట్టుబడుతున్నారు. కేంద్రంలో ఆ పార్టీని ఓడించేందుకు రాష్ట్ర స్థాయిలో బీజేపీని వ్యతిరేకించే పార్టీలు పరస్పరం రాజీ పడాల్సిన అవసరం ఉంటుంది. రాష్ట్రాల్లో తమ అధికారం పదిలంగా ఉండాన్న ధ్యాస తప్ప ప్రాంతీయ పార్టీలకు మరోటి కానరావడం లేదు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న వేళ వివిధ అంశాలపై చర్చ జరిగేలా చేయాలి. అవే అంశాలనుప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి. మరో ఐదు దఫలాల ఎన్నికలు జరగాల్సి ఉంది. ప్రజల్లో వివిధ అంశాలపై ఏకాభిప్రాయం తీసుకుని రావాలి. జనతా ప్రయోగం లాంటి కదలిక తీసుకుని రావాలి. అప్పుడే ప్రజల్లో ఓ ప్రత్యమ్నాయం ఉందన్న స్ఫురణ కలుగుతుంది. కాంగ్రెస్‌తోనో, మరో పార్టీతో రాజకీయ విభేదాల కారణంగా జాతీయ స్థాయిలో అన్ని పార్టీలు బీజేపీని వ్యతిరేకించే కూటమి ఏర్పాటులో ముందుకు రావడం లేదు. దీంతో ఐక్యత పక్రియకు విఘాతం కలుగు తోంది. నిజానికి మోడీని దించాలను కుంటున్న నేతలు ఇప్పటికీ ఏకాభిప్రాయానికి రాలేదు. అసలు ఆయా పార్టీల్లో ఏం జరుగుతుందో తెలియక పార్టీ శ్రేణులు తికమకపడుతున్నారు. అలాగే ప్రధాని మోడీపైన ప్రజల్లో వ్యతిరేకత లేదనడానికి లేదు. అలాగని విపక్షాలపైనా ప్రజలకు ప్రేమలేదు. కాబట్టి మోడీకన్నా బెటర్ అన్న చర్చ వస్తే తప్ప ప్రజలు ఎవరినీ నమ్మరు. ఈ విషయాన్ని విపక్షాలు గుర్తించి ముందుకు సాగితేనే సఫలం అవుతారు.

మరోమారు ప్రధానిగా మోడీ రావాలి

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణలో కనీసం 12 సీట్లు గెలవాలని, మెదక్ భాజపా అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన 'భాజపా విశాల జన సభ'లో ప్రసంగించిన ఆయన తెలంగాణలో కనీసం 12 స్థానాల్లో భాజపాను గెలిపించాలని ఓటర్లను కోరారు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణానికి మోదీ కృషి చేశారు. కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేయాలన్న పట్టుదలతో ముందుకెళ్తున్నారు. మోదీని మూడోసారి ప్రధానిని చేస్తే అవినీతి అంతానికి కృషి చేస్తాం. తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాల్సి ఉంది. మజ్లిస్‌కు భయపడటం వల్లే భారాస, కాంగ్రెస్ నిర్వహించడం లేదు. భాజపా అధికారంలోకి వచ్చాక సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కచ్చితంగా నిర్వహిస్తాం అని అమిత్‌షా అన్నారు. కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేసేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఏకతాటిపై నడుస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతిలో మునిగిపోయాయి. కాంగ్రెస్ నేతలు తెలంగాణను ఢిల్లీ ఏటీఎంగా మార్చారని అమిత్‌షా తీవ్ర ఆరోపణలు చేశారు. ఇదిలా ఉంటే.. రాష్ట్రంలో ప్రధాని మోదీ మూడు రోజుల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ నెల 30న ప్రధాని జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఆందోల్‌లో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం, శేరిలింగంపల్లి పరిధిలోని ఐటీ ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. మే3న వరంగల్ పార్లమెంటు పరిధిలో నిర్వహించే బహిరంగ సభలో మోదీ పాల్గొంటారు. అలాగే, నల్లగొండ, భువనగిరి నియోజకవర్గాల కోసం సంయుక్తంగా నిర్వహించే మరో సభకూ హాజరవుతారు. 4న నారాయణపేట, వికారాబాద్‌లో నిర్వహించే ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటారు.

రిజర్వేషన్లు రద్దుకు ప్రధాని మోదీ కుట్ర

మొదటిపేజీ తరువాయి..

ఒక్క సీటు గెలిచినా రిజర్వేషన్ల హక్కులను కాలరాస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను కొనసాగిస్తామన్నారు. రిజర్వేషన్లు ఉండాలనేవాళ్ళు కాంగ్రెస్ కి, వద్దు అనేవాళ్ళు బీజేపీకి ఓటేయాలని సూచించారు. గత పదేళ్లుగా బీజేపీ ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేసిందని సీఎం రేవంత్ ఆరోపించారు. సీఏఏ, ఆర్టికల్ 370రద్దు, రైతుల చట్టాలు ..ఇలా ప్రతిపక్షాలు వద్దని వారించినా కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తుందన్నారు. రిజర్వేషన్లు రద్దు చేయాలనే భావాజాలంతో ఆర్ఎస్ ర్ఎస్ ఉందన్నారు. అప్పుల ఊబిలో నయా భారతాన్ని మోదీ తాకట్టు పెట్టారని సీఎం రేవంత్ ఆరోపించారు . 2014 నుంచి మోదీ ఒక్కరే 113 లక్షల కోట్ల అప్పులు చేశారని చెప్పారు. దేశం మీద 168 లక్షల కోట్లు భారం మోపారని తెలిపారు. జీఎస్టీ పేరుతో పన్నులు విధించి కేంద్రం ప్రభుత్వం దోచుకుంటుందన్నారు. పిల్లలు వాడే పెన్సిల్ పై కూడా మోదీ జీఎస్టీ వేశారని..భక్తులమని చెప్పుకునే బీజేపీ చివరకు అగరబత్తులపై కూడా జీఎస్టీ వేసిందని విమర్శించారు. దానీ,అంబానీ,అమెజాన్ ల ఒత్తిడిలకు మోదీ సర్కార్ తలొగ్గిందని మండిపడ్డారు. మోదీ 10 సంవత్సరాలలో ప్రభుత్వం సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అమ్మేశారని ఆరోపించారు. రూ.60 ఉన్న పెట్రోల్ రేటును ఇవాళ 110కి పెంచారని .. సామాన్యులు కూడా బతకలేని విధంగా నిత్యవసర ధరలు పెంచారని ధ్వజమెత్తారు. మళ్లీ మోదీ వస్తే దేశం సర్వనాశనమేనని అన్నారు. శసంపదను బీజేపీ ధనవంతులకు దోచిపెట్టిందని మండిపడ్డారు. దేశాన్ని, సంపదను కాపాడేందుకు కాంగ్రెస్ పోరాడుతోందన్నారు. మోదీ ప్రభుత్వం పదేండ్లలో 20 కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పి కేవలం 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందన్నారు. . ఢిల్లీ సరిహద్దులో లక్షల మంది రైతులు 16 నెలలు ధర్నా చేశారని ఆరోపించారు. రైతులను ఆదుకుంటామని చెప్పి 3 నల్ల చట్టాలు తెచ్చారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా.. కృష్ణా జలాల్లో వాటా వంటి అంశాలతో ఛార్జ్‌షీట్ లో పలు విషయాలను ప్రస్తావించింది.. వందేళ్లలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేయాలనేదే ఆర్ఎస్ఎస్ లక్ష్యం. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 2025కు వంద సంవత్సరాలు అవుతుంది. అందుకే రిజర్వేషన్లు రద్దు చేసేందుకు మోదీ కుట్ర చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో టూ థర్డ్ మెజార్టీ వస్తే.. రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ రేవంత్ రెడ్డి అన్నారు. అలా జరగకుండా ఉండాలంటే బీజేపీకి ఓటు వెయ్యొద్దంటూ సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాలు ఇస్తామని మోదీసర్కార్ మోసం చేసిందని.. కొందరి ఒత్తిళ్లకు మోదీ తలొగ్గారంటూ రేవంత్ పేర్కొన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారు.. హామీ ప్రకారం పదేళ్లలో 20కోట్ల ఉద్యోగాలివ్వాలి.. కానీ 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారన్నారు. అంతేకాకుండా.. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15లక్షలు వేస్తామన్నారు.. రూ.15 పైసలు కూడా వేయలేదన్నారు. అగ్గిపె÷-టటె, అగరుబత్తిపై కూడా జీఎస్టీ విధించారు.. నయా భారతాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారంటూ సీఎం రేవంత్ రెడ్డి÷ర్ అయ్యారు. పదేళ్లలో మోదీ రూ.113 లక్షల కోట్ల అప్పు చేశారు.. ఎల్ఐసీ సహా ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్మేస్తున్నారన్నారు.. డబుల్ ఇంజిన్ అంటూ బీజేపీ ఆర్ఎస్ఎస్ విధానాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రజలను మోసం చేసిందన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదని.. దేశ ఆస్తులు, సంపదను బడా వ్యాపారులకు అప్పగించాలని మోదీ ప్రభుత్వం చూస్తోందన్నారు.

పదేళ్ల బిజెపి పాలనలో భ్రష్టుపట్టిన దేశం

మొదటిపేజీ తరువాయి..

పడిపోయిందని తెలిపారు. అంతర్జాతీయంగా ఇదీ భారతదేశ గౌరవం.. ఇది బీజేపీ పరిపాలన ఫలితమని అన్నారు.

సూర్యాపేట రోడ్ షోలో కేసీఆర్ మాట్లాడుతూ.. మేక్ ఇన్ ఇండియా, సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్ వంటి పెద్ద పెద్ద నినాదాలు ఇచ్చారు.. వాటి వల్ల ఏమైనా లాభం జరిగిందా అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా 18 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని.. వాటిని భర్తీ చేయడానికి మోదీ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. భేటీ బచావో ? బేటీ పడావో అని నినాదమిచ్చారు..

మరి ఒక్క బేటీని అయినా బచాయించారా? ఒక్క బేటీ అయినా పడాయించారా? అని కేసీఆర్ ప్రశ్నించారు. ఒక పార్టీ ఏమో దేవుడి పేరు చెప్పి ఓట్లు అడుగుద్ది.. ఇంకో పార్టీ ఏమో ఏ ఊరికి వెళ్తే ఆ ఊరి దేవుడి మీద ఒట్లు పెట్టుకుంటుందని కేసీఆర్ విమర్శించారు. ఒకడేమో ఓట్లు.. ఒకడేమో ఒట్లు ఇదే రాష్ట్రంలో జరుగుతుందని విమర్శించారు. అద్భుతమైన యాదాద్రి దేవాలయాన్ని నిర్మించుకున్నాం.. కానీ ఏనాడైనా దాన్ని ఓట్ల కోసం వాడుకున్నామా? అని ప్రశ్నించారు. ఒకడొచ్చి బీజేపీకి బీఆర్ఎస్ బీటీమ్ అని కొంతమంది అంటున్నారని.. కానీ భువనగిరిలో ఏం జరిగిందని గుర్తుచేశారు. ఇక్కడ బీజేపీ, కాంగ్రెస్ మిలాఖత్ అయిపోయి.. బీఆర్ఎస్ చైర్మన్‌ను దించేశారని అప్పుడు కాంగ్రెస్ నుంచి చైర్మన్, బీజేపీ నుంచి వైఎస్ చైర్మన్ అయ్యారని చెప్పారు. మరి ఎవరికి ఎవరు బీ టీమ్ అని ప్రశ్నించారు. ఇవాళ మోదీ ప్రభుత్వ హయాంలో రూపాయి విలువ పడిపోయింది.. మహిళలకు రక్షణ లేదు.. పేదరికం, నిరుద్యోగం పెరిగిపోతుంది.. ఇలా అనేక సమస్యలు ఉంటే, అదేమీ లేదన్నట్టుగా.. అక్షింతలు కలపాలి, తీర్థం పుచ్చుకోవాలి, ప్రసాదం తినాలి, ఊరేగింపులు తీయాలి అన్నట్టుగా బీజేపీ తీరు ఉందని విమర్శించారు. ఈ అక్షింతలు, ఈ పులిహోర, ఈ తీర్థాలు, కాషాయ జెండాల ఊరేగింపులు మన కడుపు నింపుతుందా? అని ప్రశ్నించారు. మన పొలాలకు నీళ్లను తీసుకొస్తుందా అని నిలదీశారు. ప్రతి బోర్‌కు మీటర్ పెట్టాలని.. లేదంటే నిన్ను పడగొడతా, నీ ఎమ్మెల్యేలను కొంటా అన్నట్టుగా మోదీ ప్రభుత్వం వ్యవహరించిందని కేసీఆర్ గుర్తు చేశారు. నా తలకాయ తెగిబడ్డాసరే రాష్ట్ర ప్రజలకు కరెంటు కావాలి? మీటర్ పెట్టనని స్పష్టం చేశానని చెప్పారు. ' ఇప్పుడు బీజేపీకి ఓటేస్తే ఏమంటారు.. మేం రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలని చెప్పినా కూడా మాకే ఓటేసింద్రు.. అందుకే తెల్లారి నుంచే మీటర్లు పెడతారు' అని కేసీఆర్ అన్నారు. అందుకే రైతులు ఆలోచించుకోవాలని సూచించారు. మోదీ వచ్చి రాగానే ఏడు మండలాలను తీసుకెళ్లి ఏపీకి ఇచ్చేశారని కేసీఆర్ తెలిపారు. 400 మెగావాట్ల సీలేరు ప్రాజెక్టును తీసుకెళ్లి ఆంధ్రాకు అప్పజెప్పారని మండిపడ్డారు. మోదీ లేకుండా, బీజేపీ లేకుండా ఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్న తెలంగాణకు బ్రహ్మాండంగా లాభం జరిగేదని అన్నారు. తెలంగాణ భారీగా నష్టపడ్డదే బీజేపీ కేంద్ర ప్రభుత్వం వల్ల అని వ్యాఖ్యానించారు. మళ్లీ సిగ్గులేకుండా ఓట్లు ఎలా అడుగుతున్నారని ప్రశ్నించారు. ఆనాడు తప్పిపోయి ఓటేస్తే నలుగురు ఎంపీలుగా గెలిచారు. వీళ్లు ఒక్క రూపాయి పనైనా చేశారా? ఇప్పుడు గెలిపిస్తే ఏం చేస్తారని విమర్శించారు. ' మా వయసు మీరిపోతుంది.. ఈ తెలంగాణ మీది.. భవిష్యత్తు మీది.. ఈ రాష్ట్రాన్ని ముందుకు నడిపేది మీరు.. పార్లమెంటులో ఏం జరుగుతుంది? ఎవరు గెలిస్తే మనకు మేలు జరుగుతుందనేది యువకులు ఆలోచించాలని' చెప్పారు. సూర్యాపేట నుంచి భువనగిరికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్ షో కొనసాగుతోంది. ముందుగా తిమ్మాపురం, అర్వపల్లి, దేవరుప్పల, పాలకుర్తి, ఆలేరు మీద కేసీఆర్ రాయదుర్గం చేరుకున్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట మండలం ఎర్కారం గ్రామ సమీపంలోని దుబ్బ తండా రైతు ధరావత్ నర్సింహాను కేసీఆర్ కలిశారు. ఈ సందర్భంగా తన పొలానికి నీళ్లందక పంట పూర్తిగా ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కండ్ల నీళ్లు పెట్టుకున్న రైతు ధరావత్ నర్సింహాకు కేసీఆర్ ధైర్యం చెప్పారు.కాగా, తన ఐదెకరాల వరి పంట ఎండిపోవడంతో ఎంతో ఆవేదనతో పొలంలోనే దుఃఖించిన రైతు ధరావత్ నర్సింహా వీడియో ఇటీవల సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఈ క్రమంలోనే తన రోడ్ షోలో భాగంగా దుబ్బా తండా వద్ద ఆగిన కేసీఆర్ ధరావత్ నర్సింహాను కలిసి ధైర్యం చెప్పారు.

వరంగల్ పట్టభద్ర ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

మొదటిపేజీ తరువాయి..

పరిశీలించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ మే 13. ఈ ఉప ఎన్నికకు మే 27వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. 27న ఉదయం 8 గంటల నుంచి

సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ పక్రియ కొనసాగనుంది. జూన్ 5వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. వరంగల్ - ఖమ్మం- నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో ఈ పట్టభద్రుల నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది.

నిబంధనలు ఉల్లంఘించిన కాంగ్రెస్, బీజేపీ

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ పార్టీలకు ఈసీ గురువారం నోటీసులు జారీ చేసింది.ఆయా పార్టీల నేతలు చేసిన వ్యాఖ్యలపై బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఏప్రిల్ 29 ఉదయం 11 గంటలలోపు వివరణ ఇవ్వాలని ఆదేశించింది. అయితే ఈసీ నోటీసులో నిబంధనలు

అతిక్రమించిన నేతల పేర్లను పేర్కొనకపోవడం గమనార్హం. 'సాధారణంగా పార్టీలు తమ అభ్యర్థులపట్ల బాధ్యత కలిగి ఉండాలి. వారి ఆదేశాలు లేకుండా ఎలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయొద్దు. కానీ పార్టీల అధినేతలే ఈ కామెంట్లు చేస్తున్నారు. ఉన్నత స్థాయిలో ఉన్నవారి ప్రసంగాలు ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఈసీ నిబంధనలు అతిక్రమించినందుకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత నడ్డా, ఖర్గేలపై ఉంది. తమ అభ్యర్థులు, ముఖ్యంగా స్టార్ క్యాంపేనర్ల ప్రవర్తనకు రాజకీయ పార్టీలు ప్రాథమిక బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తుల ప్రచార ప్రసంగాలు మరింత తీవ్రమైన పరిణామాలను కలిగి ఉంటాయని తెలిపింది' అని ఈసీ తన నోటీసులో పేర్కొంది.మతం, కులం, వర్గం, భాష ప్రాతిపదికన విద్వేషం, విభజన సృష్టిస్తున్నారని బీజేపీ, కాంగ్రెస్‌లు ఈ మధ్యే పరస్పరం ఆరోపించుకున్నాయి. ఇటీవల, రాజస్థాన్‌లోని ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, చొరబాటుదారులకు, ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి దేశ సంపదను పంచవచ్చని అన్నారు. ఈ వ్యాఖ్యలను కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. ప్రధాని హిందువులు, ముస్లింలను విభజించాలని చూస్తోందని ఆరోపించింది. ఈసీ ప్రధాని వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ కోరింది. మరోవైపు రాహుల్ గాంధీ తన ర్యాలీలలో అనుచిత భాష ఉపయోగించారని బీజేపీ ఎన్నికల కమిషన్‌కి ఫిర్యాదు చేసింది. రాహుల్ గాంధీ తమిళనాడులో భాషా ప్రాతిపదికన ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నించారని బీజేపీ ఆరోపించింది. దీంతో అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ పార్టీలకు ఈసీ నోటీసులు పంపింది. నోటీసుపై ఇరుపార్టీలు ఇంకా స్పందించలేదు. 2024 లోక్‌సభ ఎన్నికల తొలి దశ పోలింగ్ ఏప్రిల్ 19న ప్రారంభమైంది. జూన్ 1 వరకు 44 రోజుల పాటు ఓటింగ్ ఏడు దశల్లో జరుగుతుంది. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.

కాంగ్రెస్ వారసత్వపన్నుతీసుకురావాలని చూస్తోంది

మొరెనా,ఏప్రిల్25: కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్రమోడీ, బీజేపీ నాయకులు విమర్శల తీవ్రత పెంచారు. ఇప్పటికే రాహుల్ గాంధీ చేసిన " సంపద పునర్విభజన", శామ్ పిట్రోడా చేసిన "వారతస్వ పన్ను" వ్యాఖ్యలపై ప్రధాని ఘాటుగా స్పందిస్తున్నారు. అన్ని రాష్ట్రాల ఎన్నికల ర్యాలీల్లో ఈ ప్రస్తావననే ముందుకు తీసుకువస్తున్నారు. తాజాగా మరోసారి వారసత్వ పన్నుపై ప్రధాని నరేంద్రమోడీ మధ్యప్రదేశ్ మొరెనాలోని ఎన్నికల ర్యాలీలో ప్రస్తావిస్తూ, కాంగ్రెస్‌పై సంచలన ఆరోపణలు చేశారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1984లో మరణించిన తర్వాత అధికారంలోకి వచ్చిన రాజీవ్ గాంధీ, మరణానంతరం ఆమె సందప ప్రభుత్వానికి వెళ్లకుండా కాపాడేందుకు వారసత్వ పన్నును రద్దు చేశారని, ఇప్పుడు కాంగ్రెస్ మళ్లీ ఆ పన్నుని తీసుకురావాలని భావిస్తోందని ప్రధాని మోడీ ఆరోపించారు. కాంగ్రెస్ మతప్రాతిపదికన విభజనకు అంగీకరించి దేశాన్ని విచ్ఛిన్నం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వానికి తమ డబ్బు వెళ్లకుండా రాజీవ్ గాంధీ వారసత్వ పన్నుని రద్దు చేశారని అన్నారు.కాంగ్రెస్ ఓవర్సీస్ చైర్మన్ శామ్ పిట్రోడా మాట్లాడుతూ.. అమెరికాలో వారసత్వ పన్ను ఉందని, ఇండియాలో కూడా తీసుకురావాలని కోరాడు. ఈ వ్యాఖ్యలు తీవ్ర వివాదస్పదం అయ్యాయి. ప్రజల సంపదను లాక్కునేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ప్రధాని మోడీ ఓటర్లను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మరోవైపు రాహుల్ గాంధీ ఇటీవల సంపద సర్వే చేస్తాని, సంపద పునర్విభజన చేస్తామని చెప్పడం కూడా వివాదాస్పదంగా మారింది. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై ప్రధాని మోడీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం రాజస్థాన్ బన్స్వారాలో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ.. " కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మన సంపదను చొరబాటుదారులు, ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి పంచాలని చూస్తోంది"అని ఆరోపించారు. గతంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఈ దేశ వనరులపై ముస్లింలకు తొలిహక్కు ఉందనే వ్యాఖ్యలను ప్రధాని ప్రస్తావించారు. కాంగ్రెస్ మన తల్లులు, సోదరీమణులు మంగళసూత్రాలను, బంగారాన్ని లాక్కోవాలని చూస్తోందని విమర్శలు గుప్పించారు. ఇదిలా ఉంటే కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఓబీసీ రిజర్వేషన్ కోటాలో ముస్లిం కోటా వర్తింపచేస్తున్నట్లు ప్రకటించడం మరో వివాదాన్ని రాజేసింది. మతప్రాతిపదిక రిజర్వేషన్లను రాజ్యాంగం ఆమోదించ

నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 25, (ప్రజా జ్యోతి):
రామకృష్ణాపూర్ పట్టణంలోని జెడ్పి బాయ్స్ హై స్కూల్, అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న తాగునీటి సౌకర్యం టాయిలెట్స్ పునరుద్ధరణ,

యూరినల్ నిర్మాణ పనులను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య గురువారం పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అన్ని నిర్మాణ పనులను క్వాలిటీతో వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కే.చౌదరి (ఎఫ్.ఏ.ఓ) ఎస్ఓ-4 ఎస్. శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 25, (ప్రజా జ్యోతి):
లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో గురువారం బిజెపి జిల్లా మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు వేముల సరస్వతి ఆధ్వర్యంలో, బిజెపి

పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు పాకాల శ్రీలత అధ్యక్షతన 19వ వార్డు 70వ బూతులో బీజేపీకి చెందిన మహిళలు ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ మహిళా ఓటర్లతో నరేంద్ర మోదీ గత పది సంవత్సరాల కాలంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించి పేదలకు అండగా నిలిచారని, నరేంద్ర మోదీకి మరోసారి ఓటు వేసి ప్రధానమంత్రి చేయాల్సిన బాధ్యత మహిళలందరిపై ఉందని చెబుతూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు ధనలక్ష్మి, మహిళ నాయకురాలు గజంగి రామదేవి, తోట పద్మ, రాచకొండ శారద తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 25, (ప్రజా జ్యోతి):

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆర్కేపీ ఓసిపి ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ నందు ప్రాజెక్టు ఆఫీసర్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని వీలైనంతవరకు అందరూ సైకిల్ మీద ప్రయాణం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ రామరాజు, ఏఐటియుసి ఆర్కెపి బ్రాంచ్ సెక్రటరీ ఆంజనేయులు, ఓసిపి కార్మికులు పాల్గొన్నారు.

సెయింట్ జాన్స్ హై స్కూల్ ఆధ్వర్యంలో స్కాలర్షిప్ టెస్ట్

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 25, (ప్రజా జ్యోతి):
రామకృష్ణాపూర్ పట్టణంలోని సెయింట్ జాన్స్ హై స్కూల్ లో పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు స్కాలర్షిప్ టెస్ట్ ఏప్రిల్ 29 సోమవారం ఉదయం 10 గంటల నుంచి 11:30 వరకు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుమన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే ఈ స్కాలర్షిప్ టెస్టులో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు వారి మెటర్ను ఫీజులో భారీ రాయితీని కల్పించనున్నారని తెలిపారు. టెస్ట్ లో 90 శాతానికి పైగా మార్కులు సాధించే విద్యార్థులకు సదరు విద్యార్థి చేరే తరగతి నుండి పదవ తరగతి వరకు కూడా పూర్తి ఉచిత విద్యను అందించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9989236655 లో సంప్రదించాలని అన్నారు.

స్టేట్ ర్యాంకు సాధించిన సృజన కు భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆత్మీయ సన్మానం

ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి)
భైంసా పట్టణ కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న గడపాలె అంబాదాస్, సంగీతహాదంపతుల రెండవ కుమార్తె సృజన స్టేట్ ర్యాంకు సాధించిన సందర్భంగా భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్హౌజ్ సి.ఐ రాజారెడ్డి ఆమెను సన్మానించి రివార్డు అందజేసి అభినందించారు. శ్రీ చైతన్య జూనియర్ కళాశాల మియాపూర్ లో బై పీ సీ మొదటి సంవత్సరం చదువుతుంది. బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించి రాష్ట్రం లోనే బై పీ సీ గ్రూప్ లో రెండవ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా సృజన్ మాట్లాడుతూ తన లక్ష్యం భవిష్యత్తులో డాక్టర్ గా నిరుపేదలకు సహాయం చేయాలని తెలిపారు.

నలుగురు అమరులు.. పదుల సంఖ్యలో లొంగుబాట్లు

నాడు వారికి కంచుకోట
నేడు అన్నలంటే తెలియని వైనం
సంగీతక్క శవం కోసం ముందు కు రాని గ్రామ ప్రజలు!?
ఎన్నికల వేళ లో ఆదివాసి మ హిళా కుటుంబాన్ని పరామర్శిం చని ఆదివాసీ నేతలు
డేడ్రా గ్రామం పై ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 25, (ప్రజా జ్యోతి)
ఒకప్పుడు అదిలాబాద్ జిల్లా అంటే అన్నల జిల్లాగా పేరొందిం ది. ఆదిలాబాద్ జిల్లా నేడు వా రి ప్రభావం లేని జిల్లాగా మార బోతుంది. ఒకప్పుడు నక్సలైట్ల కు కంచు కోటగా ఉన్న మారు మూల గ్రామాలలో నేడు వారి ఆచూకీ లేకపోగా వారు అన్న లంటే కూడా తెలియని పరిస్థితి నెలకొంది. ఇటీవల ఛత్తీస్ గడ్ లో జరిగిన భీకర ఎన్ కౌంటర్ లో మృతి చెందిన జిల్లా కు చెందిన సంగీతక్క పార్థివ దే హం ను తీసు కెళ్లటానికి గ్రామ ప్రజలు ముందుకు రాలేక పోవ డం చర్చనీయాంశం గా మారిం ది. పూర్వపు మాజీ మావో యి స్టు ఉ ద్యమకారులలో తీవ్ర ఆం దోళన వ్యక్తం అవుతోంది. అది లాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రానికి 20 కిలో మీ టర్ల దూరంలో మహారాష్ట్ర సరి హద్దును గల దట్టమైన అటవీ ప్రాంతానికి ఆనుకొని ఉన్న గ్రా మమే డేడ్రా గ్రామంలో నలభై ఆదివాసి కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. గతంలో ఈ గ్రా మంలో అప్పుడే నక్సల్స్ ప్రస్తు తం (మావో యిస్టులు) ప్రభు త్వం కు సమాంతర కార్య కలా పాలు నడిపారు. ఈ గ్రామానికి అధి కారులు అభివృద్ధి కార్య క్రమాలకు వెళ్ళటానికి జంకేవా రు. ప్రభుత్వ అధికారులు గానీ, రాజకీయ నాయకులు గాని ఈ గ్రామానికి వెళ్లాలంటే వెనుకంజ వేసేవారు. అలాంటి ఆ డేడ్రా గ్రామం అప్పట్లో మొత్తం నక్స లైట్ గ్రామంగా పోలీసు రికార్డు లో ఎక్కింది. గతంలో ఈ గ్రామ ము నుండి ఒక్కొ ఇల్లు నుండి ఒక్కొక్క నక్సలైట్ గా మారిన సంఘటనలు ఉన్నాయి. అది లాబాద్ జిల్లాలో పీపుల్స్ వార్ ఉద్యమం ప్రారంభమైన రోజు లలో 1985 ఏడాదిలో పూర్వ పు బోథ్ తాలూకా పరిధిలో రెం డు దళాలు కార్యక్రమాలను ప్రారంబించారు. డేడ్రా ప్రాంతం లో శేషగిరిరావు ఆలిస్ వేణు ఆధ్వర్యంలోపంగిడి దళం, బోథ్ ప్రాంతంలో నాగేంద్ర చారి ఆలి యాస్ రవి ఆధ్వర్యంలో బోథ్ దళం ప్రారంభమయ్యాయి. అ ప్పట్లో అటవీ అధికారుల, ప్రైవే ట్ వడ్డీ వ్యాపారులు దోపిడీ చేస్తుండగా గిరిజనులను కాపా డటానికి నక్సల్స్ ముందుండం తో ఆదివాసి గిరిజనులు, బడు గు బలహీన వర్గాలు ప్రజలు నక్సల్స్ వైపు ఆకర్షితులయ్యా రు. ఇందులో భాగంగానే డేడ్రా గిరిజన గ్రామం వారికి పూర్తిగా కంచుకోటగా మారిందని చెప్ప వచ్చు. మారుమూల గ్రామం కావడం, కనీస సౌకర్యాలు లేక పోవడం వల్ల నక్సలైట్లకు అను కూల వాతావరణ ఉ న్నందున వారికి డేడ్రా ప్రాంతం షెల్టర్ జోన్ గా వాడుకున్న సందర్భా లు ఉన్నాయి. ఈ గ్రామంలో నుండి చాలామంది పూర్తి కాల పు ఉ ద్యమంలోనికి వెళ్ళగా ఇం తవరకు నలుగురు మంది అశు వులు బాసారు. మరికొందరు ఉద్యమం లో తమ ప్రాణాలను కోల్పోయారు. గ్రామ రాజ్యం, గ్రామ రక్షక దళాలు, గతంలో పీపుల్స్ వార్ పార్టీ దళాలను ఏర్పాటు చేసు కున్న వాటిలో డేడ్రా గ్రామం ఒకటి. అప్పుడు అదిలాబాద్ జిల్లాలో నక్సల్స్ ఉన్న రోజులలో గ్రామీణ ప్రాం తాలలో సమాంతర ప్రభుత్వా న్ని నడిపించిన సంఘటనలు ఉన్నాయి. అప్పట్లో ఈ డేడ్ర గ్రామంలోని పిపుల్ వార్ పార్టీ ఆద్వర్యంలో గ్రామ రాజ్య కమి టీగా ఏర్పాటు చేయడం జరి గింది. ఇందులో భాగంగా గ్రా మానికి రావటానికి రోడ్డు సౌక ర్యం, మంచినీళ్లు కోసం ఒక బావిని త్రవ్వించడం జరిగింది. గ్రామంలో విద్యార్థుల కోసం పా ఠశాలను ఏర్పాటు చేసి ఒక ఉ పాధ్యాయుడిని నియమించి, విద్యార్థులకు ఉచిత విద్యను అందించడం జరిగింది. అలాగే పోడు భూములు, అటవీ భూ ముల ను సాగు చేయించిన సందర్భాలు కూడా ఉన్నాయి. డేడ్రా గ్రామ సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో 1994 ఏడా దిలో పెద్ద ఎత్తున నక్సల్స్ శిక్ష ణ శిబిరాన్ని నిర్వహించారు. 1997 ఏడాదిలో మే ఏడో తారీ ఖున ఉదయం జరిగిన పెద్ద ఎ న్ కౌంటర్ లో అప్పటి బోథ్ ధళ కమాండర్ గజ్జరాం ఆలియాస్ అర్జున్ తోపాటు దళ సభ్యులు సంగీతక్క, మురళి మరణించా రు. దాదాపు 8 మంది నక్సలై ట్లు నేల కొరిగారు. డెడ్రా గ్రామం నుండి సుమారు పది మందికి పైగా నక్సలైట్ల ఉద్యమంలో వెళ్లిపోయిన సంఘటనలు ఉ న్నాయి. 1995 ఏడాదిలో మ హారాష్ట్రలోని జెండగూడా గ్రా మంలో జరిగిన

ఎన్కౌంటర్లో ఉప దళ కమాండర్, గిరిజన రైతుకూలీ సంఘం జిల్లా అధ్య క్షుడు రామకృష్ణ అలియాస్ శెక్ దాదా మరణించారు. మంగి దళ సభ్యురాలు శాంతక్క అనా రోగ్యానికి గురై మరణించగా గ్రా మప్రజల సమక్షంలో నక్సల్స్ అంత్యక్రియలు నిర్వహించారు. అప్పట్లో పూర్తిగా మావోయిస్టు ప్రభావిత గ్రామంగా ఉన్న ఈ గ్రామం నేడు పూర్తిగా పోలీసులు తీసుకుంటున్న చర్యల వల్ల మావోయిస్టులకు దూరంగా మారింది. కనీసం మావోయిస్టులు అంటే కూడా తెలియని గ్రామంగా మారిపో యింది. ఇటీవల చత్తీస్గడ్ లో జరిగిన భారీ ఎన్కౌంటర్లో ఇదే గ్రామానికి చెందిన సుగుణ మృతి చెందింది అయితే దీనిని పోలీసులు కూడా గుర్తించారు. ఈ విషయం ఆ గ్రామస్తులకు ఏమాత్రం తెలియదు. కనీసం ఆమెను తాము గుర్తుపట్టలేమని తల్లిదండ్రులు కూడా తేల్చి చెప్పారు. దాదాపు 30 ఏళ్ల క్రితమే ఆమె ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పటివరకు ఆ గ్రామాన్ని ఆమె ఏమాత్రం చూడలేదని ఆమె ఎలాగ ఉండే కూడా తెలియదని గ్రామస్తులు తేల్చి చెప్పారు. తాము ప్రశాంతంగా జీవిస్తున్నామని మళ్లీ అన్న లం టూ తమను భయభ్రాంతులకు గురి చేయవద్దని, ఆ గ్రామానికి వెళ్ళిన వారిని ప్రాధేయ పడడం విచిత్రంగా కనిపించింది.

చివరి సెట్ నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి సుగుణ

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 25, (ప్రజా జ్యోతి)
కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆ త్రం సుగుణ గురువారం చివరి సెట్ నామినేషన్ దాఖలు చేశా రు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థిగా నాలుగు సెట్ల నామినేషన్లను ఆమె పూర్తి చేశారు. చివరి నామినేషన్ ను బీఫామ్ తో సహా

గురువారం జిల్లా రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ కార్య క్రమం లో నిర్మల్ జిల్లా అధ్యక్షులు శ్రీ హరిరావు, ఆదిలాబాద్ అసెం బ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాసరెడ్డి, నాయకులు, డిసిసిబి డైరెక్టర్ బాలూరి గోవర్ధన్ రెడ్డి లతో కలిసి నాలుగవ సెట్ తో కలిసి ఎన్నికల అధికారి రాజర్షిషా కు ఆమె నామినేషన్ పత్రం సమ ర్పించారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల మంచి ఆదరణ ఉందని, ఇది తన విజయానికి ఎంతో దో హదపడుతుందని ఎంపి అభ్య ర్థి ఆత్రం సుగుణ అన్నారు. ఒక గల్లీ బిడ్డను ఢిల్లీ కి పంపించ వ లసిందిగా ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల నుండి అమితమైన స్పందన కనబడుతుందని అన్నారు. దీంతో తాను ఖచ్చితంగా ఈ ఎన్నికల్లోవిజయం సాధిస్తానని సుగుణ ధీమా వ్యక్తం చేసారు. ప్రజలు తమ ఓట్లతో ఈ ఆది వాసి బిడ్డను దీవించాలని మీడి యా ముఖంగా కోరుతున్నట్టు తెలిపారు. అటు కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో రోజురోజుకు పెరుగు తు న్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణ లు చేస్తున్నాయని, అయినా ఖచ్చితంగా తమ అభ్యర్థి బం పర్ మెజార్టీతో విజయం సాధి స్తారని కంది శ్రీనివాస రెడ్డి అ న్నారు. ఇక్కడ బీజేపీ అభ్యర్థి ఘోర మైన ఓటమి మూట గ ట్టుకుంటారని, రెండు లక్షల మెజారిటీతో తమ అభ్యర్థి గెల వబోతుందని చెప్పారు. అలాగే ప్రభుత్వం కూలిపోతుందంటూ చేస్తున్న వ్యాఖ్యలపైన స్పందిం చారు. ప్రజలు ఎంతో విశ్వాసం తో ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కూ లదోస్తాం అంటే ఆ ప్రజలే తిరగ బడతారని, మీకు సరైన బుద్ధి చెబుతారని కంది శ్రీనివాస రెడ్డి హెచ్చరించారు. మరోవైపు దే శం లో ఇండియా కూటమి గెల వబోతుందని ఈ సారి మోదీ ప్ర భుత్వం గద్దె దిగడం గ్యారెంటీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణకు పార్లమెంట్ పరిధిలోని నియోజక వర్గాల లో నూ మంచి మెజార్టీ వస్తుం దని, ఘన విజయం సాధిస్తుం దని నిర్మల్ అసెంబ్లీ ఇఛార్జి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీహరి రావు ధీమా వ్యక్తం చేసారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ గతం కంటే చాలా బలో పేతంగా తయారైందని ప్రతీ నాయకుడు, కార్యకర్త పార్టీ అ భ్యర్థుల విజయం కోసం అవి శ్రాంతంగా శ్రమించేందుకు సిద్ధం గా ఉన్నారని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ జహీర్ రంజానీ, ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షులు శాంతన్ రావు, తిరుమల్ రెడ్డి , అఫ్రోజ్ , ఖిజర్ ,తదితరులు పా ల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా

ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిలే టాప్
ఆదిలాబాద్ జిల్లాలో 65 .75% ఉత్తీర్ణత
ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థా యిలో ఆదిలాబాద్ జిల్లాకు తొమ్మిదో స్థానం
ఆసిఫాబాద్ జిల్లాకు ఏడవ స్థానం
ప్రైవేటుకు దీటుగా ఫలితాలు
ప్రభుత్వ కళాశాలలో మెరుగైన రిజల్ట్

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 25, (ప్రజా జ్యోతి)
ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితా లు బుధవారం విడుదల చేయ గా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా లో బాలుర కంటే బాలికలే మె రుగైన ఫలితాలు సాధించి సత్తా చాటారు. ఈసారి ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలోను మెరుగైన ఫలి తాలు వచ్చాయి. ఎంపీసీ, బైపి సి కోర్సులో విద్యార్థుల కళాశా లలో 90 శాతం పైన ఫలితాలు రావడం చర్చనీయాంశం గా మారింది. జిల్లాలో ఫలితాలు కొద్దిగా మెరుగుపడ్డాయని చెప్ప వచ్చు. ఆదిలాబాద్ జిల్లాలో ఈ సారి 65.75% వి ద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మొదటి సం వత్సరంలో 61.5% సెకండ్ ఇ యర్ లో 65.75% ఉత్తీర్ణులు కాగా మొదటి సంవత్సరంలో 85501 మంది విద్యార్థులు ప రీక్షలు రాయగా అందులో నుం డి 5220 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గత ఏడా ది ఫస్ట్ ఇయర్ లో 9వ ర్యాంకు సాధించగా ఈసారి 13 వర్యాం కు తో సరి పెట్టుకున్నారు. ఆది లాబాద్ జిల్లాలోని బోత్ లో ఈ సారి 100% ఉత్తీర్ణత సాధించా రు. వివిధ కళాశాలలో 80 నుం చి 90 శాతం లోపు ఉత్తీర్ణత సా ధించారు. ఈసారి ప్రైవేట్ కళా శాలలో కంటే ప్రభుత్వ కళాశా లల్లోనే మెరుగైన ఫలితాలు వచ్చాయి. ఆదిలాబాద్ జిల్లా లో మొత్తం 65.70% మంది ఉత్తీర్ణత సాధించారు. ఇక ఆసి ఫాబాద్ జిల్లా విషయానికొస్తే రాష్ట్రంలో నే ఏడవ ర్యాంకు మాత్రమే నమోదయింది. గత ఏడాది ఆసిఫాబాద్ జిల్లాలో 80 శాతం ఉత్తీర్ణత సాధించగా ఈసారి 72.6% మాత్రమే ఉత్తీర్ణత తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. 4570 మంది పరీక్షల కు హాజరయ్యారు. ఇందులో నుంచి 2813 మంది విద్యార్థు లు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీ య సంవత్సరంలో 61.55% ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 4095 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 2951 మంది విద్యార్థులు ఉత్తీ ర్ణత సాధించారు. అంటే 72.06 శాతం

మంది ఉత్తీర్ణత సాధిం చారు. గత ఏడాది 80% ఉత్తీర్ణ త సాధించగా ఈసారి 72.6% తోనే సరిపెట్టుకోవాల్సి వచ్చిం ది. ఇక నిర్మల్ జిల్లాలో మొత్తం ఇంటర్మీడియట్లో 1094 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఫస్ట్ ఇయర్ లో 5467 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 3064 మంది మాత్రమే ఉత్తీర్ణ లయ్యారు. అంటే 56.05% ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 5477 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 3624 మంది విద్యార్థులు ఉత్తీ ర్ణులయ్యారు. అంటే 66.17% ఉత్తీర్ణత సాధించారు. ఇక మం చిర్యాల జిల్లాలో కూడా ఈసారి ఫలితాలు అంతగా మెరుగు పడలేకపోయాయి. మంచిర్యా ల జిల్లాలో ప్రథమ, ద్వితీయ సంవత్సరాల చెందిన 10,825 మంది విద్యా ర్థులు పరీక్షలు రాయగా అందులో నుంచి 5722 మంది విద్యా ర్థులు ఉత్తీ ర్ణులయ్యారు. మొదటి సంవ త్సరంలో 5455 మంది విద్యా ర్థులు పరీక్షలు రాయగా 2525 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అంటే 46.29 శా తం మంది విద్యార్థులు ఉత్తీర్ణు లయ్యారు. ద్వితీయ సంవత్స రంలో 5370 మంది విద్యా ర్థు లు పరీక్షలు రాయగా 3197 మంది విద్యార్థులు ఉత్తీర్ణుల య్యారు. అంటే 59.33% మం ది విద్యార్థులు ఉత్తీర్ణులు అ య్యారు.

తెజస అధినేత కోదండరాం ను కలిసిన డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు

నిర్మల్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)
తెలంగాణ జన సమితి అధినేత, ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం ను డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఏఎన్ రెడ్డి కాలనీ లో ప్రొఫెసర్ కోదండరాం ను గురువారం

మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. రాష్ట్ర రాజకీయాలు, జరగబోయే పార్లమెంట్ ఎన్నికలపై చర్చించారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ ప్రజలకు ఉ ద్యమానాయకుడుగా, రాష్ట్ర జెఎసి అధ్యక్షుడిగా సుపరిచితుడని అన్నారు. తెలంగాణా రాష్ట్ర సాధన కొరకు జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేశారని సబ్బండ వర్గాలను ఒక్క తాటిపైకి తెచ్చి తెలంగాణ సాధనలో కీలక బూమి పోషించారని అన్నారు. ఇందులో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎర్రవోతూ రాజేందర్, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు కొట్టే శేఖర్ లుపాల్గొన్నారు.

పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించండి

కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బాణావత్ గోవింద్ నాయక్

నిర్మల్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ రాబోయే అదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం కాయమని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్ నాయక్ అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా 100.వంద రోజుల్లో ఇచ్చిన గ్యారెంటీలను నెరవేర్చమని ఇది ప్రజా పాలన ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శయశక్తుల పనిచేస్తు న్నామన్నారు అదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణక్కను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే బడుగు బలహీన వర్గాల రైతులు సుభిక్షంగా ఉంటారని అందరికీ న్యాయం జరుగుతుందని ఆశిస్తూ జిల్లాలో నాయకులు కళాకారులూ కార్యకర్తలు ప్రతి జిల్లా మండల గ్రామాల నాయకులు, కార్యకర్తలు పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్ల మెంట్ ఇంచార్జ్ గా మెట్టు సా యి కుమార్

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 25, (ప్రజా జ్యోతి)
కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ పా ర్లమెంటు నియోజకవర్గం ఎన్ని కల ఇన్చార్జిగా సాయికుమార్ ను కాంగ్రెస్ పార్టీ నియమించిం ది. గురువారం స్థానికంగాపత్రిక ప్రతినిధుల సమావేశంలో తెలం గాణ ఫిషరీస్ కాంగ్రెస్

ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ వెల్లడించారు. తనకు అదిలా బాద్ పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జిగా నియమించినందు కు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డికి, ఆదిలాబాద్ ఇన్చార్జ్ మంత్రి సీతక్కకి, అదిలాబాద్ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డికి, ఖానాపూర్ శాసనసభ్య లు వెడ్మ భోజ్జు పటేల్ కి, నిర్మల్ అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీహరికి, బోథ్ ఇంచార్జ్ ఆడే గజేంద్ర కి,ఆసిఫా బాద్ ఇంచార్జ్ శ్యామ్ నాయక్ కి, మొథోల్ ఇంచార్జ్ నారాయ ణరావు పటేల్ కి. అదిలాబాద్ జిల్లా సీనియర్ నాయకులకు, గంగపుత్ర జాతి బిడ్డలకు, కాంగ్రె స్ కార్యకర్తలకు అందరికీ ధన్య వాదాలు తెలిపారు. తనకు పా ర్లమెంట్ ఇన్చార్జి ఇచ్చి బాధ్యత మరింత పెంచి గురుతర బాధ్య త అప్ప గించినందుకు తప్ప కుండా పార్లమెంట్ పరిధి లో గంగపుత్ర జాతి బిడ్డలను ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి వెళ్లి గంగపుత్రుల ఓట్లు చేతి గుర్తుకు ఓటు వేసి ఆత్రం సుగుణ అభ్య ర్థిని ఎంపీ గా గెలిపించాలని ప్ర తి నియోజకవర్గానికి వెళ్లి ప్ర చారం చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు సు నీల్, అరుణ్, సంతోష్, అలీమ్, మహేందర్, సమీర్, వెంకన్న, గంగన్న, సలీం, అబ్దుల్లా, నసీం, జగదీశ్ రెడ్డి, తదితరులు పా ల్గొన్నారు.

సాదారణ ఎన్నికల పరిశీలకుడుగా రాజెంద్ర విజయ్

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 25, (ప్రజా జ్యోతి)
అదిలాబాద్ పార్లమెంట్ నియో జక వర్గ సాధారణ పరిశీలకులు గా రాజేంద్ర విజయ్ ఐఎఎస్ నియమితులయ్యారు. 2010 బ్యాచ్ కు చెందిన రాజస్థాన్ నుంచి ప్రభుత్వం ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కు ఎన్నికల పరిశీలకుడు గా బదిలీ చేసింది. ఈ మేరకు గురువారం స్థానిక పెంగంగా గెస్ట్ హౌస్ లో జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా పూల మొక్క అందించి స్వా గతం పలికారు. ఇందులోజిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా, ట్రైనీ కలెక్టర్ లు ఉన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల సందర్భంగా అది లాబాద్ పార్లమెంట్ నియోజక వర్గానికి సంబందించి ఏమైనా సందేహాలు, ఫిర్యాదులకు సెల్ నెం.8523876384 కు సంప్ర దించ వచ్చని, నేరుగా సంప్రదిం చాలనుకునేవారు మధ్యాహ్నం 3.00 గంటలు నుండి 4.00 గం టల వరకు పెన్ గంగా గెస్ట్ హౌ స్ లో సంప్రదించవచ్చని సాధా రణ ఎన్నికల పరిశీలకులు తెలి పారు.

వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

దేవరకద్ర, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)
అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ డేవిడ్ వివాహ రిసెప్షన్ కు గురువారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను

ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల మండల అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, మూసాపేట మండల అధ్యక్షుడు లక్ష్మీనరసింహ, సింగిల్ విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, ఉద్యమ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మండల కో ఆప్షన్ సభ్యులు ఖాజా గోరీ, నాయకులు దేవేందర్ రెడ్డి, బాలరాజ్, వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

పోలీస్ తనిఖీల్లో రూ.9,58,290 లు సీజ్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 25 :
లోక్ సభ ఎన్నికల కోడ్ లో బాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో,సరి హద్దు చెక్ పోస్టు లలో పోలీస్ అధికారులు చేపడుతున్న వాహన తనిఖీలలో గురువారం రూ.9,58,290 లను పోలీస్ అధికారులు సీజ్ చేసి,జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటి కి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు.గట్టు మండల కేంద్రములో నిర్వహించిన వాహన తనిఖీలో రూ.1,72,000 లు,బల్గేర చెక్ పోస్ట్ దగ్గర రూ.65,500 లు, ఐజ పట్టణం లో నిర్వహించిన వాహన తనిఖీలో రూ.90,000లు,మల్దకల్ మండల కేంద్రంలో నిర్వహించిన వాహన తనిఖీలో రూ.70,000 లు,ఇటిక్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో జింకలపల్లి స్టేజి దగ్గర చెపట్టిన వాహన తనిఖీలో రూ.2,50,000 లు,గద్వాల్ పట్టణము లో నిర్వహించిన వాహన తనిఖీలో రూ.2,60,000 లు,ఆలంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ర్యాలం పాడు చెక్ పోస్ట్ దగ్గర చేపట్టిన వాహన తనిఖీలో రూ.50,790 లు మొత్తం రూ.9,58,290 లను ఏలాంటి రశీదు లేని వాటిగా గుర్తించి సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైన 50 వేల రూపాయల కొద్దీ ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు,పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

ఫ్రిడ్జ్ కంటే మట్టికుండలే మేలు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్25:
ఎండాకాలం వచ్చిందంటే చాలు,చాలా మంది ఫ్రిడ్జ్ నీరు తాగడానికి ఎక్కువ ఆసక్తి చూపుతారు.చాలా చల్లగా నీరు తాగుతూ,అనేక ఆరోగ్య సమస్యలు తెచ్చుకుంటారు. అయితే ఎండాకాలంలో ఫ్రిడ్జ్ లోని నీటి కంటే,మట్టి కుండలో నీరు తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది అంటున్నారు నిపుణులు.ఒకప్పుడు పల్లెల్లో ఎక్కడ చూసినా ఇంటి ఇంటికి ఓ కుండా ఉండేది.కానీ ఇప్పుడు ఇంటికో ఫ్రిడ్జ్ ఉంటుంది.అయితే ఫ్రిడ్జ్

కొనుగోలు చేసే స్తోమత లేని వారు ఇప్పటికీ మట్టి కుండ నీరు తాగుతున్నారు. మరికొందరు ఫ్రిడ్జ్ ఉన్న కుండలో నీరు ఆరోగ్యానికి మంచిదని మట్టి కుండలోని నీరు తాగుతుంటారు.కాగా మట్టి కుండలోని నీరు తాగడం వలన కలిగే ప్రయోజనాలు చాలా ఉన్నాయి వాటిలో కుండలు నీటిని సహజంగానే చల్లగా ఉండడమే కాకుండా రుచిగా ఉంటాయి. ఎండాకాలంలో గ్యాస్ అసిడిటీ లాంటి సమస్యలు ఇబ్బంది పెడతాయి.కుండ నీరు త్రాగడం వల్ల వాటి నుంచి విముక్తి పొందవచ్చును.అలాగే శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు.ఇక ఎండాకాలంలో చాలామంది డీహైడ్రేషన్ బారిన పడుతుంటారు.కాగా మట్టి కుండలో నీరు ఆ ప్రమాదాలని తగ్గిస్తుంది.అంతేకాకుండా ఎండ కి చర్మం పై మొటిమలు వంటి సమస్యలు వస్తాయి. మట్టి కుండలో నీరు త్రాగడం వల్ల వాటి నుండి కూడా ఉపశమనం పొందవచ్చని నిపుణులు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. అదేవిధంగా మట్టి కుండలో నీరు త్రాగడం వల్ల జీర్ణ క్రియ బాగుంటుంది.ఈ మట్టి కుండ నీరు మంచి ఔషధంగా పనిచేస్తుంది.ఫ్రీజు నీరు తాగుతూ,అనేక ఆరోగ్య సమస్యలు తెచ్చుకుంటారు. వడదెబ్బ తగిలిన వారికి కూడా ఈ మట్టి కుండ నీరు మంచి ఔషధంగా పనిచేస్తాయి. ఎండాకాలంలో మట్టి కుండలో నీరు త్రాగడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. పోయిన సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎండలు ఎక్కువగా ఉండటంతో కుండల వ్యాపారస్తులకు వ్యాపారం బాగా జరుగుతుంది.

గుజరాత్ సీఎం ను సన్మానం చేసిన మాజీ కౌన్సిలర్ జ్యోతి రమణ

వనపర్తి టౌన్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):
నాగర్ కర్నూల్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ గెలుపునకు కృషి చేయుటకు ప్రచారంలో భాగంగా నాగర్ కర్నూల్ వచ్చిన గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పాటిల్ ను రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా జైంట్ ట్రెజరర్ మాజీ కౌన్సిలర్ జ్యోతి రమణ కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీని చేయాలని జ్యోతి ఒక ప్రకటనలో ప్రజలను కోరారు.

మేమే గెలుస్తున్నాం

- వంద రోజుల్లో కాంగ్రెస్ పని అయిపోయింది
- కరెంట్ సక్రమంగా సరఫరా లేక పంటలు ఎండిపోయాయి
- కెసిఆర్ అధికారం లో ఎకర పంట ఎక్కడా ఎండిన దాఖలాలు లేవు
- ఇప్పుడు ఎన్నికలు జరిగినా ప్రజలు కెసిఆర్ కే పట్టం కడతారు
- మహబూబ్ నగర్ ఎంపి గా గెలుపొంది కెసిఆర్ కు గిఫ్ట్ గా ఇస్తా
- మహబూబ్ నగర్ పార్లమెంట్ సెగ్మెంట్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి గా నామినేషన్ వేసిన బీ ఆర్ ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ ఏప్రిల్ 25
(ప్రజా జ్యోతి బ్యూరో)
బీ ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే ల సహకారం తో మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానం నుంచి గెలుపొంది మా అధినేత కెసిఆర్ బహుమతి గా ఇస్తానని మన్నె శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయం లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే లు లక్ష్మా రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, అంజయ్య యాదవ్, రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మన్నె శ్రీనివాస్ రెడ్డి తన నామినేషన్ పత్రాలను జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రవి నాయక్ కు అందజేశారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేసిందని, ఉచిత హామీలు ఇచ్చి ప్రస్తుతం నెరవేర్చడం లో పూర్తి గా విఫలం చెందిందని మన్నె శ్రీనివాస్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పటికే ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చిందని, ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే మళ్ళీ కెసిఆర్ ను ముఖ్య మంత్రి అవుతారన్నారు. కెసిఆర్ పదేళ్ల అధికారం లో తెలంగాణ ఎంతో అభివృద్ధి లోకి వచ్చిందని,రైతుల కోసం సాగు నీరు, ప్రజల దాహర్తి తీర్చేందుకు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీరు అందించారన్నారు. రైతుల పండించే పంటలకు నిరంతరం కరెంట్ సరఫరా చేసి ఎకర పొలం కూడా ఎండిపోకుండా కెసిఆర్ చర్యలు తీసుకున్నారని మన్నె పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంట్ సరఫరా సక్రమంగా లేక పంటలు ఎండి పోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని మన్నె శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గతం లో రైతులకు 24 గంటల నిరంతర కరెంట్ ఇచ్చారని, నేడు కరెంట్ లేక పంటలు ఎండి రైతులు ఆత్మహత్య లు చేసుకుంటున్నారన్నారు. గతం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో ఉన్న సమయం లో రైతుల ఆత్మహత్య లు చేసుకున్నారని, కెసిఆర్ ప్రభుత్వం లో ఇలాంటి సంఘటనలు ఎక్కడా జరగలేదని ఆయన తెలిపారు. రైతు బంధు, రుణమాఫి ఇచ్చి రైతులను ఆదుకున్న కెసిఆర్ ప్రజల గుండెల్లో ఉన్నారన్నారు. తెలంగాణ లో కెసిఆర్ అందించిన పరిపాలన దేశం లో ఏ ముఖ్య మంత్రి చేయలేదన్నారు. కెసిఆర్ చేసిన ఇంత అభివృద్ధి మన కళ్ళకు కనబడుతున్నాదని,కాంగ్రెస్ ఇచ్చిన మోసం పూరిత హామీలు ప్రజలు నమ్మి అభివృద్ధి ప్రధాత కెసిఆర్ ను విస్మరించి ఇప్పుడు బాధ పడుతున్నారని మన్నె పేర్కొన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ కు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మన్నె శ్రీనివాస్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా గెలుపు తనదే అన్నారు. నామినేషన్ కార్యక్రమానికి తన సొంత గ్రామం నావాబ్ పేట మండలం గురుకుంట సాయిబాబా ఆలయం కుటుంబ సభ్యుల తో కలిసి మన్నె శ్రీనివాస్ రెడ్డి పూజలు చేశారు.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మనుగడ లేదు

వంద రోజుల్లో హామీ అమలు చేస్తామని చెప్పి చేయని కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ లో మనుగడ ఉండదు .

సాగునీరు లేక పంటలు ఎండి రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు

కాంగ్రెస్ హయాంలో ఆడ వాళ్ళు నీళ్ల కోసం బిందెలు తీసుకొని బయటికి వచ్చే దినాలు వచ్చాయి

బస్సు ల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభించి, మహిళలు చేయి ఎత్తితే బుసలు నీలుపని పరిస్థితి ఉంది.

మహబూబ్ నగర్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి బ్యూరో)
గ్రామాలు పట్టణల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వనికి వ్యతిరేకగంగా ఉన్నారని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కి మనుగడ లేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురు వారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మన్నె

శ్రీనివాస్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ ఇంటి వద్ద ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో మంత్రి మాట్లాడుతూఎన్నికలు ఎప్పుడు వచ్చిన బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

అసత్య ప్రచారాలు చేసి బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటై నా ఓటమికి పనిచేసాయన్నారు. పార్టీ కోసం పని చేసే నాయకులు, కార్యకర్తలకు అధిష్టానం, పార్టీ అండగా ఉంటుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని, పార్లమెంట్ ఎన్నికల్లో స్థానికుడైన మన్నే శ్రీనివాస్ రెడ్డి ని గేలిపిస్తే మహబూబ్ నగర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. మాజీ శాసన సభ్యులు లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు కావని ప్రజలకి అర్థం అయిందన్నారు. ప్రభుత్వంలో ఉన్న మంత్రులు గ్యారెంటీలపై పొంతన లేకుండా మాట్లాడుతున్నారనీ, కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణను పది ఏండ్లలో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసారని, కెసిఆర్ బస్సు యాత్రతో కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో గుబులు ప్రారంభం అయిందన్నారు.

శాసన సభ ఎన్నికలో జరిగిన పొరపాట్లను సరిచేసుకొని ఈ ఎన్నికల్లో పని చేయాలి : ఆల వెంకటేశ్వర్ రెడ్డి

శాసన సభ ఎన్నికలో జరిగిన పొరపాట్లను సరిచేసుకొని పార్లమెంట్ ఎన్నికల్లో పని చేయాలని కోరారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలన్నారు.పదేండ్ల పాలన యెట్లా ఉండే..? 100 రోజుల కాంగ్రెస్ పాలన యెట్లా ఉందో ప్రజలకు వివరించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సాట్స్ మాజీ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాల్యా నాయక్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ యాదయ్య, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ లో జోరుగా సాగుతున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 25:
జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో రాబోవు పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా

గురువారం ఎక్సైజ్ శాఖ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మాజీ శాసనసభ్యుడు ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి అలంపూర్ కేంద్రంలోని జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం జోగులాంబ అమ్మవారి దేవాలయం నుండి ర్యాలీగా బయలుదేరి గాంధీ చౌక్ సెంటర్లో ఏర్పాటు చేసిన సభకు హాజరయ్యారు.జూపల్లి కృష్ణారావు,మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ.. మత విద్వేషాలను పెంచి పోషిస్తూ దేశాభివృద్ధిని పదేళ్లుగా సర్వ నాశనం చేసిన బిజెపికి గాని రాష్ట్రాన్ని లూటీ చేసి అవినీతి పాలన సాగించిన బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేయకుండా అభివృద్ధికి చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన మల్లు రవి హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.బిఆర్ఎస్ అభ్యర్థి అయినటువంటి ఆర్ఎస్ ప్రవీన్ కుమార్ చాలా మంచి నటుడు అలాంటి నటుడి ని నమ్ముకుంటే నటెట్ల

ముంచినట్టు చేసినాడు వారితో పాటు ఉన్న నాయకులను. కాబట్టి ఇప్పుడైనా మీరు ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మల్లు రవి ని పార్లమెంటుకు పంపాలని ప్రతి సీనియర్ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా మీ అందరికీ తెలియజేయడం జరుగుతుంది అని మాట్లాడడం జరిగింది.బిఆర్ఎస్ పార్టీకి బిజెపి పార్టీకి ఓటు వేసినట్లయితే అటు ఇటు కాకుండా పోతుందని మీరందరూ కూడా ఇంతకుముందు జరిగినటువంటి పొరపాట్లు ఇకమీదట చేయకుండా పార్లమెంట్ అభ్యర్థి విషయంలో భారీ మెజార్టీతో గెలిపించి పంపించవలసిందిగా మన బాధ్యత అని నాయకులు మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న వారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహం మాటున ప్రమాదం

-చిన్నారులూ వేసవిలో జర జాగ్రత్త
-ఈత సరదా కాకూడదు విషాదం

వనపర్తి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):
అసలే వేసవి.ఈ తాపంతో చల్లగా నీళ్లల్లోనే జలకాలాడాలనే ఉబలాటంతో చిన్నా..పెద్దా భేదం మరిచిపోతారు.సరదాగా ఈత కొట్టాలని, స్నానం చేయాలని ఉత్సహం ఉరకలేయడంతో నీటిలో దిగి సేద తీరుతారు.ఇలా ఉ

త్సాహం మాటున ప్రమాదం కూడా పొంచి ఉంది.అయితే పరిచయం లేని ప్రాంతాలు...ప్రమాదకర పరిసరాల్లో నీటిలో దిగడం వల్ల అనేక మంది ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇలా ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్న వారిలో అధికశాతం మంది విద్యార్థులు, యువకులే.

వేసవిలో పిల్లలు జాగ్రత్త..

పాఠశాలలు, కళాశాలకు సెలవులు ఇచ్చారు. దీంతో పిల్లలు,పెద్దవారు వేసవి తాపాన్ని తప్పించుకునేందుకు కాలువలు, చెరువుల్లో ఈతకొట్టేందుకు వెళు్తన్నారు.అయితే పలు ప్రాంతాలు ఈతకొట్టేందుకు సురక్షితం కాకపోవడంతో అటు తల్లిదండ్రులు, ఇటు అధికారులు పిల్లల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.వనపర్తి జిల్లాలోని కొత్తకోట, మదనాపూర్, అమరచింత, ఆత్మకూర్, ఖిల్లా ఘనపురం, గోపాల్ పేట, విపన గండ్ల, శ్రీ రంగా పురం, చిన్నంభావి మండలాల్లోని కాలువలు, చెరువులు, బావుల్లో ఈతకొట్టేందుకు పెద్ద సంఖ్యలో వెళ్తుంటారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఈదుల చెరువు, తాళ్ల చెరువుల్లో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. పల్లెలు, పట్టణాల్లో పిల్లలు నదులు, చెరువులు, బావులు బాటపడుతున్నారు. ఈత రాకపోవడం, గుంపులు గుంపులుగా ఒకే సారిగెంతడం, నీటిలో కనిపించని రాళ్లు తలకు తగలడం, ఊబిల్లో చిక్కుకుపోవడం వంటి ఘటనలతో నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నారు.జిల్లాలో గతంలో చోటుచేసుకొన్న ప్రమాదకర సంఘటనల్లో ఎక్కువమంది చిన్నారులు,యువకులు నీట మునిగి మృతి చెందారు. ఈ విషయాన్ని గుర్తించి పెద్దలు పిల్లలపై పర్యవేక్షణ ఉంచాలి.వారు ఎక్కడికి వెళ్తున్నారో గమనించాలి.అధికారులు కూడా స్పందించాలి.

తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాల,చెరువులు,కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త లు తీసుకోవాలి.వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి జలాశయాల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంది.కావున ఈ విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి.

ఈత సరదా విషాదం కాకూడదు..
కె.రక్షిత మూర్తి, జిల్లా ఎస్పీ, వనపర్తి

మా పిల్లల భవిష్యత్తును నాశనం చేసే అమర్రాజ బ్యాటరీ కంపెనీ మాకొద్దు

- 39 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు
- ఐటి కారిడార్ పేరుతో భూములు సేకరించి మోసం చేశారు
- నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని నిండా ముంచారు
- 371 ఎకరాల 34 గుంటలు భూమి లో 260 ఎకరాలు అమర్ రాజా కు కేటాయించారు
- ప్రజాభిప్రాయ సేకరణ చేసింది ఐటీ కారిడార్ పైన అమర్ రాజా బ్యాటరీ కంపెనీ కొరకు కాదు
- ఐటీ కారిడార్ పేరు మీద రైతులను బెదిరించిన మాజీ మంత్రి రెవెన్యు అధికారులు

మహబూబ్ నగర్ ఏప్రిల్ 25
(ప్రజా జ్యోతి బ్యూరో)
ఐటి కారిడార్ పేరుతో ప్రజా సేకరణ చేసి తమ భూములను తీసుకొని ఇప్పుడు ఐటీ కంపెనీలకు కాకుండా కాలుష్యం వెదజల్లే అమర్ రాజా బ్యాటరీ కంపెనీకి భూములను కట్టబెట్టి ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వడంతో ఆ ఫ్యాక్టరీ నుంచి వెలువడే వ్యర్థాల వల్ల భవిష్యత్తులో తమ పిల్లల భవిష్యత్తు తమ ఆరోగ్యాలకు ముప్పు వాటిల్లుతుందని గుర్తించిన దివిటిపల్లి ఏదిర అంబటిపల్లి, సిద్దాయి పల్లి గ్రామస్తులు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట గత 39 రోజులుగా శాంతియుతంగా రిలే

నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు. గురువారం ఏం. శ్రీనివాస్ రెడ్డి, కే శ్రీనివాసులు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ తమ భూములు సేకరించి సమయంలో మాజీ మంత్రి అధికారుల సహాయంతో భయభ్రాంతులకు గురిచేసి తమ భూములను లాక్కున్నారని ఇప్పటికి కూడా కొంతమందికి భూమి తాలూకు డబ్బులు అందలేదన్నారు. ఐటీ పార్క్ పేరుతో భూములు సేకరించి కాలుష్యాన్ని వెదజల్లే అమర్ రాజా బ్యాటరీ కంపెనీకి ఇవ్వడం పట్ల తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని గతంలో ప్రజా సేకరణ చేసినప్పుడు ఐటీ కంపెనీలు వస్తాయని నమ్మబలికి తమ చేత రాయించుకున్నారని ఇప్పుడు అమర్ రాజా బ్యాటరీ కంపెనీకి ఇవ్వడం ఎంతవరకు సభమని వారు ఆందోళనకు దిగినట్టు తెలిపారు స్థానిక ఎమ్మెల్యే ఈ విషయంపై ఏ మాత్రం స్పందించడం లేదని వారు ఆరోపించారు. ఎంపీ ఎన్నికల సందర్భంగా తమ ఊర్లకు ఏ పార్టీ ప్రచార వాహనాలను కుడా రాకుండా అడ్డుకుంటున్నామని వారు తెలిపారు.

ఇండియా కూటమి అభ్యర్థికే సిపిఎం మద్దతు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్

పాలకుర్తి ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి)దేశంలో బిజెపి ప్రమాదకరంగా మారిందని. మతోన్మాద బిజెపిని ఓడించడానికి ఇండియా కూటమి అభ్యర్థికే సిపిఎం మద్దతని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్ అన్నారు.గురువారం నియోజకవర్గం కేంద్రం శివం గార్డెన్ లో పార్లమెంటు ఎన్నికల ఇండియా కూటమి కి మద్దతుగా నిర్వహించన పాలకుర్తి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ అధ్యక్షత నిర్వహించిన సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మోకుకనకా రెడ్డి, అబ్బాస్ పాల్గొని మాట్లాడుతూ పదేళ్ల కాలంలో కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్లు జాతీయ బ్యాంకుల్లో తీసుకున్న రుణాన్ని బీజేపీ మాఫీ చేసింది. దీంతో ప్రభుత్వ రంగ బ్యాంకులో దివాలా తీసాయని. బిజెపి కార్మిక ప్రజావ్యతిరేక విది విధానాలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీ లను ప్రజాసంఘాలను నిర్బంధిస్తుందని.ఒకే దేశం ఒకే చట్టం ఒకే ప్రభుత్వం వంటి నినాదాలతో దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తి కి విగాథం కలిగిస్తుంది అన్నారు. దేశంలో కార్మికులు శ్రమజీవులు మధ్యతరగతి ప్రజా సమస్యల పరిష్కారంలో బిజెపి గోరంగా విఫల మైందన్నారు. కుల మత ప్రాంతీయ వైశాల్యాలను రెచ్చగొడుతూ. మతాల పట్ల విద్వేషాలు రెచ్చగొడుతూ. ఆర్ఎస్ఎస్. సంగు పరివార్ శక్తులు భావోద్వేగాలను ప్రజల్లోకి విస్తరింప చేస్తున్నాయని. మనువాద సిద్ధాంతాన్ని మహిళలను చదువుకోవద్దని. ఉద్యోగాలు చేయొద్దని. దుర్మార్గంగా మా ట్లాడుతూ.దళిత గిరిజన మైనార్టీ తరగతులపై ముక్కుమూడిగా దాడులు జరుగుతున్నాయని తెలిపారు. ఉత్తరప్రదేశ్ తో సహా బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళలపై అత్యాచారాలు దాడులు పెరిగాయన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని ఎలక్ట్రోరల్ బండ్ల వివరాలు వెల్లడించాలని ఆదేశించిన తర్వాతనే బిజెపి బాగోతం బయట పడిందని. మొత్తం బాండ్లల్లో 8. 262 కోట్లు. కేవలం బిజెపి ఖాతాలోనే జమ కావడంతో తీవ్ర విమర్శలను ఎదుర్కొందన్నారు.ఈ పార్లమెంట్ ఎన్నికలు సామాన్యులకు,కోటీశ్వరులకు మధ్య పోటీగా జరుగుతున్నాయని కార్మిక వర్గానికి ప్రజలకు బిజెపి మోసపూరిత వాగ్దానాలు ప్రలోభాలు బావొ ద్వేగాలకు గురికాకుండా ఉండాలని. మతోన్మాద కార్పొరేట్ బిజెపిని ఓడించి దేశాన్ని రక్షించాలని. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, రాపర్తి సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, పొదల నాగరాజు, ఎండి షబానా, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, గంగాపురం మహేందర్, సాదం రమేష్, నాయకులు గుండబోయిన రాజు, సోమ అశోక్ బాబు,సోమసత్యం, గోసొంగి శంకరయ్య, కాసాని పుల్లయ్య, నర్సమ్మ ,కలమ్మ, లక్ష్మి, ముసుకు ఇంద్రారెడ్డి, తోటరాజు, బొడ్డు కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వధించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్

దేవరుప్పుల ఏప్రిల్ 25, (ప్రజాజ్యోతి): మండలంలోని ధర్మపురం గ్రామానికి చెందిన బొబ్బల సమ్మయ్య-యదలక్ష్మి దంపతుల కుమార్తె స్వాతి-నరేష్ యాదవ్ ల వివాహం నేడు భార్గవి గార్డెన్ లో ఘనంగా జరిగింది. ఆ వివాహానికి దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్, దేవరుప్పుల మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కానుకలు అందజేశారు. కార్యక్రమంలో ధర్మాపురం వాస్తవ్యులు ఆవుల వీరన్న, కన్నేవేణి రవి, బొబ్బల నరేష్, బొబ్బల కుమార్, బొబ్బల కొండయ్య, నర్రా సోమయ్య, బొంత యాదగిరి, పిట్టల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్ నాయక్, నాయకులు మాసంపల్లి మహేందర్, రెడ్డి రాజుల రమేష్, రుద్రోజు చారి, చింత నిఖిల్, కొంగరి ఉమేష్, లోడంగి రాజు, తదితరులున్నారు.

స్నేహితుని వైద్యం కోసం రూ.38వేల సహాయం

కేసముద్రం, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి): బాల్యంలో కలిసి చదువుకున్న మిత్రుని వైద్యం కోసం స్నేహితులంతా కలిసి సహాయం అందించారు. కేసముద్రం మండలం ఉప్పరపల్లికి చెందిన అన్నెపాక సురేందర్ మెదడు, గొంతు సంబంధించిన అనారోగ్యంతో కరీంనగర్ ప్రైవేటు ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో ఇప్పటికే లక్షల రూపాయలు ఖర్చు చేసిన ఆ కుటుంబానికి సహాయం అందించాలనే ఉద్దేశంతో కేసముద్రం స్టేషన్ హైస్కూల్ 1994-95 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు రూ.38వేల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు ఆ క్లాస్మేట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మడూరి దినేష్ తెలిపారు. ఈ సహాయం లో ఉప్పరపల్లి గ్రామస్తులు రూ.2300 అం దించగా మిగతా డబ్బులు క్లాస్మేట్ లు ఇచ్చినవి ఉన్నట్లు చెప్పారు. ఇలా సేకరించిన డబ్బులను కరీంనగర్ లో గురువారం సురేందర్ కుటుంబానికి 1994-95 క్లాస్మేట్ ల తరపున దూశెట్టి కిషోర్ అందజేశాడు. స్నేహితుని వైద్యం కోసం క్లాస్మేట్ లు చేయూతనివ్వడాన్ని పలువురు గ్రామస్తులు అభినందించారు.

పోలింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలి

ఎన్నికల సాధారణ పరిశీలకురాలు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్

భూపాల్ పల్లి బ్యూరో ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి): పోలింగ్ శాతం పెంచడానికి అధికారులు కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ అన్నారు. భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు, కమలాపురం, అజాం నగర్ లలో పోలింగ్ కేంద్రాలనుతనిఖీ చేసి అనంతరం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా, ఎస్పి కిరణ్ ఖరేతో కలిసి పరిశీలించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ గత పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే ఈసారి పోలింగ్ శాతం పెంచేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు మౌలిక సదుపాలను ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు.జిల్లాకు విచ్చేసిన ఆమెకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా, ఎస్పి కిరణ్ ఖరే పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో లోక్ సభ ఎన్నికల నిర్వహణకై చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా అబ్జర్వర్ కు క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, నోడల్ అధికారి సంజీవరావు, ఆర్డిఓ మంగిలాల్, డిఎస్పీ సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి బీఆర్ఎస్‌లను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

- అత్యధిక మెజార్టీతో బలరాం నాయక్ ను గెలిపిస్తాం
- ఆరు గారంటీలే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తాయి

కేసముద్రం, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి): మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని తాళ్ల పూస పెళ్లి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సోమారపు హైదర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ ను అత్యధిక మెజార్టీతో ఏ విధంగా గెలిపించుకున్నామో అంతే మెజార్టీతో ఎంపీ స్థానాన్ని గెలిపించుకోవాలని అన్నారు. గత తెలంగాణ ప్రభుత్వంలో కెసిఆర్ చేసిన అభివృద్ధి ఏమీ లేదని తెలంగాణలో బిజెపి, బీఆర్ఎస్ ను నమ్మే పరిస్థితి లో ప్రజలు లేరని ప్రాజెక్టుల పేరుట గత ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని,డబల్ బెడ్ రూమ్ పేరట ప్రజలను మోసం చేసిందని, దళితులకు మూడు ఎకరాల పేరిట దళితులను మోసం చేసిందని, నిరుద్యోగ భృతి పేరుట నిరుద్యోగులను మోసం చేసిందని, రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిందని, అభివృద్ధి పేరు చెప్పి లక్షల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి నిధులను పక్కదారి మళ్లించి ఫామ్ హౌస్ లు కట్టుకున్నారని, వేల ఎకరాలు పోగేసుకున్నారని, విలాసవంతమైన భవనాలు, ఖరీదైన వాచ్ లు ఎక్కడ నుంచి వచ్చాయని ప్రశ్నించారు, ప్రజాధనాన్ని దుర్వినియోగపరచారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఒక్క కల్వకుంట్ల కుటుంబమే బాగుపడిందని ప్రజలు గమనించారని తెలిపారు. మోసాలతో విసుకెత్తిన ప్రజలు అందరూ కలిసి పార్లమెంటు ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రభుత్వ పథకాలైన ఆరు గ్యారెంటీలను తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని తాళ్ల పూస పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు సీనియర్ నాయకులు ఎంపీగా పోటీ చేసిన బలరాం నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించడం కోసం అహర్నిశలు కృషి చేస్తామని సీనియర్ నాయకులు సోమారపు హైదర్ ఈ సందర్భంగా తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

ఎల్కతుర్తి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి): హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం కూడలి వద్ద కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా వెలిశాల రాజేందర్రావు కు అధిష్టానం సీటు కేటాయించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ ఆధ్వర్యంలో బాణ సంచలు పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు స్థానానికి వెలిశాల రాజేందర్రావును అధిష్టానం అభ్యర్థిగా కేటాయించడం చాలా సంతోషకర వ్యక్తుమని హుస్నాబాద్ నియోజకవర్గంలో రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని ఏ విధంగా అయితే హుస్నాబాద్ ప్రజలు గుండెల్లో పెట్టుకొని గెలిపించారో అదేవిధంగా గ్రామస్థాయి కార్యకర్త నుంచి మొదలుకొని ఎమ్మెల్యే వరకు ప్రతి ఒక్కరు ఉన్న సమయాన్ని వృధా చేయకుండా కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా పని చేయాలని కరీంనగర్ పార్లమెంట్ స్థానాన్ని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుటకు గెలుపుకు ఒక మెట్టుగా, బహుమానంగా హుస్నాబాద్, కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఉండే నియోజకవర్గాల ప్రజలు అందరూ ముక్తకంఠంతో వెలిశాల రాజేందర్ రావు ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.. కాంగ్రెస్ పార్టీకి రాజేందర్రావు తాతగారైన వెలిశాల కేశవరావు ఎన్నో సేవలు చేశారు వారి తర్వాత వారి తండ్రి వెలిశాల జగపతిరావు ఎన్నో సేవలు చేశారని వారి యొక్క సేవలను కొనియాడారు. అదేవిధంగా పార్లమెంట్ పరిధిలో అన్ని నియోజకవర్గాల్లో వెలిశాల రాజేందర్రావుకు ఎన్నో పరిచయాలు ఉన్నప్పటికీ కూడా కాంగ్రెస్ అధిష్టానము ఏ నిర్ణయం మైతే ఇచ్చిందో ఆ నిర్ణయాన్ని అందరము స్వీకరించి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అంబాల స్వామి, ఓబీసీ మండల అధ్యక్షులు గొడిశాల నరేష్ గౌడ్, ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సీనియర్ నాయకులు పాక రమేష్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిలుముల వినోద్ కుమార్, మాజీ సర్పంచ్ అడ్డూర్ కొమురయ్య, డాక్టర్ గుండేటి లక్ష్మీనారాయణ, బెజ్జంకి నరేష్, చల్లూరి వేణు, ములుగురి భాస్కర్, అంబాల మల్లేష్, మాటూరి కిషన్, గోడిశాల ప్రదీప్ గౌడ్, రమేష్ చారి, బొంకూరి దిలీప్, అల్లకొండ మహేష్, బాలస్వామి, అంబాల వేణు, చిలుముల స్వామి, కొమ్మిడి రాజిరెడ్డి, అంబాల జగన్, అంబాల రాజు, కుర్ర ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అరూరి నామినేషన్‌కు తరలిన బీజేపీ శ్రేణులు



తొర్రూరు, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి గురువారం తొర్రూరు మండలం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు.బీజేపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి వాహనాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు ఖాయం అని, ఈరోజు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న జనసందోహం నిదర్శనం అని తెలిపారు.ధేశం మొత్తం బీజేపీ హవా -మోడీ హవా కొనసాగుతోంది అని ఈసారి ఖచ్చితంగా రాబోయే ఎన్నికల్లో 400సీట్లు సాధించడం ఖాయమని ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రదాని కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ రెండు లక్షల మెజారిటీ తో విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో మండల ఇంచార్జీ రంగు రాములు,బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా, మండల నాయకులు పైండ్ల రాజేష్,గట్ల భరత్, రాయపురం రాజకుమార్,కాగు నవీన్, జలగం రవి, గంధం రాజు, పప్పుశెట్టి సంతోష్, శ్రీ నాథ్ , నడిగడ్డ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

వంద ఎలుకలు తిన్న పిల్లి..తీర్థయాత్రలకు వెళ్లినట్లుంది

మొగుళ్లపల్లి, ఏప్రిల్ 25 ప్రజాజ్యోతి :మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్రపై కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోలినేని లింగారావు స్పందించారు. గురువారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. వంద ఎలుకలను తిన్న పిల్లి తీర్థయాత్రలకు బయలుదేరినట్లు కేసీఆర్ బస్సు యాత్ర విమర్శించారు. పదేళ్ల పాపాలకు ప్రాయశ్చిత్తంగా కేసీఆర్ ఇప్పుడు ప్రజల దగ్గరకు వస్తున్నాడని ఎద్దేవా చేశారు. ముందు తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పి బస్సు ఎక్కాలని ఆయన కేసీఆర్ కు సలహానిచ్చారు. అధికారం మదంతో ప్రగతి భవన్, ఫామ్ హౌస్ గేట్లు దాటనందుకు చేతులు జోడించి తెలంగాణ ప్రజలను క్షమాపణ కోరాలని ఆయన డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, సబ్సిడీ వర్గాలను మోసం చేసినందుకు ముందు వారి పాదాల మీద పడాలని కోరారు. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు తప్ప పదేళ్ల లో ఏనాడు జిల్లా పర్యటనలకు వెళ్ళని కేసీఆర్ కు ఇప్పుడు జనం గుర్తుకు వచ్చారా అంటూ నిలదీశారు. ఓట్లతో జనం వాతలు పెడితే తప్ప తెలంగాణ ప్రజలు యాదికి రాలేదని విమర్శించారు. ఓడించి ఇంట్లో కూర్చోబెడితే తప్ప సమస్యలు కళ్లకు కనిపించలేదా అని అడిగారు. ప్రజా పాలన చూసి ఓర్వలేక జనాన్ని రెచ్చగొట్టడానికి చేతి కర్ర పట్టుకుని మరీ బస్సు ఎక్కుతున్నావా కేసీఆర్ అంటూ ఎద్దేవా చేశారు. అమలవుతున్న గ్యారంటీలు, నిమిషం కూడా పోనీ కరెంటు, ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్న తెలంగాణ ఆడబిడ్డలను నీ కళ్ళతో చూడు కేసీఆర్ అంటూ సలహానిచ్చారు. రూ.500 లకు గ్యాస్ సిలిండర్, 200 ల యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల రూపాయల ఆరోగ్య శ్రీ పరిమితి పెంపు, కళకళలాడుతున్న స్వయం సహాయక మహిళలను పలకరించాలని కోరారు. నీ పదేళ్ల కాలంలో రుణమాఫీ కానీ రైతులతో మాట్లాడాలన్నారు. పదేళ్లలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఎదురుచూసిన జనాన్ని కలువాలన్నారు. దళిత బంధు పేరుతో దగా చేసిన దళిత బిడ్డలను పలుకరించాలని, బీసీ బందు అంటూ పచ్చి మోసం చేసిన బడుగు, బలహీన వర్గాలతో మాట్లాడాలని, గొర్రెల పేరుతో మోసం చేసిన యాదవ సోదరులను, చేపల పేరుతో దగా చేసిన బెస్త, ముదిరాజ్ బిడ్డలను పలుకరించాలన్నారు. ఫీజ్ రీయింబర్స్ మెంట్ రాని విద్యార్థులు, ఉద్యోగాలు రాని నిరుద్యోగులను కలువాలని, కూలిన మేడిగడ్డను చూడాలని, అవినీతి కంపు కొడుతున్న మిషన్ భగీరథ నీళ్లు తాగాలని, తెలంగాణ ప్రజలకు కూతురు లిక్కర్ స్టోరీ చెప్పాలని, కొడుకు ట్యాపింగ్ కథలు వినిపించాలని, అలాగే అల్లుడు ఫామ్ హౌస్, సంతోష్ కబ్జా వ్యవహారాలు మీ గులాబీ పార్టీ నాయకుల అక్రమాలను బస్సు యాత్రలో వివరించాలన్నారు. తెలంగాణలో ఉనికి కాపాడుకోవడానికి కపట బుద్ధితో యాత్ర అంటూ బయలుదేరుతావా అంటూ నిలదీశారు. సచ్చిన పార్టీని బతికించుకోవడానికే ఈ ఆరాటం అంటూ వ్యాఖ్యలు చేశారు. లోక్ సభ ఎన్నికల్లో ఒకటో, అరో సీట్లు గెలుచుకోవడానికే ఈ బస్సు బయలుదేరిందని తెలంగాణ జనానికి తెలుసన్నారు. కేసీఆర్ బస్సులో మాత్రం కాషాయం, పైకి మాత్రం గులాబీ రంగని, ఆయనవి ఊసరవెల్లి రాజకీయాలని దుయ్యబట్టారు. బిజెపితో కుమ్మక్కై కాంగ్రెస్ ను ఓడించాలన్నదే కేసీఆర్ ఆరాటమని, కేసీఆర్, మోదీ తెరచాటు రాజకీయాలు తెలంగాణ ప్రజలకు బాగా తెలుసన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కర్రు కాల్చి..వాత పెట్టిన సిగ్గు రాలేదన్నారు. కేసీఆర్ బస్సు టైర్లకు జనం పంక్చర్ చేసి పంపిస్తారు జాగ్రత్త అని హెచ్చరించారు. నీ కారును అసెంబ్లీ ఎన్నికల్లో జనం షెడ్డుకు పంపించింది మర్చిపోవద్దన్నారు. గులాబీ, కమలం బస్సు యాత్ర పైన జనం రాళ్లు వేయకుండా చూసుకోవాలని వ్యంగ్యాస్త్రాలు సందించారు. ఎంపీ ఎన్నికల తర్వాత కేసీఆర్ ఫామ్ హౌస్ గేట్ కూడా దాటడన్న విషయాన్ని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. వరంగల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు కాంగ్రెస్ కుటుంబ సైనికులు తీవ్రంగా శ్రమిస్తున్నారని తెలిపారు.

డెయిరీ సైన్స్‌లో వికసించిన సుమ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి): మహబూబాబాద్ పట్టణానికి చెందిన సుమ జిల్లా మూడో ర్యాంకు సాధించిన విద్యార్థిని సాధారణ ఇంటర్మీడియట్ కోర్సులకు భిన్నంగా తాను ఎంతో ఇష్టపడి ఎంచుకున్న డెయిరీ సైన్స్ కోర్సులోమహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక సేవకురాలు, జంతు ప్రేమికురాలు, నేనుసైతం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యురాలు మహ్మద్ సుమ జిల్లా స్థాయిలో మూడవ ర్యాంకు సాధించింది. నెల్లికుదురు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డెయిరీ సైన్స్ ప్రథమ సంవత్సరం పరీక్షలు రాసిన సుమ.. బుధవారం విడుదలైన ఫలితాల్లో 477/500 మార్కులు సాధించింది. ఇదిలా ఉండగా దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన గునిగంటి శివ 483, నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన వెన్నం రవళి 481 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితియ స్థానాలలో నిలిచారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ఎ. శ్రీనివాస రెడ్డి, డెయిరీ లెక్చరర్ కొత్త సుభాష్, అధ్యాపకులు ఎం. ప్రకాష్ బాబు, బంటు కవిరాజ్, డి. యాకన్న, కె. సతీష్, ఎల్. మహేందర్, కె. రఘురాం అభినందించారు.

అమ్మ ప్రేమ మరువలేనిది.. శ్రీనివాస్ రెడ్డి కంట కన్నీరు..

- అమ్మపై ప్రేమతో ఉపేంద్రమ్మ స్మృతి వనంగా తోట ఏర్పాటు
- దాదాపు ఎనభై కుటుంబాలకు ఉచితంగా మామిడి కాయల పంపిణీ
- అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు

ఇనుగుర్తి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి): గత నాలుగు సంవత్సరాల క్రితం ఇనుగుర్తి పట్టణంలోని గంజి ఉపేంద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందగా అమ్మపై ప్రేమతో తన కుమారుడు గంజి శ్రీనివాస్ రెడ్డి తన వ్యవసాయ భూమిలో మాతృమూర్తి ఉపేంద్రమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసి దాదాపు పది గుంటల స్థలంలో మామిడి మొక్కలు నాటి ఉపేంద్రమ్మ స్మృతి వనం గా నామకరణం చేశారు.ఆ మొక్కలు పెరిగి పెద్దయి మామిడి కాయలు కాస్తుండటంతో ఆ మామిడి కాయలను వ్యాపారం దృష్ట్యా అమ్మకుండా తన అమ్మతో వ్యవసాయ పనిలో సహకరించిన,వారి కుటుంబంతో చేదోడు వాదోడుగా ఉన్న దాదాపు 80 కుటుంబాలకు పచ్చడి మామిడి కాయలను ఉంచితంగా పంపిణీ చేస్తూ తన తల్లి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కంట కన్నీరు పెట్టుకున్నారు.తన తల్లితండ్రులు పై ప్రేమతో అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి గతంలో గర్భిణీలకు పోషక పదార్థాల పంపిణీ,పేద విద్యార్థులు చదువుకోవడానికి మెటీరియల్ అందించడంతో పాటు ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించారు.తల్లితండ్రులు బతికి ఉండగానే పట్టించుకోని నేటి సమాజంలో కానరాని లోకానికి వెళ్ళిన తన అమ్మ నాన్నలను గుర్తుచేసుకుంటూ సేవ కార్యక్రమాలు చేయడం విశేషం అంటూ గ్రామస్తులు భావిస్తున్నారు.

మలేరియా వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- మండల వైద్యాధికారిణి డాక్టర్ పోరండ్ల నాగరాణి

మొగుళ్లపల్లి, ఏప్రిల్ 25 ప్రజాజ్యోతి: మలేరియా వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ పోరండ్ల నాగరాణి సూచించారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియాపై ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి డాక్టర్ నాగరాణి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. మలేరియా వ్యాధి దోమల వల్ల వస్తుందని, దోమలు వృద్ధి చెందకుండా, కుట్టకుండా చూసుకోవాలన్నారు. అలాగే దోమల నివారణ కోసం మన ఇంటి చుట్టూ ఉండే పరిసరాలలో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించాలన్నారు. పాత్రలు, టైర్లు, పగిలిపోయిన బకెట్లు, తొట్లు, కొబ్బరి బొండాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఓరి ట్యాంకులు, సంపులు నీటితోట్ల మీద మూతలు పెట్టుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలన్నారు. దోమతెరలను వాడాలని, నీటి నిల్వలో ఆయిల్ బాల్స్ వినియోగించుకోవాలని, ఎవరికైనా జ్వరం వచ్చినట్లయితే దగ్గరలో ఉన్న ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని, లేకుంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు రావాలని సూచించారు. అదేవిధంగా ఈరోజు అమ్మ కోసం కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలకు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. నెలనెలా వారు పరీక్షలు ఏ విధంగా చేసుకోవాలి. ఎప్పుడు ఆరోగ్య కేంద్రానికి రావాలో సూచించారు. ప్రతి గురువారం అమ్మకోసం కార్యక్రమం ఉంటుంది కాబట్టి బాలింతలు, గర్భిణీ స్త్రీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్య, ఎం ఎల్ హెచ్ పి, సూపర్వైజర్ సునీత, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, ఏఎన్ఎం శ్రీలత, పీహెచ్సీ సిబ్బంది, ఆశా వర్కర్లు సుమలత, స్వ

మానాయికుంట బ్రిడ్జిపై ఎదురెదురు బైకులు ఢీకొట్టడంతో ప్రమాదం

క్షతగాత్రులను పోలీసు వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చిన పోలీసులు

అడ్డ గూడూరు ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి న్యూస్ :
అడ్డ గూడూరు మండలం అజీంపేట గ్రామానికి చెందిన పండుగ సాయిలు తండ్రి రామస్వామి, కన్నెబోయిన యాదగిరి తండ్రి మల్లయ్య వ్యవసాయ పనుల నిమిత్తం నకిరేకల్ వెళ్లి వస్తుండగా మానాయి కుంట

బ్రిడ్జిపై చౌళ్ళ రామారం చెందిన మచ్చగిరి తండ్రి లింగయ్య మహేష్ తండ్రి మల్లయ్య లు బ్రిడ్జి పై నుండి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురెదురుగా బైకులు ఢీకొనడంతో గాయాల పాలయ్యారు.అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో అడ్డగూడూరు ఎస్సై డి నాగరాజు ఆదేశాలతో క్షతగాత్రులను కానిస్టేబుల్ పరుశురాములు ,విజయ్ పోలీస్ వాహనంలో అడ్డగూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది మెరుగైన చికిత్స కోసం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది.

కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి కి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ మద్దతు

బి జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము

మిర్యాలగూడ, ఏప్రిల్ 25, (ప్రజా జ్యోతి):
ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి కి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో రఘువీర్ రెడ్డి ని కలిసి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్నటువంటి పరిస్థితుల దృష్ట్యా ప్రస్తుతం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దానిలో భాగంగానే రాష్ట్ర కమిటీ సూచన మేరకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్

పార్టీ కాంగ్రెస్ పార్టీ కి మద్దతు ఇస్తుందన్నారు. ప్రస్తుతం రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలందరి పైన ఉందని, ప్రతి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం గ్యారెంటీల పథకాలతో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను రూపొందించిందని దీని ద్వారా అట్టడుగు వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని అన్నారు. రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతవత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంటు అభ్యర్థి రఘువీర్ రెడ్డి ని దేశంలోని అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా శక్తి వంచన లేకుండా కృషి చేద్దామని దీనికి అన్ని వర్గాలు, సంఘాల నుండి మద్దతు రోజు రోజు పెరుగుతూ వస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరం అత్యధిక మెజార్టీ కొరకు పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు.
ఈకార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అనుబంధం ట్రేడ్ యూనియన్ జిల్లా కన్వీనర్. ఎండి జలీల్ బాబా, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు. చెన్నబోయిన నర్సమ్మ, మండల నాయకురాలు. పద్మ, పార్టీ జిల్లా నాయకులు కాశబోయిన ప్రసాద్, వల్లపుదాస్ నాగయ్య, యువజన నాయకులు కూరపాటి మహేష్, కాంగ్రెస్ నాయకులు పొదిల శ్రీనివాస్, ఇరుగు మధు, తలకొప్పుల సైదులు, కందుల నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత తోనే మలేరియా నివారణ

–కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ

హుజూర్ నగర్ ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి)
పరిశుభ్రతతోనే మలేరియా నివారణ జరుగుతుందని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ అన్నారు. ఏప్రిల్ 25 ప్రపంచ మలేరియా దినోత్సవం

సందర్భంగా గురువారం లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ మాట్లాడుతూ మలేరియా వ్యాధి తగ్గించడానికి మలేరియా పై పోరాటాన్ని మరింత వేగవంతం చేయాలని కోరారు. మలేరియా వ్యాధి ఆడ అనాఫిలియస్ దోమ కుట్టడం వల్ల ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందుతుందని చలి జ్వరంతోపాటు తలనొప్పి ఒళ్ళు నొప్పులు ఉంటాయని ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు.
ఇంటి చుట్టుపక్కల నీటి నిల్వలు ఉన్న ఎడల దోమల వ్యాప్తి జరిగి మలేరియా, డెంగ్యూ , బోదకాలు, చికున్ గున్యా మెదడు వాపు వంటి వ్యాధులువ్యాపిస్తాయనీ ఇంటి చుట్టు పక్కల పగిలిన కుండలు, టైర్లు ,జాడీలు ,డిస్పోజల్ గ్లాస్ లేకుండా చూడాలని వారానికి ఒకరోజు డ్రై డే పాటించి నీటి తొట్లు, డ్రమ్ములు , ఓవర్హెడ్ ట్యాంకులను కడిగి ఆరబెట్టాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖాన వైద్యులు డాక్టర్ వాణి, సూపర్వైజర్ పద్మ, ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ , ఉదయగిరి శ్రీనివాస్, ఎల్ టి రమేష్ ,విజయ శ్రీ, లలిత ,వరలక్ష్మి,, ఝాన్సి, ప్రశాంతి, స్వరూప, జ్యోతి, సంతోషి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీనీ గెలిపించేందుకు మేధావులు, విద్యావంతులు కృషి చేయాలి

- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు
-నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డినీ భారీ మెజార్టీతో గెలిపించాలి
-రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పాలన నిర్ణయాలు అభినందనీయం
-దేశంలో చట్టాలు అమలు కావాలంటే కాంగ్రెస్ గెలుపు చారిత్రాత్మక అవసరం
-రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల తరహాలో, కేంద్రంలో రాహుల్ గాంధీ ఐదు గ్యారంటీలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
-కాంగ్రెస్ మేనిఫెస్టో విప్లవాత్మకం
-ఏడాదికి పేద మహిళకు లక్ష రూపాయలు ఇవ్వడం చారిత్రాత్మక నిర్ణయం
-కాంగ్రెస్ జాతీయ మేనిఫెస్టో చూసి ప్రజలు తమ ఓటును కాంగ్రెస్కు వేసేలా నిర్ణయం తీసుకోవాలి
-ఈ ఎన్నికల్లో ఆర్టిఐ కార్యకర్తలు, మేధావులు విద్యావంతులు కాంగ్రెసును గెలిపించాలి.
-దేశానికి గాంధీ కుటుంబ త్యాగం మరువలేము
-కాంగ్రెస్ బలహీనమైతే దేశం బలహీనం అవుతుంది -కాంగ్రెస్ తోనే సమాచార హక్కు చట్టం సాధ్యమైంది

హుజూర్ నగర్,ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి)
రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీనీ గెలిపించేందుకు మేధావులు, విద్యావంతులు కృషి చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోనీ పెన్షనర్స్ భవనం లో సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు యర్రమాద కృష్ణారెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.
నల్లగొండ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డినీ గెలిపించి కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానినీ చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఐదు జాతీయ గ్యారెంటీ పథకాల్లో పేద మహిళలకు, రైతులకు, యువకులకు, శ్రామికులకు, విభిన్న కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి పేద మహిళకు ఏడాదికి ఒక లక్ష రూపాయలు ఇవ్వడం అనేది కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్రం తెస్తే, జవహర్ లాల్ నెహ్రూ దేశ ఆర్థిక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించారు. ఇందిరా గాంధీ బ్యాంకుల జాతీయకరణం చేయగా, రాజీవ్ గాంధీ దేశానికి టెక్నాలజీ పరిచయం చేశారు.
సోనియాగాంధీ సమాచార హక్కు చట్టం తీసుకురాగా,ఇదే తరహాలో రాహుల్ గాంధీ పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ఐదు గ్యారెంటీ పథకాలు అమలు చేయడం అభినందనీయం అన్నారు. సమాచార హక్కు చట్టం ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి జీవోను అందరికి ఆన్లైన్ విధానంలో అందుబాటులో ఉండేలా, ఆన్లైన్ విధానంలో ఆర్టిఐ దరఖాస్తుల స్వీకరిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. దేశ సమగ్రతను, దేశభక్తి, బహుళ జాతుల సంస్కృతులను, లౌకికవాదం, సమానత్వం రక్షించబడాలంటే దేశంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ప్రభుత్వం దీర్ఘకాలిక నిర్ణయాలు అమలు చేయడంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తున్నాయి. కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ విజన్ ను ముందుకు తీసుకుపోయే విధంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉందన్నారు. కావున ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని ఎక్కువ లోక్ సభ స్థానాలు గెలిచే బాధ్యత తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ హాయాంలోనే లోక్ పాల్ చట్టం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, గృహహింస చట్టం, పేదలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇలా అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి వచ్చాయన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండేందుకు, ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం వచ్చిందన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా సమాజంలో జరుగుతున్న అవినీతిని బయటకు తీసేందుకు ఆర్టిఐ కార్యకర్తలు నిత్యం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్టిఐ చట్టం వచ్చిన తర్వాత సామాన్యుడు గౌరవం పెంచిందని, గతంలో అధికారులు సామాన్యులను పరిగణలోకి తీసుకునేవారు కాదని, ఆర్టిఐ చట్టం అమల్లోకి వచ్చిన తరువాత 140 కోట్ల మంది ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం అధికారులకు ఏర్పడిందన్నారు. సమాచార హక్కు చట్టం కమిషనర్లను కొద్ది

రోజుల్లోనే నియమిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఈ రోజు పేర్కొనడం హర్షనీయమన్నారు. భారత జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలు నిజం కావాలంటే ఆర్టిఐ చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ప్రస్తుత పార్టీలు గుర్తించకపోవడం దారుణం అన్నారు. మేధావులు, ఉద్యోగులు, జర్నలిస్టులు అందరూ ఏకతాటిపై వచ్చి ప్రజాస్వామ్యంలో ఓటు పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఓటు ద్వారానే మన దేశ అభివృద్ధి ఆధారపడి ఉందని, దీనిని దేశంలోని యువత ప్రతి ఇంట్లో తమ కుటుంబ సభ్యులకు వివరించాలని ఆయన కోరారు.
సమాచార హక్కు చట్టంలో రాజకీయ నాయకులు కూడా భాగస్వామ్యం కావాలని, ఆ దిశగా ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. కొందరు కేంద్రంలో ఇండియా కూటమిని ఓడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. దీనిని మేధావి వర్గం ఆలోచన చేసి, తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు.
ఈ సందర్భంగా సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యర్రమాద కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండాలంటే, ఆర్టిఐ కార్యకర్తలు కీలకమని, త్వరలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన తెలిపారు. రిటైర్డ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ పంచాయతీరాజ్ ఎంఏ కరీం మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పారదర్శక పాలన కోసం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర గౌరవ సలహాదారు కోటగిరి దైవాదీనం మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుంటకండ్ల ముకుందా రెడ్డి, జిల్లా కార్యదర్శి చేకూరి శివ, నల్గొండ జిల్లా అధ్యక్షుడు బైరు సైదులు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, హుజూర్ నగర్ నియజకవర్గ అధ్యక్షుడు జోసఫ్ రెడ్డి, శంకర్, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

అధికారం కోసం అవకాశవాద రాజకీయాలకు అలవాటు పడి. అసత్య ఆరోపణలు చేస్తున్న చైర్మన్ భార్గవ్

మండిపడ్డ బి ఆర్ ఎస్ నాయకులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 25, (ప్రజాజ్యోతి):
అధికారం కోసం అర్రులు చాస్తూ... అవకాశవాద రాజకీయాలకు అలవాటు పడి.... కీలక పదవులు కట్టబెట్టిన పార్టీ పైనే బురద

జల్లుతూ.... అసత్య ఆరోపణలకు పాల్పడుతున్న మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ పద్ధతి మార్చుకోవాలని బి ఆర్ఎస్ నాయకులు హితవు పలికారు. గురువారం పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు అన్న భీమోజు నాగార్జున చారి, బాసాని గిరి, భీమ్లా నాయక్ లు మాట్లాడుతూ బిఆర్ఎస్ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడిగా కూడా ఉన్న చైర్మన్ భార్గవ్ కు కెసిఆర్ రోడ్ షో కార్యక్రమం గురించి మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు , మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి లు అనేక పర్యాయాలు ఫోన్ ద్వారా సమాచారం అందించారని అన్నారు. ఈ విషయం ఫోన్ హిస్టరీ వెతికితే కనపడుతుందని చాలెంజ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత అధికారం కోల్పోగానే పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ, నియోజకవర్గ స్థాయి సమావేశాలకు, నల్లగొండలో జరిగిన పార్లమెంట్ నియోజకవర్గం స్థాయి సమావేశాలకు పలుసార్లు ఆహ్వానించినా దూరంగా ఉంటూ హాజరు కాకుండా వున్నది భార్గవ్ అని అన్నారు. తన అనుచరులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకుని పార్టీ మార్పుపై చర్చలు జరపటం బహిరంగ రహస్యమేనని అన్నారు. పార్టీలో ఉద్యమ నాయకులు, సీనియర్లు ఉన్నప్పటికీ, మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు భార్గవ్ కు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ మున్సిపల్ చైర్మన్ గా రెండు పర్యాయాలు ఆయనకు, ఆయన భార్యకు అవకాశం కల్పించడం తో పాటు ఆయన అనుచరులకు సైతం కౌన్సిలర్లుగా పదవులు కట్టబెట్టడం అందరికీ తెలిసిన విషయమే అన్నారు. రాష్ట్రంలో పార్టీ అధికారం కోల్పోవడం, స్థానికంగా ఎమ్మెల్యే ఓడిపోయిన మరుక్షణం అధికారం కోసం తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు జానారెడ్డి ఇంటిముందు పడిగాపులు కాసింది భార్గవ్ కాదా ప్రశ్నించారు. మీరు కాంగ్రెస్ లో చేరే విషయం బహిర్గతం కావడంతో మీ చేరికను వ్యతిరేకిస్తూ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్రికా ప్రకటనలు ఇవ్వడం నిజం కాదా అని ఆరోపించారు. అధికారం కోసం పార్టీ మారేందుకు ప్రయత్నిస్తూ, ఇంతకాలం ఆదరించిన బిఆర్ఎస్ పార్టీ పై బురద చల్లడం, కెసిఆర్ రోడ్ షోకు వచ్చిన జనాధారణ చూసి ఓర్వలేక కాంగ్రెస్ పెద్దల సూచనతో బి ఆర్ఎస్ పై అసత్య ఆరోపణలు చేయటం పద్ధతి కాదని హితవు పలికారు. నిజాయితీ ఉంటే బీఆర్ఎస్ ప్రతిష్ట కోసం అందరితో కలిసి రావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జానీ, ఐల వెంకన్న, సాదినేని శ్రీనివాసరావు, ఇస్మాయిల్ (చోటు), చిట్టిపోలు వెంకటేశ్వర్లు, దినేష్, గయాస్, అంజన్ రాజు, తిరందాసు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నాంపల్లి,ఏప్రిల్,25(ప్రజాజ్యోతి):
మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెందిన నేరెళ్ల రాములు(50)గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై మృతి చెందారు. స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూల వెంకటయ్య ద్వారా విషయం తెలుసుకొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి మృతుని కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లె రామలింగం చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి సంజీవ రెడ్డి రాజు, రామలింగయ్య,లక్ష్మీనారాయణ, నరసింహ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్ని పోటీ పరీక్షల ప్రత్యేకం..

ప్రపంచానికి మధ్య భాగంలో ఉన్న సముద్రం...?

నాంపల్లి,ఏప్రిల్,25(ప్రజాజ్యోతి):
యూరప్ ఖండానికి మరో పేరు ఐరోపా ఖండం అని కూడా అంటారు. ఈ ఖండం యొక్క ప్రత్యేక విశిష్టతలు: ఉనికి, సరిహద్దులు ,ప్రత్యేకలు,సముద్ర మార్గాలు కనిపెట్టడం, నైసర్గిక స్వరూపాలు, శీతోష్ణస్థితి,వ్యవసాయం ,పారిశ్రామిక విప్లవం
1.ఉనికి: ఐరోపా ఖండం పూర్తిగా ఉత్తరార్ధ గోళంలో ఉంది. అధిక భాగం సమశీతోష్ణ మండలంలో కలదు. ఈ ఖండం ఉత్తరార్ధ గోళంలో 35 డిగ్రీల నుంచి 72 డిగ్రీల, ఉత్తర అక్షాంశాల మధ్య కలదు.
2) సరిహద్దులు: యూరప్ ఖండానికి ఉత్తరాన ఆర్కిటిక్ మహా సముద్రం, దక్షిణాన మధ్యధరా,నల్ల సముద్రాలు

,తూర్పున ఆసియా ఖండం, పశ్చిమాన అట్లాంటిక్ మహాసముద్రం కలవు.యూరప్, ఉత్తర అమెరికా ఖండాలను అట్లాంటిక్ మహాసముద్రం వేరు చేస్తుంది. యూరప్, ఆఫ్రికా ఖండాలను మధ్యధరా సముద్రం వేరు చేస్తుంది. నల్ల సముద్రం, కాస్పియన్ సముద్రానికి కాకసస్ పర్వతాలు మధ్యలో ఉన్నాయి. ఈ ఖండానికి తూర్పున యూరల్, కాకసస్ పర్వతాలు కలవు. మధ్యధరా సముద్రం అనే పేరు ప్రపంచ మధ్య భాగంలో ఉంది, కాబట్టి మధ్యధరా సముద్రం అనే పేరు వచ్చింది. వాస్తవంగా ఆసియా, యూరప్ కలిసే ఉన్నాయి. కాబట్టి ఈ ప్రాంతాన్ని యురేషియా అని పిలుస్తారు.
3. ప్రత్యేకతలు: నాగరికత, పారిశ్రామిక విప్లవం ఇంగ్లాండ్లో1750, 18వ శతాబ్దంలో వచ్చింది.
రోమ్ –సప్త పర్వతముల నగరం
స్కాట్లాండ్ –రొట్టెల దేశం
నార్వే,స్వీడన్ – అర్ధరాత్రి సూర్యుడు ఉదయించే దేశాలు
స్విట్జర్లాండ్ –ఐరోపా క్రీడా మైదానం,ఫిన్లాండ్ – వేయి సరస్సుల దేశం
బ్రిటన్ –రవి అస్తమించని సామ్రాజ్యం ,ఐర్లాండ్ –పచ్చల దీపం ,నార్వే, స్వీడన్, డెన్మార్కులను స్కాన్డినేవియా దేశాలు అంటారు. ఆఫ్రికా కొమ్ము దేశమని డెన్మార్కుని పిలుస్తారు.
4.సముద్ర మార్గాలు కనిపెట్టడం: ఫ్రెంచ్, బ్రిటిష్ వారు భూమార్గం, జలమార్గం గుండా భారతదేశానికి చేరుకున్నారు. పత్తి, పట్టు, రత్నాలు, దంత సంబంధిత వస్తువులు, సుగంధ ద్రవ్యాలు తమ దేశాలకు అక్రమంగా తరలించిపోయేవారు. అందుకు బదులుగా బంగారం, వెండి ఇచ్చేవారు.క్రీ.శ.1492లో కొలంబస్ అట్లాంటిక్ మహాసముద్రం దాటడానికి మూడు నౌకలతో భారతదేశానికి ప్రయాణమయ్యారు.కానీ అతడు చివరికి వెస్టిండీస్ దీవులను చేరుకున్నాడు.
క్రీ.శ.1498లో భారతదేశానికి వాస్కోడిగామా సముద్ర మార్గాన్ని కనిపెట్టారు. ప్రపంచంలో చేపల ఉత్పత్తి సమశీతోష్ణ మండలంలో ఉంది. ఇక్కడ అనుకూలతలు నౌకలు, నౌకయానం,చేపలు..
కవోష్ణ సముద్రపు ప్రవాహాలు: ఒక చోటు నుండి మరొక చోటికి ఖండాల వెంట ప్రవహిస్తాయి. వీటినే సముద్ర ప్రవాహాలు అని పిలుస్తారు. సముద్ర ప్రవాహాలు అట్లాంటిక్ మహాసముద్రంలో కనిపిస్తాయి. భూమధ్య రేఖ వద్ద ఉండే ఉష్ణోగ్రత వల్ల సంవత్సరమంతా ఈ ప్రవాహాలు పయనిస్తుంటాయి.అందుకే వీటిని కవోష్ణ ప్రవాహాలు అని పిలుస్తారు. ఈ ప్రవాహాలను అమెరికాలో గల్ఫ్ స్ట్రీమ్ "(స్ట్రీమ్ అనగా వేగంగా ప్రవహించేది)"అని, ఐరోపాలో ఉత్తర అట్లాంటిక్ డ్రిఫ్ట్ (డ్రిఫ్టు అనగా నిదానంగా ప్రవహించేది" అని అంటారు.)
ద్వీపకల్పం: మూడు వైపులా నీరు ఉండి ఒకవైపు భూభాగం ఉంటే దానిని ద్వీపకల్పమంటారు.
ఉదా: నార్వే, స్వీడన్, భారతదేశం.
ద్వీపం: నాలుగు వైపులా నీరు ఉండి ఒకవైపు కూడా భూభాగం లేని ద్వీపం అంటారు. ఉదా: గ్రేట్ బ్రిటన్, గ్రీన్ ల్యాండ్...

ప్రచురణకర్త: గాదేపాక రవీందర్, 9652700324

మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్

హుజూర్ నగర్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)
మే1 తారీఖున నియోజకవర్గ వ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో

మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ అన్నారు.
గురువారం హుజూర్ నగర్ సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏఐటీయూసీ అన్ని ప్రజాసంఘాల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్మికులు సాధించుకున్న హక్కులను హరించి వేస్తుందని,పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు నాలుకోలుగవిభజించి మళ్లీ 12 గంటల పని విధానాన్ని తీసుకురావాలని పెట్టుబడిదారులకు అనుకూలంగా నడుచుకుంటూ ప్రోత్సహిస్తున్నారని కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని మోడీని గద్దె దించేందుకు కార్మిక వర్గం మే దేస్ఫూర్తితో సన్నద్ధం కావాలని తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా కార్యవర్గ సభ్యులు ఇందిరాల వెంకటేశ్వర్లు సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు మఠంపల్లి సిపిఐ మండల కార్యదర్శి అమరవరపు పున్నయ్య ప్రజా సంఘాల నాయకులు ముడుసు పాపారావు దగ్గుపాటి సత్యానందం బానోతు సైదులు పండగ ఎంకన్న లింగం ధన మూర్తి రామిశెట్టి సుబ్బారావు నక్క వెంకటేశ్వర్లు మాదాల వీరయ్య దారమళ్ళ వీరస్వామి.పంకజ్ సంజయ్ జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

మలేరియాపై పోరాటంలో పాల్గొనండి

– మండల వైద్య అధికారి డాక్టర్ ప్రవీణ్

– ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా నందిపేట్‌లో వైద్య బృందం ర్యాలీ

(ప్రజా జ్యోతి నందిపేట్) మలేరియాపై పోరాటంలో ప్రతి ఒక్కరు పాల్గొనలని మండల వైద్య అధికారి డాక్టర్ ప్రవీణ్ పిలుపునిచ్చారు. ప్రపంచ మలేరియా ధీనోత్సవం సందర్భంగా నందిపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అద్వర్యంలో వివిధశాఖలకు చెందిన ఉద్యోగాలతో కలిసి మండలంలోని గ్రామాల్లో ప్రపంచ మలేరియా దినోత్సవం వేడుకలు నిర్వర్తించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా సాధారణంగా దోమ కాటు తర్వాత సంక్రమిస్తుంది. వెంటనే చికిత్స చేయకపోతే ఇది ప్రాణాంతకం కావచ్చన్నారు. అధిక జ్వరం , వాంతులు మరియు కండరాలలో అసౌకర్యం లాంటి లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండ ప్రభుత్వ ఆసుపత్రి కి రావాలని సూచించారు. ఇట్టి కార్యక్రమములో నందిపెట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. డాక్టర్ ప్రవీణ్, %ూనచీ% పద్మావతి మేడం. హెల్త్ సూపర్వైజర్ భాస్కర్,ప్రతి గ్రామానికీ చెంది ఆరోగ్య కార్యకర్తలు ఏ పి ఎం మాణిక్యం,ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు,స్వయం సహాయక సిబ్బంది. చిన్నయ్య గ్రామపంచాయతీ సిబ్బంధి,ప్రజాలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి అబాకస్ వేదిక్ మ్యాథ్స్

పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థుల ఎంపిక

సిరికొండ, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ లాబ్స్ ఆధ్వర్యంలో ఈనెల 28 ఆదివారం రోజున పి. యన్. యం. హైస్కూల్ హైదరాబాద్ లోహాజరిగే జాతీయ స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్‌హాపోటీలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రావుట్ల నర్సయ్య తెలిపారు.హొగత ఫిబ్రవరి మాసం హైదరాబాద్ లోహౌర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్‌హా వివిధ విభాగాల పోటీలలో ఛాంపియన్ షిప్ సాధించిన పాఠశాలకు చెందినహా విద్యార్థులుహా టి. శివాని,యన్. కార్తీక, కె.అనణ్య పాటిల్, వి. సాధ్విలు అబాకస్ లోహాపి. యశ్వంత్, వి. వైశ్విక, పి. నవ్యశ్రీ లు వేదిక్ మ్యాథ్స్ లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనారు. పాఠశాల నుండి రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్న ఏడుగురికి ఏడుగురు అత్యంత ప్రతిభ కనబరిచిహా జాతీయ స్థాయికి ఎంపికకావడం విశేషం. ఎంపికైన విద్యార్థులకు నేడు పాఠశాలలోహా ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య, విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ లాబ్స్ రీజినల్ ప్రతినిధి మారుతి జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనటకు ప్రవేశ పత్రాలు అందించి అభినందిచడమైనది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ... విద్యార్థులు పటిష్ట సమయపాలన, నైపుణ్యంతో అభ్యాసం చేస్తూ, జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారెడ్డి, శంకర్, రాజు, వనిత, జ్యోతి, సాహితీ తదితరులు పాల్గొన్నారు.

దోమలు పుట్టకుండా చూడాలి అవి కుట్టకుండా చూడాలి

సిరికొండ,ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి) దోమలు పుట్టకుండా చూడాలని, ఒకవేళ అవి పుట్టినట్లయితే కుట్టకుండా చూసుకొని జాగ్రత్త పడాలని మండల వైద్యాధికారి డాక్టర్ అరవింద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని ప్రధాన వీధుల గుండా ర్యాలీగా వెళ్లి ప్రజలకి అవగాహన కల్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..... ముందుగా దోమలు కుట్టినట్లయితే సంభవించే వ్యాధులు బోదకాలు, డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా తదితర వ్యాధులు సంభవిస్తాయని, వీటి జాగ్రత్త కోసం వ్యక్తిగతంగా పరిశుభ్రతను పాటించాలని, ఇంటిలో చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నీరు నిల్వ ఉన్నట్లయితే దోమలు నీటిపైన గుడ్లు పెడతాయని, తద్వారా అభివృద్ధి చెంది ఇండ్లలోకి ప్రవేశించి మానవుల యొక్క రక్తాన్ని పీల్చి ఒకరి నుండి ఒకరికి వ్యాధిలను సంక్రమింపజేస్తాయని తెలిపారు. గ్రామంలో ప్రధాన వీధులలో, ఇంటిపక్కల, డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయించాలని, ఇంటి ముందర కొబ్బరి బోండాలు, టైర్లు, డ్రమ్ములు తదితరాలు నీటితో నిల్వ ఉండేటట్లు చూసుకోవద్దని ఇలాంటి జాగ్రత్తలు పాటించినట్లయితే దోమలను నివారించవచ్చని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత కూడా అంతే ముఖ్యమని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ అనంతరావు, హెల్త్ అసిస్టెంట్ రమేష్, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేస్తున్న కేంద్రప్రభుత్వం

సిరికొండ, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) ఉపాధి హామీ పనిని కేంద్రప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని, ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రకు పునుకుంటున్నదని లిఐఎఫ్టియు మండల కార్యదర్శి బుర్ర హీరా భాయ్ ఆందోళన వ్యక్తం చేశారు.గురువారం మండలంలోని గడ్కోల్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల పనులను పరిశీలించారు. అనంతరం అమే మాట్లాడుతూ..... కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చినప్పటినుండి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్)కు ప్రభుత్వం సరిపడా నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేసేందుకు కుట్రలకు పాల్పడుతుందని, నిధులను తగ్గించడానికి అనేక సమస్యలు సృష్టించి పథకాన్ని పాతరపెట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు.ఇచ్చేది తక్కువ వేతనాలే అయినప్పటికీ వేసవికాలంలో ఎలాంటి ఉపాధి లేక కుటుంబాలను పోషించుకోలేక ఉపాధి పనికి వెళుతున్నారని అన్నారు.నేషనల్ మొబైల్ మానిటరింగ్ సర్వీస్ (ఎన్ ఎం ఎం ఎస్) పేరుతో మొబైల్ యాప్ ని ప్రవేశపెట్టడం కార్మికులకు సమస్య మొదలైనదని అన్నారు. 1) ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 700 రూపాయలు ఇవ్వాలని, 2) వారానికి ఒకసారి మస్టర్, ప్లే సిప్పులను ఇవ్వాలని,3) పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని,4) వారానికి ఒకసారి వేతనాలు చెల్లించాలని,5) ప్రభుత్వం ప్రమాద భీమా 10 లక్షలు అవకాశం కల్పించాలని, ప్రమాద సేవతో చనిపోయిన కుటుంబాలకు 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని,6) జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రెండు వందల 50 రోజులు పని కల్పించాలని, రోజుకు 700 రూపాయలు వేతనం ఇవ్వాలని,7) పని ప్రదేశంలో ఓఆర్ఎస్, మెడికల్ కిట్లు, మంచినీళ్లు,టెంటు సౌకర్యం,వైద్య సౌకర్యం సదుపాయాలు కల్పించాలని, గడ్డ పలుగులు,పారలు, బొచ్చెలు (తట్టలు) ప్రభుత్వమే అందరికీ ఇవ్వాలని, 8) ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న మేట్లను వాళ్ళ అందరిని ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించాలని, ఈఎస్ఐ,పిఆర్సి ని అమలు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సస్పెండ్ చేసిన ఎఫ్ ఏ లను మళ్లి విధుల్లోకి తీసుకోవడానికి ఏపీఓ,టిఏలు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సస్పెండ్ చేసిన ఎఫ్ఏ లను తక్షణమే తొలగించి ఉపాధి హామీ పనిని కాపాడవలసిన బాధ్యత ఎంపీడీవో, ఏపీవో ల మీద ఉందని వారన్నారు. దొంగ చేతికి తాళాలు అప్ప చెప్పే విధంగా ఏపీవోలు వ్యవహరిస్తున్నారని వారు దుయ్యబట్టారు. గడ్కోలు గ్రామంలో సస్పెండ్ చేయబడిన లింగంపల్లి స్వామి పైన వీరికి ఎందుకు అంత మక్కువ అని వారు ప్రశ్నించారు. గడ్కోలు గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ అయినా లింగంపల్లి స్వామిని నాలుగు సార్లు సస్పెండ్ చేసిన, పై అధికారులు అతనిపై సస్పెన్షన్ వేటు వేసిన, మండల అధికారులు ఎందుకు ఆయన పైన మక్కువ చూపుతున్నారు అని ఉపాధి హామీ కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంపీడీవో నిర్లక్షమా లేదా ఏపీవో నిర్లక్ష్యమా అర్థం కాని పరిస్థితిలో ఉపాధి హామీ కూలీలు ఉన్నారు అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు, ఐ ఎఫ్ టి యు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మోడీ మళ్ళీ గెలిస్తే ప్రజలు ప్రజాస్వామికవాదులు జైళ్లపాలే

– పార్లమెంటు ఎన్నికలలో ప్రమాదకర ఫాసిస్ట్ బీజేపీని ఓడిద్దాం

– సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి ప్రభాకర్ పిలుపు

సిరికొండ, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) మత రాజకీయలను తన ఎజెండాగా ఎంచుకున్న మోడీ మళ్ళీ గెలిస్తే ప్రజలు, ప్రజాస్వామికవాదులు జైళ్లపాలేసని, జైళ్ళే వీళ్ళనివాసలు అయ్యేప్రమాదం వస్తుంది అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు వి. ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. సిరికొండ మండల కేంద్రంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ సిరికొండ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం "ప్రజావ్యతిరేఖ, ఫాశిస్టు బిజెపిని ఓడించండి" అన్న అంశంపై రాజకీయ పార్టీల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హజరైన అయన మాట్లాడుతు.. బడా కార్పొరేట్ వర్గాలు అదాని, అంబానీలకు అనుకూలంగా భారతదేశాన్ని, ప్రజలను మధ్యయుగాలలోకి తీసుకుపోవ డానికి మూఢనమ్మకాలను, మనువాద చాందస భావాలను నూరిపోస్తూన్నారని, భారత రాజ్యాంగాన్ని మార్చి వేయటానికి కుట్రలు జరుగుతున్నాయని, మతోన్మాద ప్రమాదం నుండి లౌకిక, ప్రజాస్వామిక విలువలను కాపాడుకొనుటకు 18వ పార్లమెంటు ఎన్నికలలో బిజెపి, ఆర్ఎస్ఎస్ దాని మిత్రపక్షాలను ఓడించాలని అయన పిలుపునుఇచ్చారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ మాట్లాడుతు.... భారతదేశము వందల వేల సంవత్సరాల నుండి అన్ని మతాలకు నిలయమైనదని, అంటరాని వారు ముస్లింలలో, క్రిస్టియన్లలో చేరారని, నేడు బిజెపి, ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార శక్తులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, చరిత్రకారులు, లౌకికవాదులకు వ్యతిరేకమైన చర్యలను చేపట్టి విధ్వంస రచనకు పూనుకున్నదని ఆయన విమర్శించారు. మైనార్టీలకు పౌరసత్వం లేదంటున్నారని అన్నారు. కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షులు బాకారం రవి మాట్లాడుతు.... ఎన్నికలోస్తేనే మోడీకి రాముడు,కృష్ణుడు అంటు నీచరాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఇక్కడ అరవింద్ మోడీపై ఆధారపడితె అక్కడ మోడీ రాముడిపై ఆధారపడుతున్నాడు అన్నారు. మణిపూర్ లో మైనార్టీలను ఊచకోత కోశారని, వారసత్వాన్ని నిరూపించుకోవాలని లేనియెడల, కాన్సన్ట్రేషన్ క్యాంపులలో బంధించడానికి అస్సాంలో జైళ్ల ను కట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతమే ఫాసిస్టు సిద్ధాంతమని, మెజారిటీ మైనార్టీలుగా ప్రజలను విభజిస్తూ, కుల వ్యవస్థను పోషిస్తూన్నారనీ అన్నారు. ఈ సమావేశంలో సిరికొండ పిఏసీఎస్ ఛైర్మెన్ చెల్లెం. గంగాధర్,రావుట్ల సొసైటీ డైరెక్టర్ బి. బాబన్న, కాంగ్రెస్ నాయకులు దెగం. సాయన్న, చందర్, బంగ్లా. నర్సారెడ్డి, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఈ. రమేష్, కెవిపిఎస్ అధ్యక్షులు మాల్యాల. సుమన్, నర్సింగ్ లు ప్రసంగించారు. సిపిఐఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కమిటీ సభ్యులు ఆర్. దామోదర్, ఎం. లింబాద్రి,జీ. సాయిరెడ్డి, బి. కిషోర్, మండల నాయకులు ఎండీ. అనీష్, జి. బాల్ రెడ్డి, జి. ఎర్రన్న ఎస్. కిషోర్, బి. సర్పంచ్ సాయిలు, కె. రామన్న తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీలతో ముచ్చటించిన దర్పల్లి జెడ్పీటీసీ

సిరికొండ, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) మండలంలోని తుంపల్లి,వర్జిన్ తాండ గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న సుమారు 3వందల మంది ఉపాధిహామీ కూలీలను గురువారం దర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్ మోహన్ పని ప్రదేశంలో కలిసి ముచ్చటించారు.కేంద్రం అన్నివసతులు కల్పిస్తుందని, పని ప్రదేశంలో టెంట్ తప్పకుండా ఉండాలని అన్నారు.అనంతరం తాటిపల్లి మాజీ ఉప సర్పంచ్ కొక్కెర లక్ష్మణ్ అనారోగ్యంతో మరణించడంతో ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబానికి ప్రఘూడ సానుభూతి తెలియజేశారు.అనంతరం పోతునూర్ జీవన్ నాయక్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భర్త రాజేందర్, మండల తెరాస అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ సొసైటీ చెర్మెన్ మైలారం గంగారెడ్డి, ఆకుల తిరుమల్, మాజీ సర్పంచ్ నర్సయ్య,అజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి చిన్నారులను బడిలో చేరిక

రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 25 : గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులకు మంచి విద్య బోధనను అందించేందుకై చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అవగాహన కల్పిస్తూ వారిని ఉన్నత విద్యకు అభ్యసించేందుకై అంగన్వాడీలో చేర్పించిన చిన్నారులను ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న విద్యార్థులను ప్రైమరీ పాఠశాలలోకి చేరిక చేసినట్లు అంగన్వాడి కార్యకర్తలు తెలిపారు. గురువారం రెంజల్ మండల కేంద్రంలోని 4 అంగన్వాడి కేంద్రాల పరిధిలో గల విద్యార్థులను గ్రామంలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో చేర్పించినట్లు వారు తెలిపారు. విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వ పాఠశాల మౌలిక వసతులతో ఏర్పాటు ఉండడంతో వారికి విద్యాబోధన అందించాలని లక్ష్యంతో ప్రైమరీ పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రావు, అంగన్వాడి కార్యకర్తలు సురేఖ, సుజాత, రజిత ,రాజ్యలక్ష్మి, విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులున్నారు.

మలేరియా దినోత్సవం పై అవగాహన ర్యాలీ

రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 25 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి గాంధీ చౌక్ వరకు ప్రధాన వీధుల గుండా ప్రపంచ మలేరియా దినోత్సవం లో భాగంగా ర్యాలీని నిర్వహించినట్లు వైద్య అధికారిని ప్రమోదిత తెలిపారు. గురువారం మండల కేంద్రంలో దోమకాటు నుండి రక్షించుకోండి దోమతెరలు వాడాలి. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది. దోమల నివారణ కొరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి, గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి, దోమ తెరలు వాడాలన్నారు. జ్వరం వస్తే వెంటనే ఆరోగ్య కేంద్రానికి వచ్చి రక్తా పరీక్షలు చేయించుకోవాలి, మందులు వాడాలి అన్నారు.అనాఫిలిస్ దోమ ద్వారా మలేరియా జ్వరం వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి కారిపే రవీందర్, రాణి, సూపర్వైజర్ మాలంబి, ఉజ్మ, ఇమ్రాన్, లక్ష్మీనారాయణ, అరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్పుల అందజేత

రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 25 : రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటర్ స్లిప్పులను అందజేస్తున్నట్లు తాహసిల్దార్ ఎంఏ ఖాలిం తెలిపారు. గురువారం రెంజల్ మండలంలోని కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో అంగన్ కార్డ్ వాడి కార్యకర్తలు, బూత్ స్థాయి కార్యకర్తలతో కలిసి ఓటర్ స్లిప్పులను అందజేసినట్లు తాసిల్దార్ పేర్కొన్నారు. మే 13న నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకునేందుకై ఓటర్స్ స్లిప్పులను అందించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మేగా వైద్య శిభిరం

రుద్రూర్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి): లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ ఆధ్వర్యంలో విలేజ్ డెవలప్మెంట్ కమిటీ బొప్పాపూర్ వారి సహకారంతో రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో గురువారం రోజు గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 252 మంది రోగులను పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మ్యామోగ్రాం పరీక్షలు 51, ప్యాప్స్మియర్ 30 పరీక్షలు, ఎక్స్రే 42 మందికి బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో విలేజ్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు పట్ల సురేష్, సభ్యులు కుర్మాజీ సాయిలు, గ్రామ కమిటీ సహకారంతో ఈ యొక్క ఉచిత క్యాంప్ ని నిర్వహించారు. ఈయొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పిటిసి నారోజి గంగారాం, లయన్స్ జిల్లా గవర్నర్ లయన్ వేమూరి లక్ష్మీ, గ్రామ సభ్యులు నందిగామ కృష్ణ, నారోజి లచయ్య, బుర్కా హన్మాండ్లు, కుర్మాజీ గంగారాం, సంతోష్ పటేల్, గ్రేస్ కాన్సర్ ఫౌండేషన్ నుండి డాక్టర్ రవీంద్ర నాథ్ సూరి, క్యాంప్ కో ఆర్డినేటర్ వెంకట సాయి, సుబ్బారావు, విమల్, సురేష్, మైకేల్, రాకేష్, కల్యాణి, నసీమ, రేవతి, నడికుడి రాజు క్లబ్ అధ్యక్షులు లయన్ శ్యామ్ సుందర్ పహడే, కోశాధికారి లయన్ కేవీ మోహన్, సభ్యులు డాక్టర్ శంకర్, రోగులు తదితరులు పాల్గొన్నారు.

నేడు సౌత్ క్యాంపస్‌లో మహనీయుల జయంతి ఉత్సవాలు

క్యాంపస్ ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్

కామారెడ్డి జిల్లా దోమకొండ , 25 ఏప్రిల్(ప్రజా జ్యోతి) . బిక్నూర్ మండలంలోని బిటిఎస్ చౌరస్తా సమీపంలోగల సౌత్ క్యాంపస్ యూనివర్సిటీలో ఈనెల 25వ తేదీన ఉదయం10 గం. లకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , మహావీర్ లాంటి మహనీయుల జయంతి ఉత్సవాలు జరపనున్నట్లు క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ గౌడ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా క్యాంపస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహావీర్ లాంటి మహనీయులు ఏప్రిల్ నెలలో జన్మించారు . కావున ప్రతీ యేటా మాదిరి మహనీయుల జయంతి ఉత్సవాలు జరపనున్నట్లు తెలిపారు. జయంతి ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ అడప సత్యనారాయణ హాజరుకానున్నట్లు తెలిపారు. కావున అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

తరుగు పేరిట కొత్త మోసం

- ఐకేపీ సెంటర్ లో క్వింటాల్ కు అదనంగా 2.400 గ్రాముల తూకం
- రైస్ మిల్లు లో లారీకి 5 క్వింటాళ్ల తరుగు
- లబోదిబోమంటున్న రైతులు
- ఐకేపీ, రైస్ మిల్లు యజమానులను ప్రశ్నించిన అన్నదాతలు
- దిగొచ్చిన రైస్ మిల్ యాజమాన్యం
- తరుగు కట్ చేయమని హామీ
- తరుగు మోసం పై విచారణ చేపడుతా : జిల్లా సివిల్ సప్లయ్ అధికారి హరీశ్

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి: ధాన్యం కొనుగోలు సెంటర్ల నిర్వాహకులు, రైస్ మిల్లర్ల యజమానులు కుమ్మక్కై రైతులను నిండా ముంచుతున్నారు. రైతుల కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని, ఇందులో అమ్మి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, దళారులను నమ్మవద్దంటూ గొప్పలు చెప్పిన ప్రభుత్వం ఆచరణలో పెట్టింది శూన్యం. అటు ప్రభుత్వం... ఇటు అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా ధాన్యం కొనుగోలు సెంటర్ల ఐకేపీ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వారు చెప్పిందే వేదం అన్నట్టుగా తయారైంది. ఓ వైపు కొనుగోలు కేంద్రం లో తూకం పేరిట ఒక మోసమైతే.. రైస్ మిల్లులో తరుగు పేరిట మరో మోసానికి పాల్పడుతూ రైతులను నట్టేట ముంచుతున్నారు. ఈ సంఘటన తాజాగా సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి లో చోటు చేసుకుంది. ఈ విషయం పై రైతులు ఐకేపీ నిర్వహకులను ప్రశ్నిస్తే తమకేమీ తెలియదు... రైస్ మిల్లు వాళ్ళను అడగండి అంటూ నిర్లక్ష్యపు సమాధానమిచ్చారు. రైస్ మిల్లు వాళ్ళను అడిగితే ఐకేపీ వాళ్ల నే అడగండి అంటూ సమాధానమిస్తున్నారు. దీంతో ఏమి చేయాలో తెలియక రైతులు తలలు పట్టుకుంటున్నారు. ఇరువురు కుమ్మకై తమని మోసగిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తరుగు పేరిట మోసం....

సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి కొనుగోలు కేంద్రం లో తరుగు పేరిట సరికొత్త మోసానికి పాల్పడుతున్నారు. రైతులు తెచ్చిన ధాన్యంలో తేమశాతం, పొల్లు పేరుకుపోయిందంటూ కొన్ని కేంద్రాల్లో 40 కిలోల బ్యాగులో 41.200 కిలోల తూకం వేస్తున్నారు. నిజానికి ఒక కిలో మాత్రమే తరుగు తీయాలి కానీ. నిబంధనలు అతిక్రమించి మరో 200 గ్రాములు అధికంగా తీసుకుంటున్నారు. అంటే దాదాపు ఒక రైతు ఎకరాకు 15 క్వింటాళ్ల ధాన్యం పండిస్తారు అనుకుంటే... అతని వద్ద ఐకేపీ సెంటర్ లో తరిగు పేరిట సుమారు అర్ధ క్వింటాల్ తరుగు తీస్తున్నారు. ఇంతటితో ఆగకుండా లారీ ఎక్కించి రైస్ మిల్ కు పంపిన తర్వాతా వారు మరో కొత్త మోసానికి పాల్పడుతున్నారు. లారీలో 154 క్వింటాల్ 80 కిలోల తూకం వెయ్యగా అందులో 5 క్వింటాల్ కట్ చేస్తామంటూ మిల్లు యజమానులు తెలిపారు. తూకం లో తరుగు కట్ చేశారు కదా అని ప్రశ్నిస్తే మిల్లు యాజమాన్యం తో మాట్లాడుకొండి అని చెబుతున్నారు. దీంతో రైతులు రెండు లారీల ధాన్యం తో వెంకట్రామ ఇండస్ట్రీస్ మిల్లుకి వెళ్లి వారిని నిలదీశారు. అంతే గా కుండా మీడియా కు సమాచారం అందించారు. రైతుల సమాచారం తో కొంతమంది విలేకరులు రైస్ మిల్లు వారిని ఇదేంటని ప్రశ్నించగా... సమాధానం చెప్పడంలో తటపటాయించారు. అంతేగాకుండా లారీకి 5 క్వింటాల్ తరుగు కట్ చేయమని రైతులకు హామీనిచ్చారు. వ్యాపారులు, అధికారులు, నేతలు కుమ్మక్కై రైతుల రెక్కల కష్టాన్ని దోచుకుంటున్నారని పలువురు రైతులు వాపోతున్నారు. మరోవైపు అకాల వర్షాలతో పంటంతా నీళ్లపాలవుతున్నా కనికరించకుండా అన్యాయం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మిల్లర్లు సిండికేట్గా మారి దందాను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి అధికార యంత్రాంగం తో పాటు ప్రజాప్రతినిధులు కూడా సహకరిస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై సమగ్ర విచారణ జరిపి రైతులను మోసగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు.

తరుగు మీద తరుగు:బర్రె దుర్గయ్య, రైతు, మందపల్లి

కొనుగోలు కేంద్రంలో ఒక సంచికి ఒక కిలో 200 గ్రాములు తరుగు తీసి తూకం వేసి లారీలోకి ఎక్కించారు. తర్వాత ఐకేపీ సెంటర్ వాళ్ళు మళ్లీ తరుగు కట్ చేస్తామనడంతో మేము ఒప్పుకోలేదు. అయితే రైస్ మిల్లులో మీరే మాట్లాడుకోండి అని ఐకెపి సెంటర్ వారు చేతులెత్తేశారు. దీంతో రైతులమంతా మిల్లు వద్దకు వచ్చి అడగగా. పెద్దకాంట తూకానికి ఐకెపి తూకానికి తేడా వచ్చింది కచ్చితంగా ఐదు క్వింటాళ్లు కట్ చేస్తాం మీ దక్కున్న చోట చెప్పుకోండన్నారు. వెంటనే మేము విలేకరులకు సమాచారం ఇచ్చాము. వారు వచ్చి అడగగా తరుగు లేకుండా పట్టి రాసి ఇచ్చారు.

రైతుల పొట్ట కొట్టొద్దు: దేవిరెడ్డి దుర్గారెడ్డి, రైతు, మందపల్లి

ఐకేపీ సెంటర్, రైస్ మిల్లు వారు కుమ్మక్కై తమ పొట్ట కొడుతున్నారు. ఇప్పటికే నీళ్లు లేక, ధాన్యం అమ్మే సమయంలో వర్షాల వల్ల పంట నష్టపోయాం.అసలే పంట దిగుబడి తగ్గిందంటే ఐకేపీ సెంటర్ వారు తరుగు తీస్తామంతున్నారు. వాళ్ళు అట్ల అనగానే అంతా కలిసి వెంకట్రామ ఇండస్ట్రీస్ మిల్లుకు వచ్చి విలేకరులకు సమాచారం ఇచ్చాము.వారు వచ్చి అడగగానే తరుగు లేకుండా పట్టి రాసి ఇచ్చారు. అంతటా ఇలాగే జరుగుతుంది. ఐకెపి వాళ్లు మిల్లు వాళ్ళు ఒకటి కావడంతోనే ఇదంతా జరుగుతుందని అనుమానం మాకు ఉంది. ఇకనైనా ప్రభుత్వ అధికారులు పట్టించుకోని రైతులను నష్టపోకుండా చూడాలి.

విచారణ చేపడుతాం:హరీశ్, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి

ప్రతి సంచి లో 40 కిలోల తుకానికి ఒక కిలో మాత్రమే అంటే 41 కిలోలు తూకం వేస్తారు. అంతకు మించి వేయద్దు. ఒకే సారి తరుగు తూకం ఉంటుంది. కొనుగోలు కేంద్రంలో, లారీ మిల్లు వెళ్ళాక రెండు సార్లు తీసినట్టు తెలిస్తే విచారణ చేసి చర్యలు తీసుకుంటాం. మందపల్లి లో జరిగిన సంఘటనపై విచారణ చేపట్టి అట్టి రైస్ మిల్ కు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటాం. ఇంకో సారి అలా జరిగితే ఆ రైస్ మిల్ ను బ్లాక్ లిస్టు లో పెడతాం.

కాంగ్రెస్ లోకి కొనసాగుతున్న చేరికలపర్వం

జగదేవపూర్, ఏప్రిల్25(ప్రజాజ్యోతి): సిద్దిపేట జిల్లా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి బిజెపి శ్రేణులు కాంగ్రెస్ పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు నర స్వామి, హేమ సురేష్, కిషన్, శ్రీనివాస్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన నర్సారెడ్డి వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని టిఆర్ఎస్ బిజెపి పార్టీని నమ్మేస్థితిలో ప్రజలు లేరని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చి ప్రభుత్వమని రాబోయే ఎంపీ ఎన్నికల్లో మెదక్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నీలం మధు ముదిరాజ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో, జగదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కేశిరెడ్డి రవీందర్ రెడ్డి, ఫాక్స్ మాజీ చైర్మన్, నరేందర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు, రాగుల రాజు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి మాజీ సర్పంచ్ కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అజీస్ తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి పుస్తే మట్టెలు అందజేత

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి: సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని ఇమాంబాద్ కు చెందిన బుంగ ఇందిరా కీర్తిశేషులు శ్రీనివాస్ తొంట రాజవ్వ - కనకయ్య పుత్రిక మానుష వివాహం కు కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు ఆదేశానుసారం పుస్తె మట్టెలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎజాస్ పటేల్, ఎస్. ఎన్ సత్యం గౌడ్, సురేందర్ గౌడ్, మహేష్ గౌడ్, వేదాస్ వెంకట్, సంతు, రాజు కెవిఆర్ సేన సభ్యులు పాల్గొన్నారు.

నాయబ్ తహసీల్దార్,ధరణి కంప్యూటర్ ఆపరేటర్లపై చర్యలు తీసుకోవాలి

*** ఖేడ్ ఆర్డీఓకు వినతిపత్రం అందజేసిన చిరంజీవి**

నిజాం పేట్ ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా నిజాం పేట్ మండల నాయబ్ తహసీల్దార్ మహేష్,ధరణి కంప్యూటర్ ఆపరేటర్లపై చర్యలు తీసుకోవాలని గురువారం సీపీఐ నారాయణఖేడ్ ఏరియా కన్వీనర్ ఆర్డీఓ అశోక్ చక్రవర్తికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ..ఒరిజినల్ పట్టా పాసుపుస్తకం లేకున్నా డబ్బులకు కక్కుర్తిపడి 13(బి) విధానంలో భూమిని రిజిస్ట్రేషన్ చేసిన వారిపై కేసు నమోదు చేసి బాధితురాలి భూమిని తిరిగి అప్పగించాలి అన్నారు.భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరుగకూడదంటే సదరు అధికారి, సిబ్బందిని విధుల నుండి తొలగించాలని, లేనియెడల కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చిరంజీవి, అశోక్,ప్రేమ్ తదితరులు ఉన్నారు.

మెదక్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం

-మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపిస్తాం

-బీఆర్ఎస్ వడ్డేపల్లి గ్రామ అధ్యక్షులు అయ్యగల్ల రవి.

రాయపోల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి: మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని బీఆర్ఎస్ వడ్డేపల్లి గ్రామ అధ్యక్షులు అయ్యగల్ల రవి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి గెలుపొందడం ఖాయమని, ఆయనకు ఉమ్మడి మెదక్ జిల్లాతో 20 సంవత్సరాల అనుబంధం ఉందని ఉమ్మడి మెదక్ జిల్లా పిడి, జాయింట్ కలెక్టర్ సిద్దిపేట జిల్లా కలెక్టర్ గా పనిచేయడం వల్ల ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలతో సత్సంబంధాలు పరిచయాలు ఉన్నాయన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా లో వెంకటరామిరెడ్డి వివిధ హోదాలో పనిచేసి ప్రజలకు సేవ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేస్తుందన్నారు. వంద రోజులలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఏ ఒక్క గ్యారంటీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. డిసెంబర్ 9 న అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇప్పటి వరకు ఊసే లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టి తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ రక్షకుడని ప్రజలు నమ్ముతున్నరని, బస్ యాత్ర చేపట్టిన కేసీఆర్ కు బ్రహ్మరథం పడుతున్నారని వారి సమస్యలను మొరపెట్టుకుంటున్నారన్నారు. అలాగే గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏం లేదన్నారు. అంగు ఆర్భాటాలు ప్రచారాలు తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. విదేశీ బ్యాంకులలో ఉన్న నల్లధనం వెనక్కి తీసుకువచ్చి ప్రజలకు ఒక్కొక్కరికి 15 వేలు జమ చేస్తామన్నారు. దళితులు, ముస్లింల మీద దాడులు చేస్తూ మత రాజకీయం చేస్తున్న బిజెపికి చరమగీతం పాడాలన్నారు. 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని అమలు చేయాలని చూస్తున్నారని అలాంటి బీజేపీ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

ఓటర్ స్లిప్పులు ప్రతి ఒక్కరికి అందించాలి

*** హత్నూర మండల తాసిల్దార్ పర్వీన్ షేక్**

జహీరాబాద్, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతిన్యూస్) ప్రతి గ్రామంలో ప్రతి ఇంటింటికి ఓటర్లందరికి ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయాలని నిర్లక్ష్యం వహిస్తే బి ఎల్ ఓ లపై చర్యలు తప్పవని తాసిల్దార్ పర్వీన్ షేక్ అన్నారు. స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ హత్నూర రైతు వేదికలో బి ఎల్ ఓ లు వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ఎన్నికల నిర్వహణపై ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంలో ఆమె మాట్లాడుతూ హత్నూర మండలంలో 42 వేల ఓట్లు ఉన్నాయని ఆమె సూచించారు ప్రతి పోలింగ్ కేంద్రంలో ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టి తీసుకెళ్లాలని ఆమె సూచించారు ఈ సమా వేశంలో స్థానిక ఎంపీడీవో శంకర్ అధికారులు లలిత గోవ ర్ధన్ ఆర్ఐ శ్రీనివాస్ సర్వేర్ శ్రీనివాస్ బీఎల్వోలు వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వికాసిత్ భారత్ నిర్మాణమే ప్రధానమంత్రి లక్ష్యం

-బిజెపి ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు నామసాని స్వామి.

రాయపోల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి: వికాసిత్ భారత నిర్మాణమే లక్ష్యంగా దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి ప్రధానమంత్రి నరేంద్ర మోడీతోనే సాధ్యమవుతుందని బిజెపి ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు నామసాని స్వామి అన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచంలో అగ్ర దేశాల సరసన ఆర్థిక శక్తిగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.వికసిత్ భారత నిర్మాణానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్యారంటీలతో ముందుకు వెళుతున్నారు. దేశంలో ఉగ్రవాదం, దేశ రక్షణ, అంతర్గత భద్రతకు బిజెపి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిస్తుందన్నారు. దేశంలో పేద ప్రజలకు అన్నం పెట్టడానికి కరోనా నాటి నుంచి ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం ద్వారా పేద ప్రజల సొంతింటి కల నేరవేర్చడానికి మూడు కోట్ల ఇండ్లు నిర్మించిన్నట్లు పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో నిస్పక్షపాతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాధవనేని రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి బహుమతిగా ఇస్తామన్నారు. ముచ్చటగా మూడోసారి దేశంలో నరేంద్ర మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం ఖాయమన్నారు. దీనికోసం బిజెపి కార్యకర్తలు అందరూ ప్రతి ఒక్కరు సైనికుడిలా పని చేయాలని పిలునిచ్చారు.

కాంగ్రెసోడికి అహంకారం నెత్తికెక్కింది

*** మెదక్ రోడ్ షోలో సీఎం రేవంత్ సవాల్కు మాజీ మంత్రి హరీష్ ప్రతి సవాల్**

- బట్టెబాజ్ మాటలు మానుకోగాలిలో మాట్లాడుతున్నవు
- సోయి రావాలంటే వెంకట్రాం రెడ్డిని గెలిపించాలి
- దమ్ముంటే రాజీనామా చేయు ఘన్ పార్క్ వస్తా

ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి : ఆగస్టు 15 లోపు రుణ మాఫి, ఆరు గ్యారంటీ లు అమలు చేయడం నిజమైతే రాజీనామా పత్రాలను తీసుకోని ఘన్ పార్క్ అమర వీరుల స్థూపం వద్ద కు రా అంటూ మెదక్ రోడ్ షోలో సీఎం రేవంత్ రెడ్డి సవాల్ కు మాజీ మంత్రి హరీష్ రావు ప్రతి సవాల్ విసిరారు.గురువారం నాడు బి మంత్రి హరీష్ రావు,కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సి యాదవ రెడ్డి, వంటేరు ప్రతాప్ రెడ్డి లతో కలిసి బి ఆర్ ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి నాల్గవ సెట్ నామినేషన్ ను జిల్లా రిటర్నింగ్ అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ కు అందజేశారు. అనంతరం ద్యాన్ చంద్ విగ్రహం నుండి భారీ ర్యాలీ తో రాందాస్ చౌరస్తా కు చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ మెదక్ జిల్లా గులాబీ జెండాకు అడ్డ గత 25 ఏళ్ల నుండి బి ఆర్ ఎస్ పార్టీయే విజయం సాధిస్తూ వస్తుంది రేపు కూడా మన అభ్యర్థి వెంకట్రాంరెడ్డి ని గెలిపించి బి ఆర్ ఎస్ హ్యాట్రిక్ కొట్టబోతున్నామని హరీష్ రావు దీమా వ్యక్తం చేశారు. ఈ ముఖ్యమంత్రి కీ నా ఎత్తు గురించి ద్యాస ఉంది కానీ 208 మంది రైతులు, 33 మంది ఆటో కార్మికులు ఆత్మ హత్య చేసుకుంటే ఢిల్లీ కీ తిరగడం తప్ప వారిని పరామర్శించే ధ్యాసే లేదని విమర్శించారు. పేగులు మేడలో వేసుకుంటా అని సీఎం స్థాయిని తగ్గించుకొని మాట్లాడుతున్నావు ఆ కుర్చీ కీ విలువ తియొద్దని హితవు పలికారు.బీజేపీ రఘునందన్ రావు మాటలు నమ్మడమంటే నీళ్లు లేని బావిలో దూకడమేనని ఏద్దేవా చేశారు. దుబ్బాక ఎన్నికలలో అలాగే మాట్లాడితే అక్కడి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని మండిపడ్డారు.14 సంవత్సరాలు ఉద్యమం చేసి రాష్ట్రం సాధించుకొని ప్రజల సౌలభ్యం కోసం కేసీఆర్ జిల్లా లు ఏర్పాటు చేస్తే వాటిని తగ్గిస్తాడట రేవంత్ రెడ్డి ఇలాంటి వారికీ ఈ ఎన్నికల్లో అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి ని గెలిపించి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఒకాయన 6 వ తరగతి, మరొకాయనా బ్లాక్ మెయిల్ అభ్యర్థులు బి ఆర్ ఎస్ నుండి మంచి ఉన్నత చదువులు చదివి జిల్లా కలెక్టర్ గా ప్రజలకు సేవలందించిన వ్యక్తి వెంకట్ రాంరెడ్డి అని హరీష్ రావు వివరించారు. జిల్లా లో టిఆర్ఎస్ గెలుపు ఆరు గ్యారంటీలకు మలుపు అని పిలుపునిచ్చారు. ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు అందిస్తానంటూ అలాగే నిరుపేద బిడ్డల పెళ్లిళ్ల కోసం ఫంక్షన్ హాల్ నిర్మించి తన శాయ శక్తుల సహకరిస్తారని అంటున్న విషయాన్నీ కార్యకర్తల ప్రజల దగ్గరికి వెళ్లి వారి మోసాలతో పాటు వీటిని వివరించాలని విజ్ఞప్తి చేశారు.

మళ్లి సీఎం గా కేసీఆర్ ను చూస్తాం: మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

మెదక్ గడ్డపై టిఆర్ఎస్ జండా ఎగరాలి:ఎమ్మెల్యే సునీతారెడ్డి

మోసపూరిత హామీల ద్వారా గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే సునీత రెడ్డి ప్రజలను కోరారు. కెసిఆర్ హయంలో ఒక్క ఎకరా కూడా ఎండని వ్యవసాయ పంటలు ఇప్పుడు 20 లక్షల ఎకరాలకు సాగునీరు లేక రైతాంగం ఇబ్బందులకు గురవుతుందన్నారు. కాంగ్రెస్ వస్తే మార్పు వస్తుందన్న విద్యుత్తు సరఫరా లో మార్పు తప్ప ఎలాంటి మార్పు జరగలేదని విమర్శించారు. మంజీరా హెల్తీ వాగులపై చెక్ డ్యాములు నిర్మించి వ్యవసాయ రంగానికి కేసీఆర్ నిరంధించరని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ గా సేవలందించిన వెంకట్రాంరెడ్డిని కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులను ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సేవ చేసే భాగ్యం కల్పించండి:అభ్యర్థి వెంకట్రాంరెడ్డి

అధినేత కెసిఆర్ దీవెనలతో ప్రజల ముందుకు వచ్చాను. జిల్లా కలెక్టర్గా సేవలందించి బి.ఆర్.ఎస్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన కేటీఆర్ హరీష్ రావు లకు రుణపడి ఉంటానని అభ్యర్థి వెంకట్రాంరెడ్డి తెలిపారు.ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండి సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాప్రతినిదిగా అవకాశం దక్కిన తనను గెలిపించాలని కోరారు. 11 సంవత్సరాలు ఉమ్మడి జిల్లాలో సేవలందించిన తనకు ఈ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు. 100 కోట్లతో ట్రస్టుకు ఏర్పాటు చేసి యువతకు పెద్దన్నలా ఉండి సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, నర్సాపూర్, సంగారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే లు సునీత రెడ్డి , చింత ప్రభాకర్, ప్రతాప్ రెడ్డి, జెడ్పి చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, మాజీ లైబ్రరీ చైర్మన్ చంద్ర గౌడ్, సింగాయపల్లి గోపి, కంటారెడ్డి తిరుపతిరెడ్డి, దేవేందర్ రెడ్డి, లావణ్య రెడ్డి, లింగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

వెంకట్రాంరెడ్డి నామినేషన్ తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 25. మెదక్ పార్లమెంటు బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి నామినేషన్ కు మద్దతుగా గు రువారం కౌడిపల్లి మండల అధ్యక్షుడు సారా రామ ఆధ్వర్యంలో మండల నాయకులు కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు.ముందుగా కౌడిపల్లి గ్రామ శివారులో పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీతో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మిరెడ్డి ఘనంగా స్వాగతం పలికి పార్టీ నినాదాలు చేస్తూ భారీ బైక్ ర్యాలీతో మెదక్ తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్ మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ సినియర్ నాయకులు చిలుముల దుర్గారెడ్డి, మహిపాల్ రెడ్డి ,అమర్ సింగ్ రాథోడ్, సత్యనారాయణ రెడ్డి, రుద్రప్ప మనోహర్ రెడ్డి, పోల నవీన్ కుమార్ , కిశోర్ గౌడ్, వీరారెడ్డి, గౌరెడ్డి, మాజీ సర్పంచులు లాక్యానాయక్ సత్తయ్య, శివ రాములు,దూద్యా నాయక్ ,వెంకన్న తాటి నర్సింలు,,శ్రీనివాస్,బెస్త అనిల్ కుమార్,యువ సేన సభ్యులు సందీప్ కుమార్,రాజశేఖర్, కళ్యాణ్, భారీగా నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.

మంచినీటి సమస్యను పరిష్కరించిన పురపాలక చైర్మన్ ముకుంద అశోక్

పరిగి, ఏప్రిల్ 25 : (ప్రజా జ్యోతి)
పరిగి పురపాలక సంఘ పరిధిలోగల 10వ వార్డ్ శ్రీనివాస నగర్ కాలనీలో మంచినీటి సమస్య తలెత్తడంతో పురపాలక చైర్మన్ ముకుంద అశోక్

కుమార్, కమిషనర్ వెంకటయ్య గురువారం కాలనీలో దగ్గరరుండి మరమ్మతుల పనులను చేయించారు.
ఈ సందర్భంగా పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ మాట్లాడుతూ గత 3 రోజులుగా మంచి నీటి పైపు ద్వారా సరఫరాలో ఇబ్బందులు ఏర్పడడంతో తమ దృష్టికి తీసుకురావడంతో దగ్గరుండి మరమ్మతులు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ జేరుపుల శ్రీనివాస్, బొంబాయి నాగేశ్వర్, తంగడపల్లి వెంకటేష్, మునీర్, పురపాలక మేనేజర్ సంపత్ కుమార్, కాలనీవాసులు వాసు పంతులు, నర్సిములు, సురేందర్ రెడ్డి, నితిన్, దోమ వెంకటేష్, పాషా పాల్గొన్నారు.

నిబంధన మేరకు అధికారులు విధులు నిర్వహించాలి

ఎంపీ ఎన్నికల వ్యయ పరిశీలకుడు రాజీవ్ చబ్రా

వికారాబాద్ ప్రతినిధి,ఎప్రిల్25(ప్రజా జ్యోతి):
నిబంధనల మేరకు అధికారులు విధులు నిర్వహించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజీవ్ చబ్రా తెలిపారు. గురువారం వికారాబాద్ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేవెళ్ల పార్లమెంటరీ ఎన్నికలకు

సంబంధించి వికారాబాద్ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పార్లమెంటరీ ఎన్నికల సంబంధించి ఎప్పటికప్పుడు సమాచారం సేకరించేందుకు వీలుగా చేపట్టిన ఏర్పాట్లను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులందరు సమన్వయంతో పని చేస్తూ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయ పార్టీల, ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల వెచ్చిస్తున్న ఖర్చుల వివరాలు నమోదు చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా వికారాబాద్ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో చేపడుతున్న వివిధ అంశాలపై అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ వ్యయ పరిశీలకులకు వివరించారు. ప్రతిరోజు దిన%ఎ%పత్రికల్లో, వివిధ శాటిలైట్, లోకల్ ఛానల్ , సోషల్ మీడియాలో వస్తున్న ప్రకటనలు, పేయిడ్ న్యూస్ కు సంబంధించినవి క్షుణ్ణంగా పరిశీలించి రికార్డ్ చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. నిబంధనలకు అతీతంగా డబ్బును తరలిస్తున్న ట్లయితే ఎన్నికల సంబంధించినవి కాకుండా వాస్తవికత ఆధారాలను తెలుసుకొని 24 గంటల్లో నగదును సంబంధిత వ్యక్తికి అందజేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఎన్నికల వ్యయ పరిశీలకుల సందర్శనలో జిల్లా పరిషత్ సీఈఓ సుధీర్, మండల తహసీల్దార్ లక్ష్మీనారాయణ, వివిధ ఎన్నికల విభాగాల్లో పని చేసే సిబ్బంది పాల్గొన్నారు.

మేడేను విజయవంతం చేయండి

ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి

138 వ మేడే వాల్ పోస్టర్ ఆవిష్కరణ

చేవెళ్ల ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):
మేడే ను విజయవంతం చేయలని ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి పిలుపునిచ్చారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో గెస్ట్ హౌస్ లో 138వ మే డే ఉత్సవాల వాల్ పోస్టర్లను ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మోడీ పాలనలో కార్మిక వర్గాలపై రైతులపై దాడులు పెరిగాయన్నారు. పోరాడి

సాధించుకున్న 44 రకాల చట్టాలను పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్ వేస్తూ నాలుగు కోడ్ లుగా చేసి కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల కార్మికులు ఉద్యోగ భద్రత ఈఎస్ఐ పిఎఫ్ బోనస్ ఇతరత్రా కార్మికుల సంబంధించిన హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. మోడీ వచ్చిన తర్వాత నిత్యవసర ధరలో పెరిగాయని సామాన్య మధ్యతరగతి ప్రజల యొక్క కొనుగోలు శక్తి రోజుకు తగ్గిపోతుందని నిరుద్యోగం పేదరికం నాలుగు శాతం పెరిగిందని అందుకే రైతులు కర్షకులు కార్మికులు పేద ప్రజలు ఓటుతో మోడీకి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.కె ఎం యు జిల్లా అధ్యక్షుడు అంజయ్య, ఏఐటియుసి మండల ప్రధాన కార్యదర్శి డప్పు శివయ్య, మండల పార్టీ సహాయ కార్యదర్శి ఎం డి మక్బూల్, గీత పని వాళ్ళ సంఘం మండల అధ్యక్షుడు కృష్ణ గౌడ్, ఒగ్గు సత్యనారాయణ, మురళి, లలిత వెంకటమ్మ యాదమ్మ భవన నిర్మాణ రంగ కార్మికులు పాల్గొన్నారు.

మారు మ్రోగుతున్న బిజెపి ప్రభంజనం

ఆకర్షితులవుతున్న యువత... భారీగా చేరికలు

ప్రజాక్షేత్రంలో దూసుకుపోతున్న ఎంపీపీ బాలేశ్వర గుప్తా

యాలాల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి
చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం యాలాల ఎంపీపీ బాలేశ్వర గుప్తా ప్రజాక్షేత్రంలో దూసుకుపోతున్నారు. పార్టీలకతీతంగా తమ ఓటు నరేంద్ర మోడీ

పరిపాలన దక్షతకే వేస్తామని చెప్పడం బిజెపి విజయానికి నాంది అని ప్రజలు చర్చించుకుంటున్నారు. గురువారం ఎంపీపీ బాలేశ్వర గుప్తా మండల పరిధిలోని చెన్నారం, దౌలాపూర్ గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి యువతలో చైతన్యం నింపారు. పార్టీలకతీతంగా బిజెపి కండువా కప్పుకుంటున్నారు. ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనంతరం ఎంపీపీ బాలేశ్వర గుప్తా మాట్లాడుతూ.... అరచేతిని అడ్డుపెట్టి సూర్యున్ని ఏ విధంగా ఆపలేరో... అదేవిధంగా బిజెపి విజయాన్ని ఎవరు ఆపలేరన్నారు. మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి వైపు పయనించడం, ప్రపంచంలోనే తనకంటూ ఒక ప్రత్యేకత సంపాదించుకోవడం గమనించిన ప్రతి ఒక్కరు మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. గతంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్ల నియోజకవర్గం కోసం చేసిన అభివృద్ధి మరెవరు చేయలేదన్నారు. ఇతర పార్టీలు ఎలక్షన్లు వచ్చినప్పుడే కనిపించి తర్వాత కనిపించకుండా పోతారన్నారు. బిజెపి నాయకులు మాత్రం ఆనునిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి అభ్యున్నతికై నిరంతరం పాటుపడుతుంటారన్నారు. ఆ విషయాన్ని గమనించిన ప్రజలు బిజెపి గెలుపుకై మనసా వాచా కర్మణా ముందుకు రావడం సంతోషదాయకమన్నారు. బిజెపి గెలుపు కోసంభూ అనునిత్యం పాటుపడుతూ తనతో పాటు ముందుకు కదులుతున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో యాలాల అధ్యక్షులు యాదగిరి మాజీ సర్పంచ్ శివకుమార్ సుదర్శన్ గౌడ్ ప్రధాన కార్యదర్శి కాశీనాథ్ సీనియర్ నాయకుడు శంకర్ రెడ్డి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

బదిలీపై వెళ్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తికి ఘన సన్మానం

– జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ఇక్కడ సేవలందించడం సంతృప్తికరంగా ఉంది

– ప్రధాన న్యాయమూర్తి కే.సుదర్శన్

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):
వికారాబాద్ జిల్లా నుండి బదిలీ పై వెల్లుతున్న జిల్లా ప్రదాన న్యాయమూర్తి కె సుదర్శన్ కి వికారాబాద్ బార్ అసోసియేషన్

ఆధ్వర్యంలో గురువారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ బార్ అసోషియేషన్ అధ్యక్షుడు అశోక్ కుమార్ మాట్లాడుతు వికారాబాద్ జిల్లాలో జిల్లా కోర్ట్ ఏర్పడటం దానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గా సుదర్శన్ సార్ రావడముతో వికారాబాద్ జిల్లాలో గల నాలుగు నియోజకవర్గలలో గలా కోర్టులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా న్యాయవాదుల అందరిని పెద్దచిన్న బేధము లేకుండా అందరికి సమన్యాయం అందే విదంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గా సేవలందించారని కొనియాడారు. ఇక ముందు కూడా మంచి పేరు తెచ్చుకొని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిం చారు. జిల్లా ప్రదన న్యాయమూర్తి కె సుదర్శన్ మాట్లాడతు.. వికారాబాద్ జిల్లా కోర్ట్ ఏర్పడటం దీనికి నేను జిల్లా ప్రధాన న్యాయమూర్తి గా రావడము అదేవిదంగా సంతోషంగా సంతృప్తికరంగా ఉందని అన్నారు. తను ఎక్కడ పనిచేసినా వారితో కాలిసిపోయి పనిచేయ్యాలను కుంట నిజాయితీ గా నిష్పక్షపాతంగా పనిచెయ్యడమే తనకు ఇష్టమని అన్నారు. ఈ న్యాయవాద వృత్తిలో న్యాయవాది నుండి జిల్లా న్యాయమూర్తి గా ఎదీగానని ఈ వృత్తిలో నాకు తెలుసు అనుకోకుండా ఇంకా నేర్చుకోవాల్సిందే అని అనుకోని ముందుసాగలని ఆయన న్యాయవాదులకు సూచించారు.
ఎక్కడపనిచేసిన బాధ్యతాయుతంగా పనిచేస్తాని తెలిపారు. విడుకోలు సమావేశము ఏర్పాటు చేసిన బార్ అసోసియేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి చంద్రకిశోర్ సీనియర్ న్యాయమూర్తి డి బి శీతల్ ప్రిన్సిపాల్ జూనియర్ న్యాయమూర్తి శ్రీకాంత్ అదనపు జూనియర్ న్యాయమూర్తి శృతి దూత ప్రధాన కార్యదర్శి సీహెచ్ వెంకటేష్, న్యాయవాదులు సంపూర్ణ ఆనంద్ గోవర్ధనరెడ్డి యాదవరెడ్డి కమాల్ రెడ్డి, బస్వరాజు, మొహమ్మద్ రఫీ, శ్రీనివాసరావు శుక్లవర్ధనరెడ్డి, నాగరాజు, బి శంకరయ్య, నారాయణ, బాలయ్య, అనిల్ కుమార్ టి వెంకటేష్, రాజు తదితర వికారాబాద్ బార్ న్యాయవాదులు పాల్గొన్నారు.

మాదిగ విద్యార్థుల సదస్సును జయప్రదం చేయండి

మోడీ ప్రభుత్వం గెలుపు కోసం మాదిగలు కృషి చేయాలి

ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్ మాదిగ

చేవెళ్ల ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):
కేంద్రంలో మోడీ ప్రభుత్వం గెలుపు కోసం మాదిగలు కృషి చేయాలని ఏంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్ మాదిగ అన్నారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఏప్రిల్ 27న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల మాదిగ విద్యార్థుల సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ రిజర్వేషన్ల ఏబిసిడి వర్గీకరణ ప్రక్రియకు సహకరిస్తున్న బిజెపి పార్టీ నరేంద్ర మోడీ కి కృతజ్ఞతగా మాదిగ మాదిగ ఉపకులాల విద్యార్థులు అందరూ బిజెపి పార్టీని గెలిపించాలని కోరారు. మాదిగల చిరకాల వాంఛ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం ప్రధాని మోడీ హైదరాబాద్ లో జరిగిన విశ్వరూప మహాసభకు విచ్చేసి మీకు తోడుగా ఉంటానని తెలియజేయడమే కాకుండా కేంద్రంలో క్యాబినెట్ శాఖ మంత్రులతో కమిటీ వేయడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టులో తీర్పును రిజర్వ్ చేశారని త్వరలో తీర్పు సానుకూలంగా వచ్చే విధంగా కృషి చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని మరోసారి కేంద్రంలో గెలిపించడం కోసం మాదిగలంతా నడుము కట్టాలని పిలుపునిచ్చారు. 30 సంవత్సరాలుగా జాతి అభివృద్ధి రిజర్వేషన్ల వర్గీకరణ ధ్యేయంగా మందకృష్ణ మాదిగ పోరాటానికి న్యాయం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మాదిగల విద్యార్థి

సదస్సుకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నాయకులు శ్రీధర్, శంకర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

కులమతాల మధ్య బిజెపి చిచ్చు పెడుతుంది

పదేళ్లుగా తెలంగాణ ప్రజలను పీడించిన టిఆర్ఎస్

స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న బిజెపి నాయకులు ఎవరు..?

బిజెపిని ఓడించి మత సామరస్యం కాపాడుకుందాం

పిసిసి సభ్యులు బాబర్ ఖాన్ ఐఎన్టీయుసి రాష్ట్ర కార్యదర్శి రఘు

నందిగామ, ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి):
దేశంలో భారతీయ జనతా పార్టీ కులమతాల మధ్య చిచ్చుపెట్టి ఓట్లు దండుకునే పద్ధతి అవలంబించుకుందని పిసిసి సభ్యులు బాబర్ ఖాన్ ఐఎన్టీయుసి రాష్ట్ర కార్యదర్శి రఘు మండిపడ్డారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు

చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో బిజెపి నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను వారు తీవ్రంగా కడించారు. రాజస్థాన్ లో ప్రధాని మోడీ ఆడపిల్లల పుస్తేల గురించి మాట్లాడి హిందూ సంప్రదాయాన్ని కించపరిచారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, స్వతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్రిటిష్ వారిని ఎదిరించి జైలు పాలైన ఘటనలు ఎన్నో ఉన్నాయని అన్నారు. దేశభక్తులు అని చెప్పుకునే బిజెపి పార్టీ నాయకులు ఎవరైనా స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారా అని వారు ప్రశ్నించారు. రాముని పేరు చెప్పి ఓట్లు అడుక్కునే బిజెపి పార్టీ దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత 14 మంది ప్రధానమంత్రులుగా పనిచేసి 56 లక్షల కోట్ల అప్పులు చేస్తే కేవలం 10 ఏళ్లలో బిజెపి ప్రభుత్వం 100 లక్షల కోట్ల అప్పులను చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటు పరం చేసిన ఘనత బిజెపి పార్టీదేనని ఏద్దేవా చేశారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి ఇచ్చిన హామీని మరిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగంలో ఇప్పటికి 60 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. నిత్యవసర సరుకుల ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్న బిజెపి పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నరేంద్ర మోడీ పాలనలో పుస్తెలు అమ్ముకొని జీవనం సాగించే పరిస్థితి తెచ్చారన్నారు. తెలంగాణలో రాజరిక పాలన చేసిన కేసీఆర్ అధికారం పోయిన తర్వాత బయటకు వచ్చి తిరుగుతున్నాడన్నారు. టిఆర్ఎస్ కు ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లేనని, రెండు పార్టీలు ఒకటేనని అన్నారు.

మన్నె శ్రీనివాస్ రెడ్డి.. మీకు సిగ్గుండాలి

పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో మహబూబ్నగర్ ఎంపీగా పనిచేసిన మన్నే శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చిందన్నారని అలా అనడానికి సిగ్గుండాలి అని వారు మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు డిసెంబర్ నెలలో అయిందన్నారు. డిసెంబర్ నుండి ఏప్రిల్ మధ్య ఎక్కడైనా వర్షాలు పడతాయా అని వారు ప్రశ్నించారు. ఎంపిక గెలిచిన నాటినుండి ఎన్నిసార్లు నియోజకవర్గానికి వచ్చావని, అసలు షాద్ నగర్ నియోజకవర్గం గురించి నీకు తెలుసా అని వారు ప్రశ్నించారు. ఇక టిఆర్ఎస్ చేస్తున్నట్లు విద్యుత్ అంతరాయం విషయంలో బహిరంగ సవాల్ కు సిద్ధమన్నారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఇబ్రహీం, కేశంపేట మండలం పార్టీ అధ్యక్షుడు వీరేశం, హరినాథ్ రెడ్డి, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి కొట్టుకుపోయిన కత్వ వాగు రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

–ఈ వాగులో బ్రిడ్జి కావాలంటున్న అక్నాపూర్ గ్రామస్తులు.

నవాబుపేట్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి,)
నవాబుపేట్ మండల పరిధిలోని అక్నాపూర్ గ్రామానికి చెందిన కత్వ వాగు గ్రామస్తులు దాటేందుకు నామమాత్రంగా గుమ్ములు వేసి దానిపైన సిసి రోడ్డు వేయడం జరిగిందని అక్నపూర్

గ్రామస్తులు అంటున్నారు. పంట పొలాలలోకి వెళ్లాలన్నా ఇదే మార్గం గుండా పుల్లపల్లి గ్రామం నుంచి శంకర్పల్లి కి వెళ్లాలన్న వివిధ గ్రామాలకు వెళ్లాలన్న ఈ రోడ్డు ఎంతో అనుకూలమైందని కానీ ఈ వాగు ఉండటం వలన వర్షాకాలం అనేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ వాగును దాటేందుకు నామమాత్రంగా వాగులో గుమ్ములు వేసి దానిపైన సిసి రోడ్ వేయడం జరిగింది కాని వర్షం నీరుకు తట్టుకోలేక కొంత భాగము వాగులో కొట్టుకుపోవడం జరిగిందిఈ వాగులో అక్నాపూర్ గ్రామం పైన ఉన్న గ్రామాల నీరంతా ఈ వాగు ద్వారానే ప్రవహిస్తుంది కాబట్టి ప్రస్తుతం ఉన్న ఈ సిసి రోడ్డు వర్షానికి తట్టుకోలేక కొంతమేరకు కొట్టుకుపోయింది. ఈ గుమ్మిలి తీసివేసి శాశ్వత పరిష్కారముగా ఒక బ్రిడ్జి కావాలని అట్నాపూర్ గ్రామస్తులు అంటున్నారు. బ్రిడ్జి అయితే ఏ విధమైన ఇబ్బంది లేకుండా సమస్య సులువుగా పరిష్కారం అవుతుందని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వర్షాకాలం రాకముందే ఇక్కడ ఒక బ్రిడ్జి నిర్మించాలని అక్నాపూర్ గ్రామస్తులు అంటున్నారు.

మలేరియా ను అరికట్టడం మనందరి భాద్యత

– జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్

వికారాబాద్ ప్రతినిధి,ఎప్రిల్25(ప్రజా జ్యోతి):
ప్రపంచ మలేరియా దినోత్సవంను పురస్కరించుకొని గురువారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పాల్వన్ కుమార్ డిఎంహెచ్ఓ కార్యాలయంలో మలేరియా అవగాహన ర్యాలీని గురువారం జెండా ఊపి ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25వ తేదీన ప్రపంచ మలేరియా దినోత్సవం జరుపుకుంటామని, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మలేరియా అవగాహన ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. 2030 నాటికి మలేరియాను నిర్మూలించడమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి

చేస్తుందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలలో ఆరోగ్య సంరక్షణ పట్ల అవగాహన పెరగడం వలన గ్రామాలు, పట్టణాలలో పారిశుధ్య కార్యక్రమాలు మెరుగు పడడం వలన మలేరియా కేసుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. ఐనప్పటికి మలేరియా వ్యాధిని వ్యాపింప చేసే దోమల పెరుగుదలను అరికట్టడానికి నిరంతరం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిలువ కుండా చూడాలన్నారు. పనికి రాని పాత్రలు, పాత టైర్లు, నీటి తొట్టిలు, వాడి పడేసిన ప్లాస్టిక్ వస్తువులు, కొబ్బరి బొండాలు, పగిలిన కప్పులు, కుండలు ఇంటి పరిసరాలలో ఉండకుండా చూడాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, సంపులు, డ్రమ్ములు నీటి తొట్టిలపై మూతలు ఉంచాలని తెలిపారు. ప్రతి శుక్రవారం ఇంటిలో నిల్వవున్న నీటిని పారాబోసి కొత్త నీటిని నింపాలని పేర్కొన్నారు.దీనినే డ్రైడే –డ్రై అంటామని చెప్పారు. దోమల ప్రభావం ఉన్న ప్రాంతాలలో ప్రజలు దోమ కాటుకు గురి కాకుండా దోమ తెరలు వాడాలన్నారు. గ్రామాలు, పట్టణాలలో ఫాగింగ్ చేయడం ద్వారా లేదా నీటి నిల్వ గుంటలలో ఆయిల్ బాల్స్ వేయడం ద్వారా, గంబుషియా చేపలను వదలడం ద్వారా దోమల పెరుగుదలను అరికట్టవచ్చని సూచించారు. గత కొన్ని సంవత్సరాలు గా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నిరంతర పర్యవేక్షణ, ప్రజలలో అవగాహన కలిగించడం వలన గడిచిన రెండు సంవత్సరాలుగా మన వికారాబాద్ జిల్లా లో ఒక్క మలేరియా కేసు కూడా నమోదు కాలేదని తెలిపారు. ఈ అవగాహన ర్యాలీలో డిఎంహెచ్ఓ కార్యాలయ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాలొన్నారు.

అభివృద్ధి పనుల్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ నరేందర్ రెడ్డి

యాచారం, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):
తక్కళ్ళపల్లి తండా, తక్కళ్ళపల్లి, మేడిపల్లిలో నర్సరీ, పంచాయతీ రికార్డుల పరిశీలతోపాటు తక్కలపల్లి తండాలో అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో నరేందర్ రెడ్డి పర్యటించి తనిఖీ చేశారు. నర్సరీల్లో వేసవి దృష్ట్యా మొక్కల పెంపకం పట్ల మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మొక్కలు ఏపుగా పెరిగేలా ఎప్పటికప్పుడు నీటి కొరతః లేకుండా చూడాలన్నారు. నిర్ణీత లక్ష్యం మేరకు నర్సరీలో మొక్కల పెంపకం విరివిగా చేపట్టాలన్నారు. అంగన్వాడి కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలని అంగన్వాడి కేంద్రం చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రానికి హాజరవుతున్న చిన్నారుల హాజరు శాతాన్ని పరిశీలించి క్రమం తప్పకుండా చిన్నారులు అంగన్వాడి కేంద్రానికి వచ్చేలా చూడాలన్నారు. గ్రామాల్లో ప్రత్యేక అధికారులు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించడంతో పాటు ప్రధానంగా వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలన్నారు. అనంతరం పంచాయతీ రికార్డులను పరిశీలించి రికార్డులను ఎప్పటికప్పుడు క్రమబద్ధంగా పొందుపరచాలని సూచించారు.

ఆరు క్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది

టీఆర్ఎస్ఎంపీ అభ్యర్థికొప్పుల ఈశ్వర్ విమర్శ

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతిఏప్రిల్ 25 ఆరుగ్యారెంటీ ల పేరుతోకాంగ్రెస్ పార్టీప్రజలను మోసం చేసిగద్ద ఎక్కిందని అధికారంలోకి వచ్చి6 గ్యారంటీ పథకాలనుతుంగలో తొక్కిందనిటిఆర్ఎస్ పార్టీఎంపీ అభ్యర్థికొప్పుల ఈశ్వర్విమర్శించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోఅంబేద్కర్ విగ్రహం సమీపంలోఎన్నికలప్రచార కార్యక్రమాన్ని గురువారం రోజున నిర్వహించారు ప్రచార కార్యక్రమం ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకునీళ్లు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు ఎండిపోయిన పంటలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించి నష్టపరిహారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు 6 గారు గ్యారంటీ పథకాలను వాయిదా వేస్తూ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు ఎంపీగా నన్ను గెలిపిస్తే పార్లమెంటులో రైతుల పక్షాన నిలబడి రైతుల గురించి మాట్లాడుతా అన్నారు మహిళలు బొట్టు పెట్టి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఎంపీపీ నూనేటి సంపత్ కుమార్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కొట్టే సుజాత రవి రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నిదానపురం దేవయ్య ఎంపీటీసీ మాదాసి సువర్ణ రామచంద్రం టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొడుగు రాజ్ కుమార్ యూత్ అధ్యక్షుడు నవీన్ యాదవ్ ఉప సర్పంచ్ కరుణాకర్ రావు గ్రామ శాఖ అధ్యక్షుడు సారంగపాణి టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని

ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలి

– పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

మంథని, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ నిర్వాహకులకు సూచించారు. గురువారం మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగాపురి,మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సందర్శించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో 17శాతం తేమ కలిగిన వరి ధాన్యాన్ని వెనువెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలన్నారు. అలాగే కేంద్రాల్లో కొనుగోలు, ట్రాన్స్పోర్టు వివరాలను సంబంధిత రిజిష్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. రైతుల యొక్క ధాన్యం కొనుగోలు, ట్రాన్స్పోర్టు వివరాలను త్వరితగతిన ట్యాబ్ లో నమోదు చేయాలని అన్నారు. వేసవి తీవ్రత ఎక్కువ ఉన్నందున రైతులు, హమాలీలు వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రం నిర్వాహకులు, రైతులు,లారీ డ్రైవర్లు, రైస్ మిల్లుల యజమానులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. కేంద్రాల్లో ఎలాంటి గన్నీ కొరత లేకుండా తగు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆయన వెంట డీఎం శ్రీకాంత్, ఆర్డీఓ హనుమానాయక్, తహశీల్దార్ రాజయ్య, ఆర్ఐ రాజిరెడ్డి, సహకార సంఘం కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ

– ఎంపీ సెగ్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గాలను చుట్టి వస్తున్న కాంగ్రెస్ నేతలు

మంథని, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ప్రచారంలో దూసుకుపోతున్నారు. పెద్దపెల్లి పార్లమెంట్ సెగ్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గాలను సుడిగాలిలా చుట్టి వస్తున్నారు. మంథని అసెంబ్లీ నియోజకవర్గం మహా ముత్తారం నుంచి చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం కోటపల్లి వరకు బెల్లంపల్లి మంచిర్యాల ధర్మపురి రామగుండం గోదావరిఖని పెద్దపల్లి ప్రాంతాలను పర్యటిస్తూ కాంగ్రెస్ ఉనికిని చాటి వస్తున్నారు. ఎక్కడికక్కడ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు వంశీకృష్ణను వెంటేసుకొని అభ్యర్థులం అనే విధంగా చెమటోడ్చి పనిచేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల విజయోత్సహం ఇంకా చల్లరకముందే పార్లమెంట్ ఎన్నికల షెడ్యూలు రావడంతో అదే ఉత్సాహంతో పార్లమెంట్ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా కధనోత్సాహంతో ముందుకు సాగుతున్నారు. ర్యాలీలు, ఆత్మీయ సమ్మేళనాలు, కార్యకర్తల సన్నాహక సమావేశాలు కూల్ బెల్ట్ ఏరియాలో బొగ్గు బావులపై గేట్ మీటింగులు ఎలా వీలైతే అలా ప్రచారంలో తమ మార్కును చూపిస్తున్నారు. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం లో ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ విజయం ఖాయం అనే సంకేతాలు ఇస్తున్నారు మెజారిటీ వైపే తమ ప్రచారమని డంకా భజాయించి చెప్తున్నారు. తనయుని గెలుపు కోసం తండ్రి వివేక్ వెంకటస్వామి అహోరాత్రులు శ్రమిస్తున్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి ఐటీ మంత్రి దుదెల శ్రీధర్ బాబు గడ్డం వంశీ గెలుపును ఛాలెంజ్ గా తీసుకొని అంతా తానై వ్యవహరిస్తున్నారు. గత ప్రభుత్వ తప్పిదాలను ఎండగడుతూ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే తాము ఇచ్చిన హామీలను నెరవేర్చమని ప్రజలకు విడమర్చి చెబుతున్నారు.కాంగ్రెస్ కు అప్పుడు మేడిగడ్డ కుంగుబాటు, ఇప్పుడు ఓడేడ్ బ్రిడ్జి కూలి పోవడం కలిసివచ్చే ప్రచార అంశాలుగా మారాయి. లక్ష కోట్ల మేడిగడ్డ 50 గట్లడు బ్రిడ్జి బి ఆర్ ఎస్ నాయకుల కమిషనర్ కృతికి నీళ్లపాలయ్యాయని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. గడ్డంశీని పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీగా గెలిపిస్తే మంథని ప్రాంతానికి పరిశ్రమలు వస్తాయని తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడి నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని వివరిస్తున్నారు. అలాగే సింగరేణి కార్మిక క్షేత్రంలో కార్మికులకు కోటి రూపాయల ప్రమాద బీమా హామీని నిలబెట్టుకున్నామని మళ్లీ ఇప్పుడు ప్రతీ కార్మికునికి ఇల్లు, కారుణ్య నియామకాలు లాంటి హామీలను ఇచ్చి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. రామగుండం ఆర్.జి.123 ఏరియాలలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఐఎన్టీయూసీ ట్రేడ్ యూనియన్ నాయకులు గేట్ మీటింగ్లు ఏర్పాటు చేసి కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం సాగిస్తున్నారు. పోటీలో ఉన్న ప్రధాన పార్టీలైన బిజెపి ప్రచారం ఇంకా ఊపందుకోలేదు. ఎన్నికలకు ఇంకా 17 రోజుల సమయం ఉంది కాబట్టి ప్రచారం ఏమలుపు తిరుగుతుందో వేచి చూడాలి ఏది ఏమైనా కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు ఖాయమనే విశ్వాసాన్ని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్ ఇంచార్జి నియామకం



కథలాపూర్, ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలోని పార్లమెంట్ నియోజకవర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జులను నియమించింది. ఈ మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జిగా రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్ ను నియమిస్తూ ఆ శాఖ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు సాయి కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కల్లెడ గంగాధర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షుడికి, ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రపంచ మలేరియా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించిన మున్సిపల్ అధికారులు

మెట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) : ప్రపంచ మలేరియా దినోత్సవ కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు నిర్వహించారు. గురువారం మున్సిపల్ కమిషనర్ టీ. మోహన్ ఆదేశాలతో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించి ప్రధాన కూడలి వద్ద మానహారం నిర్వహించడం జరిగింది. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ విలాయత్ బేగ్ ఏఎన్ఎం లకు ఆశా వర్కర్లకు పారిశుధ్య సిబ్బందికి అవగాహన చేయడం జరిగింది. ఈ వ్యాధిని అరికట్టేందుకు ప్రజలందరూ కలిసి రావాలనిపిలుపునిచ్చారు చుట్టుపక్కల నీరు నిల్వకుండా చూసుకోవాలన్నారు. లేనియెడల డెంగ్యూ, మలేరియా, వ్యాధులు వ్యాపిస్తాయని పేర్కొన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం ఇంటిలో నిల్వ ఉన్న నీరును తీసివేస్తూ కొత్తనీరు నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్, డాక్టర్ అంజిత్ రెడ్డి, డాక్టర్ వాణి, ముజీబ్, ప్రభావతి, జగన్నాథం, అచ్యుత్ రావు, అశోక్, నిజాం, వాల్గోట్ నరేష్, ఏఎన్ఎం, ఆశా వర్కర్ లు, మున్సిపల్ సిబ్బంది పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాన్సిరాం స్ఫూర్తితో పనిచేయాలి

– పెద్దపల్లి పార్లమెంటు ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి మంద రమేష్

సుల్తానాబాద్, 25(ప్రజా జ్యోతి) కాన్సీరామ్ స్ఫూర్తితో బహుజనులంతా ఎన్నికల్లో ధర్మ సమాజ పార్టీ అభ్యర్థి నైనా తన విజయానికి కృషి చేయాలని ధర్మసమాజ్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మంద రమేష్ సూచించారు. గురువారం పెద్దపల్లి పార్లమెంట్ స్థాయి సమావేశానికి హాజరైన మంద రమేష్ మాట్లాడుతూ 90 శాతం ఉన్న అట్టడుగు వర్గాల బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు ఎన్నికల్లో ధర్మ సమాజ్ పార్టీ చెప్పుల జోడు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నామినేషన్ల పర్వం చివరి రోజు కావడంతో తాను నామినేషన్ పత్రాలను సమర్పించినట్లు మంద రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కనకం గణేష్, నాయకులు ఆవునూరి సతీష్ క్యారాసి రాజు ప్రవీణ్ జంగాపల్లి రామస్వామి కొర్రల్ల శ్యామ్ పంగ మహేష్ చిట్యాల శ్రీనివాస్ తో పాటు అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

పొగొట్టుకున్న సెల్ఫోన్ రికవరీ

సుల్తానాబాద్ ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండల%శీ% గర్రెపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ సుల్తానాబాద్ నుండి గర్రెపల్లి కి వెళ్తుండగా మార్గమధ్యలో బైక్ అదుపు తప్పి సెల్ ఫోన్ కింద పడిపోగా కొద్ది దూరం వెళ్లాక చూసుకోగా తన ఫోన్ కనిపించలేదు అంటూ దీంతో పోలీసస్టేషన్లో బాధితుడు ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా గురువారం మొబైల్ ఫోన్ను ట్రాక్ చేసి బాధితుడికి సెల్ ఫోన్ ను అందజేసిన ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఈ సందర్భంగా బాధితులు శ్రీకాంత్ ఎస్సై కి కృతజ్ఞతలు తెలియజేశారు

వేపాకు పొగ - దోమలకు సెగ

– వైద్యాధికారి సింధూజ

కథలాపూర్, ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి): వేపాకు పొగ – దోమలకు సెగ. దోమలు పుట్టకుండా.. కుట్టకుండా నిర్మూలిద్దాం.. మలేరియా వ్యాధి సోకకుండా కట్టడి చేద్దామంటూ వైద్య ఆరోగ్య సిబ్బంది మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వైద్యాధికారిని సింధూజ వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మలేరియా వ్యాధిపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమలను అరికట్టవచ్చని ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాధి సోకకుండా తీసుకునే పరిశుభ్ర చర్యలే వ్యాధి కట్టడి నివారణ అని అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపు మేరకు 2030 సంవత్సరం నాటికి మలేరియా నిర్మూలనకు కలిసి పని చేద్దామన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ సుగుణ, సిహెచ్ఎన్ లూసీ, హెల్త్ సూపర్ వైజర్ నాగభూషణం, ల్యాబ్ టెక్నీషియన్ చిన్న రాజం, ముక్తార్ ఏఎన్ఎమ్ లు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

రాజన్న కోడెల సంరక్షణ దిశగా ముమ్మర చర్యలు

– కమిషనర్ పర్యటనతో కదిలిన అధికార యంత్రాంగం
– గోవులకు వైద్యం, ఆహార సౌకర్యాల కల్పనకు అన్ని చర్యలు

వేములవాడ, ఏప్రిల్ 25, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయ దర్శనంతో పాటుగా రాజన్న కోడెల, గోవుల సంరక్షణ ధ్యేయంతో రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఎం హనుమంతరావు మంగళవారం ఆకస్మికంగా పర్యటించిన సంగతి తెల్సిందే. ఇంతవరకూ ఏ కమిషనర్ కూడా రాజన్న కోడెల సంరక్షణ దిశలో పర్యటించిన దాఖలాలు లేకపోవడంతో అధికారగణం తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో రాజన్న కోడెల, గోవుల పరిస్థితి దయనీయంగా మారి మూగజీవాలు ఆకలితో అలమటిస్తూ, నిర్లక్ష్యం నీడలో అనారోగ్యం పాలవుతూ, బక్కచిక్కిపోయిన పరిస్థితులలో కొట్టుమిట్టాడుతున్నాయి. స్వామివారి దర్శనం అనంతరం కోడెలు, గోవులు ఉన్న స్థలాన్ని, కమిషనర్ ఆకస్మికముగా సందర్శించడంతో వాటి పరిస్థితి దయనీయంగా కళ్లముందు కనిపించింది. ఆయన మనస్సంతా కకావికలమై, ఏమనాలో మాటలు రాలేదు. వెంటనే తేరుకున్న కమిషనర్ హనుమంతరావు ఆలయ ఇంచార్జి ఈఓ కృష్ణ ప్రసాద్, ఏఈఓ శ్రీనివాస్ మరియు అక్కడ పని చేస్తున్న ఉద్యోగులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వారంలోపు తీరు మార్చుకుని, రాజన్న కోడెలు, గోవుల సంరక్షణ కు అవసరమైన అన్ని చర్యలు చేపట్టి, వాటిని సంరక్షణ చేయకుంటే, రాజన్న ఆగ్రహంకు గురి కాక తప్పదని హెచ్చరించారు. వాటికి నీడను, త్రాగునీటిని, సరైన పోషకాహారం పచ్చిగడ్డి, పల్లిపిండి లాంటి వాటిని అందించి ఆదుకోకుండా నిర్లక్ష్యం వహిస్తే అందరినీ సస్పెండ్ చేసి, పని చేయగలవారిని తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో, ఆలయ అధికార యంత్రాంగంలో వణుకుపుట్టి, రాజన్న కోడెలు, ఆవుల సంరక్షణ కై పరుగులు పెడుతున్నారు. ఇందులో భాగంగా కమిషనర్ హనుమంతరావు ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి శైలజారామయ్యర్ కు నివేదిక అందించారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయమే పశు వైద్య, పశుసంవర్ధకశాఖ రాష్ట్ర డైరెక్టర్ శ్రీమతి మంజువాణి స్వయంగా వేములవాడ కు చేరుకుని, అక్కడి పరిస్థితిని పరిశీలించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కొమురయ్య, సంబంధిత పశుసంవర్ధక వైద్య బృందం, దేవాదాయ శాఖ ఉన్నతాధికారిణి జ్యోతి, ఆలయ ఈఓ కృష్ణప్రసాద్ తో పాటు యంత్రాంగం పశువైద్య, పశుసంవర్ధకశాఖ రాష్ట్ర డైరెక్టర్ శ్రీమతి మంజువాణి ఆధ్వర్యంలో కోడెలు, గోశాలకు చేరుకుని, అవసరమైన చర్యల్లో మునిగిపోయారు. వాటికి అవసరమైన వైద్యం, ఆహారం, సౌకర్యాలు అందించేందుకుగాను అన్ని చర్యల్లో నిమగ్నమయ్యారు.మొత్తానికి రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ పర్యటనతో రాజన్న కోడెలు, గోవుల సంరక్షణపై అధికారయంత్రాంగంలో కదలిక రావడంపట్ల రాజన్న భక్తుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మతోన్మాద బీజేపీని ఓడించండి

– దేశ ప్రయోజనాల కోసం ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి
– సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యంవి రమణ, లెల్లెల బాలకృష్ణ

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 25, (ప్రజాజ్యోతి): సిపిఎం జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం రోజు పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఎం కర్తవ్యం అనే అంశంపై జి తిరుపతి నాయక్ అధ్యక్షతన జగిత్యాల జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యం వి రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలో కార్పొరేట్ అనుకూల విధానాలతో కోట్లాది రూపాయల ప్రజల ఆస్తులను కొల్లగొడుతూ, ఒక శాతం ఉన్న బడా పెట్టుబడిదారుల కొమ్ముగాస్తు, మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్యన చిచ్చు పెడుతున్న మతోన్మాద బీజేపీని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని, ప్రజాస్వామ్యంను కాపాడాలని జగిత్యాల ఓటర్లకు పిలుపునిచ్చారు. గత 10 ఏళ్ల బిజెపి పాలనలో కార్పొరేట్ మతోన్మాద విధానాలు బలపడ్డాయని, వీటికి వ్యతిరేకంగా నికరంగా పోరాడింది దేశంలో వామపక్షాలే అని అన్నారు. నరేంద్ర మోడీ గుజరాత్ మోడల్ అని చెబుతున్న గుజరాత్ లో కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం 15 శాతం పైగా పేదరికం అష్ట దరిద్రులు పెరిగారని చెప్పారు. ఆర్థిక నిపుణుల అంచనా ప్రకారం ఇది 30 శాతం పైగా ఉంటుందని అన్నారు. కానీ కేరళలో ప్రభుత్వ లెక్కల ప్రకారమే 0.7 శాతం లోపలే పేదరికం ఉందని పేర్కొనడం ఉపాధి, ఉద్యోగ కల్పన మానవ అభివృద్ధి అందరికీ నివాసం కల్పించిదని ప్రభుత్వా నివేదికలే చెబుతున్నాయని అన్నారు. శ్రమజీవులైన వ్యవసాయ కార్మికులు, రైతాంగం, కార్మికులు, కౌలు రైతులకు మేలు జరగాలంటే తిరిగి వామపక్ష అభ్యర్థులను గెలిపించుకోవడం వల్లనే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కేరళ మోడల్ నేడు దేశానికి అవసరం అని చెప్పారు. దేశంలో బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్ముతుంటే వాటిని కేరళ ప్రభుత్వం తీసుకోని ప్రభుత్వ రంగంలో నడుపుతున్నదని తెలిపారు. దేశంలో రైతుల నల్లచట్టాలు, నిరుద్యోగ సమస్య మరియు నూతన జాతీయ విద్యావిధానం, కార్మికుల నష్టం చేసే లేబర్ కోడ్లను, సిఎఎ లాంటి ప్రజా వ్యతిరేక చట్టాలు కార్పోరేట్ శక్తులకు ఉపయోగం కల్గేలా తీసుకుని వచ్చిన వాటికి వ్యతిరేకంగా పోరాడిందని గుర్తుచేశారు. పార్లమెంట్ లో వామపక్ష పార్టీలు లేకపోవడం వల్లన ప్రజలకు ఎలాంటి నష్టం జరిగిందో దేశ ప్రజలు ఆలోచించాలని అన్నారు. యూ.పి.ఎ.–1 ప్రభుత్వం ఉన్నప్పుడు కమ్యూనిస్టులు పార్లమెంట్ లో ఉండటం వల్ల ప్రజా అనుకూల చట్టాలు చేయించి ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పని చేశారని తెలిపారు. అందుకే దేశాన్ని కార్పోరేట్, మతోన్మాద విధానాలతో నష్టం చేస్తున్న బిజెపిని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ప్రయోజనాల కోసం ఇండియా కూటమి అభ్యర్థులను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ గత 10ఏండ్ల కాలంలో లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయారని అన్నారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలను మర్చి మనుస్మృతిని అమలు చేయాలనీ బీజేపీ చూస్తుందని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బీజేపీని ఒదించడం ప్రజల ముందున కర్తవ్యం అని అన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నా హామీ ఎందుకు అమలు చేయలేదని అన్నారు. దేశ ప్రజల అకౌంట్ లలో నల్లదనం 15 లక్షల రూపాయలు వేస్తామని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసినరాని అన్నారు. ప్రజల మధ్య మత వైషమ్యాలు సృష్టించి ఓట్లు పొందాలని చూస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలని అన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారిని జైళ్ళల్లో పెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఇందూరి సులోచన, ఎంఏ చౌదరి, పార్టీ నాయకులు గర్వందుల రమేష్, బచ్చల వినోద్, వేములపల్లి వెంకటాచారి, కుంచం శంకర్,మల్యాల సురేష్, రజియా సుల్తానా,కౌసర్, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామిని దర్శించుకున్న సిద్దిపేట జిల్లా జడ్జి

మల్యాల, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు ఆంజనేయస్వామిని గురువారం సిద్దిపేట జిల్లా జడ్జి రఘురాం దర్శించుకున్నారు ఆలయ అధికారులు అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.

మోడీ ప్రభుత్వం దేశంలో కార్మిక వర్గాన్ని దోచుకున్నది

- ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ పరం చేసిన ద్రోహి మోడీ

- పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ను ఓడించాలి: ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యండీ యూసుఫ్

పాల్వంచ, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి :
మోడీ ప్రభుత్వం దేశం లో కార్మిక వర్గాన్ని దోచుకున్నది అని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యండి యూసుఫ్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. గురువారం ఏఐటీయూసీ భద్రాద్రి జిల్లా కౌన్సిల్ సమావేశం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో జిల్లా ఉపాధ్యక్షులు బండి నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దేశానికీ స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలో ప్రతి పౌరుడికి విద్య, ఉపాధి, ఆహారం, ఆరోగ్యం, నివాసం, ఉచితంగా అందించాలి అనే ప్రాథమిక హక్కు రాజ్యాంగంలో ఉన్నదిని ఈ నేపథ్యంలో దేశంలో ఉన్న ప్రతి పరిశ్రమ ప్రభుత్వరంగ పరిశ్రమలు, కంపెనీలు, సంస్థలు ఏర్పాటు చేయాలి అని పోరాడిన ఏఐటీయూసీ కార్మిక సంఘము 1920లో ఆవిర్భవించిందినీ, ఆనాటి నుంచి ఈనాటి వరకు కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు చేస్తూ వస్తుందని అన్నారు. అనేక పోరాటాలు వలన అన్ని రంగాలు ప్రభుత్వ రంగం లో కి రావటం వలన వేలాది పరిశ్రమలలో ప్రభుత్వ ఉద్యోగాలు రావటం జరిగింది అని అన్నారు. కోట్ల మంది కార్మికులు ప్రభుత్వ భద్రతతో 10 ఏళ్ల క్రితం

వరకు ఉద్యోగాలు చేస్తున్న నేపథ్యంలో బీజేపీ పార్టీ నేతృత్వంలో మోడీ ప్రధాని అయ్యాక దేశం లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు మొత్తం ప్రవేట్ పరం చెయ్యాలని, అమ్మకాలు చెయ్యాలని నిర్ణయం తీసుకోని ప్రభుత్వ రంగలో లాభాలు బాటలో ఉన్న నవరత్నాలు పేరున్న పరిశ్రమలు మొత్తం అంబానీ, అదానీ లకు కారు చౌక గా అమ్మకాలు చేసిన దుర్మార్గుడు మోడీ అని దుయ్యబట్టారు. ఈ ప్రైవేట్ విధానం వలన ప్రభుత్వ ఉద్యోగాలు లేని దుస్థితికి భారత్ ప్రజలు చూస్తున్నారు అని అన్నారు. 44 కార్మిక చట్టాలు మొత్తం మార్పులు చేసి ప్రవేట్ కంపెనీలకు అనుకూలంగా చట్టాలు మార్పు చేసి కార్మికుల నడ్డి విరిచిన బీజేపీ మోడీ ప్రభుత్వం అని ఆరోపించారు.

రానున్న ఎన్నికల్లో బీజేపీని, మోడీని ఓడించక పోతే కార్మికులు అందరూ ఉద్యోగాలు లేకుండా కాంట్రాక్టు కార్మికులుగా, ప్రైవేట్ ఉద్యోగులు గా జీవితం వెళ్లబుచ్చుకోవాల్సిన దృస్తుతి వస్తుంది అని అన్నారు. ప్రజా, కార్మిక వ్యతిరేక ప్రభుత్వంని ఇంటికి పంపాలి అని ప్రతి కార్మికుడు ఉద్యోగి ప్రతి ఇంటికి వెళ్లి మోడీ ప్రజా వ్యతిరేక విధానాలును తెలియపర్చాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్, జిల్లా నాయకులు కె.సారయ్య, కె.జమలయ్య, జి నగేష్, ఆర్.లక్ష్మి నారాయణ, వంగ వెంకట్, మల్లికార్జున్, వీసంశెట్టి పూర్ణ చందర్ రావు, వీరాస్వామి, నజీర్, యండి యూసుఫ్, అన్నారపు వెంకటేశ్వర్లు, కుమారి హనుమంతరావు, మణి, విజయ లక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

మలేరియా నిర్మూలనే మన అందరి లక్ష్యం

ఈ ప్రాణాంతక వ్యాధిపై అవగాహన అవసరం...

అశ్వారావుపేట,ఏప్రిల్25, ప్రజాజ్యోతి:
మలేరియా నిర్మూలన లక్ష్యంగా పనిచేయాలని, పరాన్న జీవిని అంతమొందించేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాందాస్, డాక్టర్ కృష్ణదీపక్ రెడ్డి అన్నారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా సబ్ యూనిట్ అధికారి అజ్మీర వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుండి వినాయకపురం మధ్య కూడలి వరకు ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ రాందాస్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం

ఏప్రిల్ 25వ తేదీన మలేరియా దినోత్సవంగా జరుపుకుంటున్నామని, మలేరియా మీద అందరికీ అవగాహన కల్పించడం కోసం, ఈ వ్యాధిని తరిమేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై అందరూ తెలుసుకోవడం కోసం మలేరియా దినోత్సవాన్ని జరుపుతున్నారన్నారు.ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వల్ల మలేరియా వ్యాపిస్తుందని,ఆడ ఎనాఫిలిస్ దోమకాటు కారణంగా ఇది వస్తుందన్నారు. అందుకే ఇంటి చుట్టుపక్కల, పనిచేసే స్థలాలని శుభ్రంగా ఉంచుకుని దోమలు ఉండకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ రాజు, సీహెచ్ వో జయశ్రీ, హెచ్ఎస్ శ్రీనివాస్, ఎమ్ టిఎస్ విజయరెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు రవి, సత్యనారాయణ, ప్రసాద్, గోపాల్ ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తాండ్ర వినోద రావు కి మా ఊరు మా మేనిఫెస్టో అందజేత

కారేపల్లి, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి
మా ఊరు అభివృద్ధి కోసం మా మేనిఫెస్టోను అమలు చేయాలని కోరుతూ సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన ఇందుర్తి సురేందర్ రెడ్డి భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావుకు గురువారం మా ఊరు మా మేనిఫెస్టో కరపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఇందుర్తి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో నిలబడబోయే అభ్యర్థులకు మా ఊరు మా మేనిఫెస్టో పేరుతో కరపత్రాన్ని గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఇదేవిధంగా అందించానన్నారు. పార్లమెంట్ అభ్యర్థుల సైతం తమ సమస్యలు ఇదేవిధంగా తెలియజేస్తామన్నారు. స్పందించిన వినోద్ రావు

ఎన్నికలలో గెలిచిన తర్వాత ఈ సమస్యలకు పరిష్కారం చూపుతానని హామీఇచ్చారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా సింగరేణి గ్రామ సమీపంలో బొగ్గు గనులు బయటపడగా, బొగ్గుగనులకు ఈ గ్రామం పేరే పెట్టుకున్న సింగరేణి సంస్థ రికార్డ్ స్థాయిలో బొగ్గు ఉత్పత్తిని చేస్తూ దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తోందన్నారు. మన దేశంలోనే అగ్రగామి సంస్థగా ఇప్పటికీ కొనసాగుతున్న సింగరేణి సంస్థకు పుట్టినిల్లు అయిన సింగరేణి ఉరఫ్ కారేపల్లి గ్రామం మాత్రం నేటికీ పూర్తిస్థాయిలో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. బొగ్గు గనుల పుట్టినిల్లుగా సింగరేణి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని, ఈ గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతూ మే నెల 13వ తేదీన జరిగే ఖమ్మం పార్లమెంట్ నుండి పోటీ చేస్తున్న ఆయా పార్టీల అభ్యర్థులకు మా ఊరు-మా మ్యానిఫెస్టో పేరుతో ఈ వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు.

అంగరంగ వైభవంగా జరుగుతున్న గురువమ్మ తల్లి జాతర

కారేపల్లి, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల పరిధిలోని పేరుపల్లి గ్రామంలో కొలువై ఉన్న గురువమ్మ తల్లి జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈనెల 23వ తేదీ నుంచి 28వ తేదీ వరకు నిర్వహించే జాతర కార్యక్రమాలలో భాగంగా గురువారం అమ్మవారికి ఉదయం 7 గంటల నుంచి నిత్య పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు అందుబాటులో ఉండే విధంగా ఆలయం ముందు మెడికల్ క్యాంపును

నిర్వాహకులు ఏర్పాటు చేశారు. అనంతరం ఆలయ ఆవరణ పరిధిలో భారీగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం అమ్మవారి కళ్యాణం, అనంతరం ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని ఆలయ చైర్మన్ పుట్ట నాగేశ్వరరావు పేర్కొన్నారు. కాగా 26వ తేదీ నిత్య పూజలు, పూల కప్పెర, 27వ తేదీ గ్రామప్రభలు, 28వ తేదీ బోనాల సమర్పణ కార్యక్రమాలు ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు బుడిగ సత్యనారాయణ, పుల్లకాని శ్రీనివాస్ రెడ్డి, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, బోళ్ల గురువయ్య, మధ్యాహ్నపు శ్రీను, అలెం లింగరాజు, బానోతు వీరభద్రు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకూడదు..

నేర విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు..

నెలవారీ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్

కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి :
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఎస్పీ కార్యాలయంలోని

కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులంతా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలకు పోలింగ్ రోజున సమయాన్ని తెలియజేస్తూ ఓటు వేసే విధంగా అవగాహన కల్పించి ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా కృషి చేయాలని తెలిపారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని అన్నారు.దొంగతనం కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాలని తెలిపారు.మట్కా,జూదం,బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసుల నమోదు చేయాలని తెలిపారు.సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రౌడీషీటర్లు మరియు పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసుకుని వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు.సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవిందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్ మరియు సీఐలు,ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

సత్య నాగ స్వచ్ఛంద సంస్థను ప్రారంభించిన మట్ట దయానంద్

కల్లూరు ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి):
ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ఉన్న ప్రతి ఒక్కరి ఆశయం వెనుక బలమైన కారణాలు ఉంటాయి. ఒక్కొక్కరిది ఒకో రకమైన ఆలోచన.అలాగే మండలంలోని వెన్నపల్లి గ్రామానికి చెందిన కావేటి సత్యం,నాగమణి దంపతుల కుమారుడు

కావేటి రాధాకృష్ణమూర్తి తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పునర్జన్మ ఇవ్వాలనే లక్ష్యంతో సత్య నాగ స్వచ్ఛంద సేవా సొసైటీ (రి. నెం.98/2024) ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.గురువారం సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ చేతుల మీదుగా స్వచ్ఛంద సేవ సంస్థ లోగో, పోస్టర్ ఆవిష్కరణ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మట్టా దయానంద్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటుతో నిరంతరం తల్లిదండ్రుల జ్ఞాపకాలను గుర్తుంచుకోవాలనే సంకల్పం గొప్పదని అన్నారు.ఆ జ్ఞాపకాలను పదిమందికి పంచాలనే సదుద్దేశంతో సంస్థ ఏర్పాటు చేసి ఆ సంస్థ ద్వారా సేవలు అందించి ప్రతి ఒక్కరికి వారి తల్లిదండ్రులు గుర్తు ఉండేలా చెయ్యాలనుకోవటం గర్వించదగ్గ విషయమన్నారు. భవిష్యత్తులో సత్యనాగ స్వచ్ఛంద సేవ సంస్థ అనేక సేవా కార్యక్రమాలు చేయాలని, ఎందరో అభాగ్యులకు బాసటగా నిలవాలని,సంస్థ నిర్వాహకులు కావేటి రాధాకృష్ణమూర్తి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని తద్వారా తమ తల్లిదండ్రులను నిరంతరం ప్రజల మధ్యలో జీవించేలా కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ నేషనల్ చైర్ పర్సన్ డాక్టర్ వున్నం జ్ఞాన సుందరి(ఆంధ్ర సీతక్క),కావేటి దేవిహర్ష,చీరాల రవిచంద్,మా రత్తమ్మ సేవా సొసైటీ చైర్మన్ ఇసనపల్లి శ్రీనివాస్,అక్షిత మీడియా న్యూస్ ఛానల్ సీఈఓ నాతరి రంజిత్,మీసేవ నిర్వాహకులు కామిశెట్టి శ్రీను, గోవింద్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నేను మీ సేవకుడిని.. మోడీకి సైనికుడి

తాండ్ర వినోద రావు

కారేపల్లి, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి:
నేను మీ సేవకుడిని మోడీకి సైనికుడిని నన్ను గెలిపించండి అని ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లెలో నిర్వహించిన బిజెపి ర్యాలీలో ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి తాండ్ర వినోద రావు పాల్గొని మాట్లాడుతూ అభయహస్తం గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ గ్యారెంటీని సక్రమంగా అమలు చేయలేదని అన్నారు. గ్యారెంటీ అంటే కేవలం మోదీ ఇచ్చే గ్యారెంటీ మాత్రమేనని అది ఖచ్చితంగా నెరవేరే గ్యారెంటీ అని తెలిపారు. ప్రసారంలో భాగంగా స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద వినోద్ రావుకు మహిళలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అక్కడినుండి బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో వినోద్ రావు మాట్లాడుతూ ఎన్నికల అనగానే మోసపూరిత మాటలతో ప్రజల వద్దకు అనేక పార్టీల వారు వస్తుంటారని వాటిని నమ్మవద్దని మోదీ బాటే ముద్దు దేశం సురక్షితంగా ఉంటేనే దేశంలో ఉన్న ప్రతి ఒక్క పౌరుడు సురక్షితంగా ఉంటారన్నారు. గత పది ఏళ్లలో మోదీ నాయకత్వంలో భారతదేశ అగ్రదేశాల సరసన చేరిందన్నారు. అటువంటి భారతదేశం ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలిపేందుకు నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందన్నారు. భారతీయ జనతా పార్టీ పాలకులు లేకపోవడంతో ఖమ్మం అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఏ గ్రామంలోకి వెళ్లిన అవకాశాలు మెండుగా ఉన్నాయని పాలకుల దూరదృష్టి లోపంతో అవకాశాలను సద్వినియోగం చేసుకోలేక ప్రజలను అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచారన్నారు. కారేపల్లి జంక్షన్ లో సైతం రైలు సమస్యలు తనకు తెలుసునని పార్లమెంట్ సభ్యుడిగా గెలుపొందిన వెంటనే రైలు సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఖమ్మం ప్రజలకు అవసరమైన విద్యా, వైద్యం, పరిశ్రమలకు సంబంధించిన ఒక్క సదుపాయం కూడా సరిగా లేదన్నారు. గ్రామం నుంచి దేశం వరకు అభివృద్ధి మంత్రంగా అవినీతి రహితంగా పాలన సాగిస్తున్న భారతీయ జనతా పార్టీ రాబోయే ఎన్నికల్లో నరేంద్ర మోడీ నాయకత్వంలో 400 సీట్లను

గెలుచుకోబోతుందని, అందులో ఖమ్మం సీటును సైతం భాగస్వామ్యం చేయడానికి ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుపై వేయాలని కోరారు. భారతీయ జనతా పార్టీలోని అన్ని వర్గాలకు సముచితం స్థానం లభిస్తుందని గిరిజన మహిళలకు దేశ రాష్ట్రపతిగా అవకాశం కల్పించారన్నారు. మీలో ఒకడిగా ఎప్పటికీ పనిచేస్తానని అన్నారు. అంతకుముందు బాబాసాహెబ్ అంబేద్కర్, కొమురం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో ప్రతి దుకాణం తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య శ్యామ్ రాథోడ్, వైరా నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధులు కల్తీ రాంప్రసాద్, దొడ్డ అరుణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోళ్ళ బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఖమ్మం ఎనిమిదవ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, సింగరేణి మండల అధ్యక్షుడు ధనసరి శ్రీను, ప్రధాన కార్యదర్శులు కొండపల్లి ప్రదీప్, మల్లేష్, సీనియర్ నాయకులు తురక నారాయణ, నాయకులు తాళ్లూరి రాంబాబు, పోదెం రామ్మూర్తి, సుజాత, చిరునోముల రామారావు, భాస్కర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ , బిఆర్ఎస్ పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్ కు తెరలేపాయి

ఖమ్మం ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి.
రాష్ట్రాన్ని పదేళ్ళు పాలించి , ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , రైతు ఆత్మహత్యల నివారణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంజీరాల రాజేష్ అన్నారు . నగరంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జంజీరాల మాట్లాడారు . కాంగ్రెస్ అధిష్టానం సమిష్టి నిర్ణయం మేరకు ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా రామసహాయం రఘురాం ను ఎంపిక చేయడం పట్ల జంజీరాల హర్షం వ్యక్తం చేశారు . రాష్ట్రంలో

17 కు 17 ఎంపీ స్థానాలను కాంగ్రెస్ ప్రభుత్వం కైవసం చేసుకోబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు . ప్రధాని నరేంద్రమోడీ పాలనలో ప్రతి కుటుంబంపై 250 శాతం నెలవారీ కుటుంబ వ్యయాలు పెరిగాయని ఆర్థిక గణాంకాలు చెబుతున్నాయని తెలిపారు . ఇండియా కూటమితో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 50 శాతం రిజర్వేషన్ తో యువతకు ఉద్యోగ , ఉపాధి అవకాశాలు కల్పించనుందన్నారు . బీజేపీ , బిఆర్ఎస్ పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్ కు తెరలేపాయని జంజీరాల ఆరోపించారు . కాంగ్రెస్ ప్రభుత్వం 5 సూత్రాలను విధిగా పాటిస్తోందన్నారు . ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురాం రెడ్డిని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు . ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గందే కృష్ణమూర్తి ఉన్నారు .

పెవిలియన్ గ్రౌండ్లో వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన నామ నాగేశ్వరరావు

- అభివృద్ధి ప్రదాత నామకే మా ఓటు : వాకర్స్ అభిమానం
- నామ లక్షల నిధులతో గ్రౌండ్ లో వసతులు
-నామ కి కృతజ్ఞతలు తెలిపిన వాకర్స్

- పెవిలియన్ గ్రౌండ్ లో వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం చేసిన ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు.

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి.
బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గురువారం ఉదయం ఖమ్మం లోని పెవిలియన్ గ్రౌండ్ లో వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ నుంచి మంచి స్పందన లభించింది. గ్రౌండ్ లో వాకర్స్ కోసం వాకింగ్ ట్రాక్, మంచినీటి పైపు లైన్, పంపు ఏర్పాటు తో పాటు షటిల్ కోర్టు లో వసతులు కల్పించి న నాయకుడు నామ అని వాకర్స్ తెలిపారు.గ్రౌండ్ ను అభివృద్ధి చేసిన నామ కి వాకర్స్ క్లబ్ తరపున అధ్యక్షుడు , కార్పొరేటర్ ఆయిన బుడిగం శ్రీనివాస్ అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.నామ ఇచ్చిన లక్షలాది రూపాయల నిధులతోనే గ్రౌండ్ లో వాకింగ్ ట్రాక్, వాటర్ పైపు

లైన్,పంపు, షటిల్ కోర్టు తదితర పనులు చేపట్టినట్లు తెలిపారు. తప్పనిసరిగా ఈ సారి కూడా నామ కే ఓటు వేసి గెలిపిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధి ప్రదాతకే తమ ఓటు అని చెప్పారు. ఈ సందర్భంగా గ్రౌండ్ లో వాకింగ్ చేస్తున్న ప్రతి ఒక్కరిని నామ కలిసి ఈ ఎన్నికల్లో తనకే కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.మంచి మెజార్టీతో గెలిపిస్తే అన్ని విధాలా అండగా ఉండి మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. తెలంగాణా ప్రయోజనాలు కాపాడాలంటే తప్పనిసరిగా బీఆర్ ఎస్ ఎంపీలు గెలవాలన్నారు. పార్లమెంట్ సాక్షిగా ఎన్నో సమస్యలపై గొంతు విప్పి, పోరాడానని చెప్పారు. ప్రతి ఒక్కరూ తన గెలుపునకు కృషి చేసి పార్లమెంట్ కు పంపిస్తే జిల్లాను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లాలో రూ 8 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులను తీసుకొచ్చానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బుడిగం శ్రీను, కార్యదర్శి వెంకట్, 49వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పార్థసారధి, డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ మన్యం వెంకట రమణ, భాస్కర రావు, ఉయ్యూరు కోటయ్య, జక్కుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐఐటి జేఈఈ మెయిన్ - 2024 ఫలితాలలో "అల్ఫోర్స్" కు ర్యాంకుల పంట

ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో:
గురువారం ప్రకటించబడిన ఐఐటి,జెఈఈ మెయిన్ - 2024 ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయస్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారు.ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మెన్ నరెందర్ రెడ్డి మాట్లాడుతూ...ఐఐటి ,జెఈఈ మెయిన్స్ లో తమ విద్యార్థులు జాతీయస్థాయిలో ర్యాంకులు సాదించారని తెలుపుటకు సంతోషిస్తున్నానన్నారు.
యమ్. హర్షిత్ 252 వ ర్యాంకుతో అత్యున్నత స్థానంలో నిలువగా, ఏ. వర్జన్ రావు 444 వ ర్యాంకు, పి.మనోహర్ 466వ ర్యాంకు, జి. శ్రీహాస్ 503 వ ర్యాంకు, బి. భరధ్వాజ్నాయక్ 781 వ ర్యాంకు, పి. చందన 1213 వ ర్యాంకు, సత్యాఅమూల్యా 1301వ ర్యాంకు, సుభోదౌచౌదరి 1367 వ ర్యాంకు, కె.శ్రీనిధి 1562 వ ర్యాంకు, యమ్.డి.షఫిక్ 1603 వ ర్యాంకు, మిత్ర 1612 వ ర్యాంకు, సి. హెచ్. అనూహ్య 1632 ర్యాంకు, ఏ. శివవరుణ్ 1719 వ ర్యాంకు, యన్. ప్రణయ్ 1721 వ ర్యాంకు, పి. రాహుల్ 1751 వ ర్యాంకు, యమ్. ప్రరిణీత్ రెడ్డి 1912 వ ర్యాంకు, జె. ఉ మామైత్ర 1953 వ ర్యాంకు, ఎల్, అరుణ్కుమార్ 2353 వ ర్యాంకు, సి. హెచ్. సిద్దార్థ 2444 వ ర్యాంకు,పి.రాఘవీరారెడ్డి 2510 వ ర్యాంకు, కె.విశాల్ రెడ్డి 2557 వ ర్యాంకు, కె. రోహన్ ప్రీత్ 2643 వ ర్యాంకు, జె.హర్షవర్ధన్ 2908 వ ర్యాంకు, జి. లాహరి 2965 వ ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ కీర్తిని మరింత ఇనుమడింపజేశారు.
1000 లోపు 05 ర్యాంకులు, 5000 లోపు 34 ర్యాంకులు మరియు 461 మంది విద్యార్థులు ఐఐటి అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించడం విశేషం. రాబోయే ఐఐటి పరీక్ష వ్రాయుటకు ఎంపికైన విద్యార్థులకు అత్యుత్తమ అధ్యాపక బృందముచే కోచింగ్ ఇవ్వబడును. 2023-24 విద్యా సంవత్సరములో 30 మంది విద్యార్థులు ప్రతిష్టాత్మక ఐఐటి లలో సీట్లు సాధించగ 66 మంది విద్యార్థులు వివిధ ఎన్ ఐ టి లలో సీట్లు సాధించారు. పటిష్ట ప్రణాలికతో విద్యా భోధన మరియు నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్టుదల, అహర్నిషల కృషివల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘన విజయం సాధించగలిగిందని ఈ సంధర్భముగా తెలియజేయుచున్నానన్నారు. రాబోయే ఐఐటి అడ్వాన్స్ పరీక్షలో కూడ మా అల్ఫోర్స్ విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించి ప్రతిష్టాత్మక ఐఐటి లలో సీట్లు సాధిస్తారని విశ్వసిస్తున్నానన్నారు. ప్రతి సంవత్సరము ఐఐటి ,నీట్ పోటీ పరీక్షలలో అల్ఫోర్స్ విద్యార్థులు రాణిస్తున్నందుకు నాకెంతో ఆనందంగా ఉంది.ఐఐటి జేఈఈ 2024 ఫలితాలలో జాతీయస్థాయి అత్యున్నత ర్యాంకులు సాధించిన అల్ఫోర్స్ చిన్నారులను వారి తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. ఇంతటి ఘన విజయమునకు తోడ్పడిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

అమరవీల స్థూపం వద్దకు రా..

మొదటిపేజీ తరువాయి..
పెడదామన్నారు. నువ్వు చెప్పినవి అమలు చేస్తే తన రాజీనామా లేఖను ఆ మేధావులు, స్పీకర్ కి ఇస్తారు. ఒకవేళ చేయకుంటే నీ రాజీనామా లేఖను గవర్నర్ కు ఇస్తారని తెలిపారు. నువ్వు మాట మీద నిలబడే వాడివి అయితే రా అంటూ సవాల్ విసిరారు. ఉద్యమ కారులు అంటే బిఆర్ఎస్ పార్టీ అని కొనియాడారు. బీఆర్ఎస్ నాయకులను చూస్తే ఎండ కూడా బయపడుతున్నది అంటూ తమ శక్తి, స్థాయి గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 25 ఏళ్ళుగా మెదక్ లో గులాబి జెండా ఎగురుతున్నది. ఇతర జెండాలేవీ ఎగురలేదని గుర్తు చేశారు. మెదక్ జిల్లా గులాబి అడ్డా. మళ్ళీ బిఆర్ఎస్ గెలువబొతున్నదని జోస్యం చెప్పారు.10 ఎళ్ళలో కేసీఆర్ ఏం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అడుగుతున్నారు. కేసీఆర్ వల్లనే జిల్లా అయ్యింది. కొత్తగా నిర్మించిన కలెక్టరేట్ భవనం నిర్మించబడిందని చెప్పారు. కాబట్టే నామినేషన్ కు మెదక్ కు వచ్చినట్లు తెలిపారు. మెదక్ ను ఇందిరా గాంధీ అభివృద్ధి చేసిందని పచ్చి అబద్ధాలు చెబుతున్నారన్నారు. సందర్భం వచ్చినప్పుడల్లా పేగులు మెడలో వేసుకుంటా అంటున్నారు. అలా రాక్షసులు వేసుకుంటారని, సీఎం రేవంత్ తన స్థాయిని తగ్గించుకొని మాట్లాడుతున్నారన్నారు. మెదక్ అభివృద్ధి గురించి మాట్లాడే హక్కు సీఎం రేవంత్ కు లేదని చెప్పారు. తెలంగాణలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసి, మెడికల్ కాలేజీలు తెచ్చింది కేసీఆర్ అని ఈ సందర్భంగా మరోసారి చెప్పారు. అందమైన నాలుగు లైన్ రహదారి తీసుకు వచ్చింది బీఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ అమలు అని బాండ్ పేపర్ మీద రాసారు. ఇప్పుడు బాండ్ పేపర్ పరువు తీశారు అని ఎద్దేవా చేశారు. ఈ ముఖ్యమంత్రికి తన ఎత్తు గురించి ఉన్న ధ్యాస రైతుల సమస్య పట్ల లేదని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 200 పైగా రైతులు చనిపోయారు. ఆటో కార్మికులు 30 మంది చనిపోయారని.. వారిని పరామర్శించకుండా ఢిల్లీలో తిరుగుతారని కౌంటర్ వేశారు. బిజెపి రఘునందన్ మాటలు నమ్మడమంటే నీళ్లు లేని బావిలో దూకడమే అని విమర్శించారు. దుబ్బాకలో అలాగే మాట్లాడితే అక్కడ ప్రజల బుద్ధి చెప్పారని తెలిపారు. బిజెపి ఏ వర్గాలకు మేలు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ గెలిస్తేనే కాంగ్రెస్ వాళ్ళ మెడలు ఒంచడం సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ వాళ్లను భూమి మీద దించాలంటే వెంకట్రామ రెడ్డిని గెలిపించాలని కోరారు.

సీఎం అయితే మాకేంటి..?

అక్రమాల వల్లే అరెస్ట్ చేశాం ఈడీ కౌంటర్ అఫిడవిట్ దాఖలు

న్యూఢిల్లీ,ఏప్రిల్25: ఢిల్లీ లిక్కర్ కుంభకోణంతో ముడిపడిన మనీల్యాండరింగ్ కేసులో తనను అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. కేజ్రీవాల్ పెద్ద ఎత్తున సాక్ష్యాధారాల ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారని ఆరోపించింది. కుంభకోణం జరిగిన టైంలో ఏకంగా 173 సెల్ ఫోన్స్ ధ్వంసం చేయడంతో పాటు ఆధారాలను ధ్వంసం చేశారని కేంద్ర దర్యాప్తు సంస్థ తెలిపింది. కేజ్రీవాల్ కు ఏకంగా తొమ్మిది సార్లు నోటీసులు పంపినప్పటికీ ఆయన విచారణకు రాలేదని ఈడీ పేర్కొనింది. సమన్లను పదేపదే దాట వేశారు.. ఇదే సమయంలో అరెస్ట్ నుంచి రక్షణను ఇవ్వలేమని ఢిల్లీ హైకోర్టు కూడా తేల్చిచెప్పడంతో కేజ్రీవాల్ ను అరెస్ట్ చేశామని ఈడీ తెలిపింది.కాగా, ఢిల్లీ హైకోర్టు డివిజన్ బెంచ్ నుంచి కేజ్రీవాల్‌కు రిలీఫ్ దొరకలేదు అందుకే అతడి ఇంట్లో సోదాలు నిర్వహించిన తర్వాత అరెస్ట్ చేశామని కౌంటర్ అఫిడవిట్‌లో ఈడీ వివరించింది. లోక్‌సభ ఎన్నికల సమయంలో అరెస్ట్ చేశారనే ఆరోపణలకు కౌంటర్ ఇస్తూ%ొ% నిందితుడి స్థాయితో తమకు సంబంధం లేదు, సాక్ష్యాలను ఆధారంగా మాత్రమే చర్యలు తీసుకున్నామని వెల్లడించింది. నేరారోపణలు ఉన్న రాజకీయ నాయకులకు అరెస్టు నుంచి మినహాయింపు ఇస్తే ఎన్నికల ప్రక్రియ సమగ్రతను దెబ్బ తీసినట్టేనని ఈడీ కామెంట్స్ చేసింది. ఆధారాలను బట్టి ఒక వ్యక్తిని అరెస్టు చేయడం స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల భావనను ఉల్లంఘించినట్టు కాదని చెప్పింది. కేజ్రీవాల్ వాదనతో ఏకీభవిస్తే నేరస్థులైన రాజకీయ నాయకులకు అరెస్టుల నుంచి మినహాయింపు లభిస్తుందని అనే భావన వస్తుందని ఈడీ చెప్పుకొచ్చింది. అయితే, ఈడీ కౌంటర్ అఫిడవిట్‌లోని అంశాలను ఆమ్ ఆద్మీ పార్టీ తిరస్కరించింది. దర్యాప్తు సంస్థ అన్నీ అబద్ధాలే చెబుతోందని ఆగ్రహం వ్యక్తం చేసింది. అరవింద్ కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లేవని.. బీజేపీ రాజకీయ విభాగంగా ఈడీ మారిపోయి.. అబద్ధాలు చెప్పే యంత్రంగా ఈడీ తయారయ్యిందని ఆప్ విమర్శలు చేసింది.

కెన్యాలో వరద బీభత్సం..38 మంది మృతి

కిటెంగెలా,ఏప్రిల్25:
కెన్యాను భారీ వర్షాలు ముంచెత్తాయి. కెన్యాలో వరదలు విధ్వంసం సృష్టించడంతో 38 మంది మృతి చెందారు. జనజీవనం పూర్తిగా స్థంబించిపోయింది. గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలకు కారణంగా అనేక ప్రాంతాల్లో నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. నదుల నీరంతా నివాస ప్రాంతాల్లోకి రావడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. చాలా వరకు లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. లక్ష మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారని అధికారులు చెబుతున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వీదుల్లోకి వరద నీరు ప్రవహించడంతో కొన్ని ప్రాంతాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. కిటెంగెలాలోని అథి నదికి వరదలు రావడంతో ఆ చుట్టు ప్రక్కల ఉన్న జనం వరదల్లో బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్నారు.

సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..
కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం సమీపంలో జాతీయ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని వెనక నుంచి కారు బలంగా ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న ఓ చిన్నారితో సహా ఆరుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం ఎల్ గోవిందాపురం గ్రామానికి చెందిన శ్రీకాంత్ కుటుంబ సభ్యులు కారులో హైదరాబాద్ నుంచి విజయవాడకు పయనమయ్యారు. విజయవాడ సమీపంలో ఉన్న గుణదలలోని టెంపుల్ లో చిన్నారికి చెవులు కుట్టించేందుకు బయలుదేరారు. కారులో మొత్తం పది మంది ప్రయాణిస్తున్నారు. కోదాడ పట్టణ సమీపంలోని దుర్గాపురంలో అప్పటికే బ్రేక్ డౌన్ అయి లారీ ఆగిపోయింది. దీన్ని గమనించని కారు వేగంగా వచ్చి, ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. దీంతో ఆరుగురు అక్కడికక్కడే చనిపోయారు. మృతుల్లో ఓ చిన్నారి కూడా ఉంది. తీవ్రంగా గాయపడ్డ ముగ్గురు చిన్నారులు ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించిన సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని సహాయచర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో కారులో ఎనిమిది మంది ప్రయాణిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆరుగురు ఘటనాస్థంలోనే చనిపోగా, గాయపడిన ఇద్దరిని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారు హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.మృతులలను ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం ఎల్ గోవిందపురం చెందిన వారుగా గుర్తించారు. ఒకరు కోదాడ మండలం చిమిర్యాలకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారని, హైదరాబాద్ నుండి విజయవాడ గుణదల దేవాలయంలో పాపకు చెవులు కుట్టించేందుకు వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. చనిపోయిన వారిని మాణిక్యమ్మ, చందర్రావు, కృష్ణంరాజు స్వర్ణ, శ్రీకాంత్, లాస్యగా నిర్ధారించారు. గాయపడ్డ వారిలో నాగమణి అనే మహిళ పరిస్థితి విషమంగా ఉంది. ఘటనాస్థలికి

చేరుకొని పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం ధాటికి కారు లారీ కిందకు వెళ్లిపోయింది. లారీ వెనుక భాగంలో ఇరుక్కున్న కారును బయటికి తీసేందుకు పోలీసులు శ్రమించాల్సి వచ్చింది. బయటకు తీసిన మృతదేహాలను పోలీసులు పోస్టుమార్టం కోసం కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఆగి ఉన్న లారీని గమనించకుండా వేగంగా కారు ఢీ కొట్టినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. జాతీయ రహదారిపై ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు చెబుతున్నారు. బ్లాక్ స్పాట్స్ లను గుర్తించడంతోపాటు స్పీడ్ గనులను కూడా ఏర్పాటు చేస్తామని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే చెప్పారు.

మోడీ దేశాన్ని అమ్మేస్తున్నాడు

న్యూఢిల్లీ,ఏప్రిల్25: శివసేన (యూబీటీ) నాయకుడు సంజయ్ రౌత్ కాంగ్రెస్ పార్టీపై ప్రశంసలు కురిపించారు. దేశంలో మొత్తం 70 ఏళ్ల పరిపాలన కాలంలో దాదాపు 50 ఏళ్లు కాంగ్రెస్ ప్రధాన మంత్రులు అద్భుతంగా పని చేశారని ఆయన పేర్కొన్నారు. పండిట్ జవాహర్ లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ, మన్మోహన్ సింగ్ లాంటి వారి పరిపాలనలో దేశం అభివృద్ధి పథంలో నడిచిందన్నారు. అయితే, వీరంతా కలిసి నిర్మించిన భారత దేశాన్ని ప్రధాని నరేంద్ర మోడీ వేలం పెట్టారని విమర్శలు గుప్పించారు. ప్రధాని పదవికి కూడా వేలం పాట ఉండి ఉంటే? దానిని కూడా మోడీ వేలం వేసేవారేమో? అనే అనుమానం కలుగుతుందని సంజయ్ రౌత్ మండిపడ్డారు.కాగా, 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత మోడీతో పాటు ఆయన పార్టీ అధికారంలో ఉండదు అని శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ జోస్యం చెప్పారు.

ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

మొదటిపేజీ తరువాయి..
పేరుతో ఆయన రాష్ట్రం విడిచిపెట్టి పోయారు. అనంతరం విదేశాలకు వెళ్లిపోయారు. అయితే ప్రస్తుతం ఆయన అమెరికాలోని టెక్సాస్‌లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఆరు నెలల వీసాపై ప్రభాకర్‌రావు అక్కడికి వెళ్లినట్లు తెలిపారు. కాగా, తాను క్యాన్సర్ చికిత్స కోసం అమెరికా వచ్చినట్లు ప్రభాకర్‌రావు ఇప్పటికే వెల్లడించారు. జూన్ లేదా జూలైలో హైదరాబాద్‌కు తిరిగి వస్తానని గత నెల ఓ పోలీసు ఉన్నతాధికారికి ఫోన్‌లో తెలిపిన విషయం తెలిసిందే.

కాళేశ్వరంపై అధికారులతో జస్టిస్ చంద్రఘోష్ సమీక్ష

మొదటిపేజీ తరువాయి..
పెడతామని జస్టిస్ చంద్రఘోష్ అన్నారు. విచారణలో ఎన్ డీ ఎస్ ఏ, విజిలెన్స్ రిపోర్ట్, కాగ్ రిపొర్టును పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఇంజనీర్లు, ఎన్ డీఎస్ ఏ అథారిటీతో కూడా సమావేశం అవుతామన్నారు. వీరిచ్చే టెక్నికల్ అంశాలను పరిగణనలోకి తీసుకొని విచారణ కొనసాగిస్తామన్నారు. కాళేశ్వరం బ్యారేజీతో సంబంధమున్న ప్రతి ఒక్కరిని కలిసి సమాచారం సేకరిస్తామన్నారు. లీగల్ సమస్యలు తలెత్తకుండా విచారణ కొనసాగిస్తామన్నారు.రెండోసారి మేడిగడ్డ గ్రౌండ్ కు వెళ్లి బ్యారేజీలను పరిశీలిస్తామన్నారు.నిర్మాణ సంస్థలతోపాటు అవసరమైతే రాజకీయ నాయకులకు సైతం నోటీసులు ఇస్తామన్నారు. సెకండ్ విజిట్లో మేడిగడ్డ గ్రౌండ్ కు వెళ్లి బ్యారేజీలను పరిశీలన చేస్తాం. ఇప్పటివరకు పవర్ పాయింగ్ ప్రజెంటేషన్ల ద్వారా విషయాలను తెలుసుకున్నాను. నివేదిక ల ఆధారంగానే విచారణ కొనసాగుతుందన్నారు జస్టస్ చంద్రఘోష్. దానితోపాటు ప్రజలనుంచి వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోనికి తీసుకుంటామని జస్టిస్ చంద్రఘోష్ వివరించారు.

పరీక్షల్లో ఫెయిల్ అయ్యామనే మనస్తాపం

మొదటిపేజీ తరువాయి..
విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. మరొక విద్యార్థిని ఫెయిలవుతాననే భయంతో ఇంకొక విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో విద్యార్థుల కుటుంబాల్లో అంతులేని విషాదం చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం కొల్లూర్‌కు చెందిన సాయితేజ గౌడ్ (17) అనే విద్యార్థి, హైదరాబాద్ అత్తాపూర్‌కు చెందిన హరిణి అనే విద్యార్థిని, మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం అచ్చులాపూర్ గ్రామానికి చెందిన మైదం సాత్విక్, మంచిర్యాల జిల్లా దొరగారిపల్లెకు చెందిన గట్టిక తేజస్విని, ఖమ్మం జిల్లా ముదిగొండకు చెందిన వాగదాని వైశాలి, మహబూబాబాద్ జిల్లా దోర్నకల్ మండలం చిలుకోడు గ్రామానికి చెందిన చిప్పా భార్గవి.. వారి వారి ఇళ్లలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పతూరు గ్రామానికి చెందిన శ్రీజ ఒకేషనల్ ఫస్టియర్ పరీక్షలు రాసింది. నిన్న వచ్చిన ఫలితాల్లో ఫెయిల్ అవుతానేమోనని, ఫెయిల్ అయితే అందరి ముందు అవమానం ఎదుర్కోవాల్సి

వస్తుందేమోననే భయంతో ఫలితాలకు మందు రోజు.. అంటే మంగళవారం రాత్రి పురుగుల మందు తాగింది. దీంతో వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు శ్రీజను సమీపంలోని ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. బుధవారం వచ్చిన పరీక్ష ఫలితాల్లో శ్రీజ పాసైనట్లు వచ్చింది. దీంతో శ్రీజ తల్లిదండ్రులు బిడ్డను పట్టుకుని కన్నీరుమున్నీరుగా విలిపించారు. ఆయా విద్యార్థుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు లైన్ క్లియర్

మొదటిపేజీ తరువాయి..
చివరి దశకు చేరుకున్న ప్లాంట్ పనులతో విద్యుత్ ఉత్పత్తి దిశగా అధికారులు అడుగులు వేసే అవకాశం ఉంది. నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద 2015లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం యాదాద్రి థర్మల్ ప్లాంట్ (%ూూ%) నిర్మాణాన్ని చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో %ూూ% నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. పవర్ ప్లాంట్ నిర్మాణం అనుకున్న గడువుకన్నా రెండేళ్లు అదనంగా కావడంతో అంచనా వ్యయం రూ.29,500 కోట్ల నుంచి రూ.34,500 కోట్లకు పెరిగింది. తాజాగా పవర్ ప్లాంట్ అంచనా వ్యయం రూ.50 వేల కోట్లకు చేరింది. యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణంలో పర్యావరణ ఉల్లంఘనలో

జరిగాయని రెండు స్వచ్ఛంద సంస్థలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (%చీ+%)కి ఫిర్యాదు చేశాయి. దీంతో ఎన్జీటి యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణానికి పర్యావరణ అనుమతులను నిలిపివేసింది. పర్యావరణ అనుమతి కోసం తిరిగి టర్మ్ అండ్ రిఫరెన్స్(%ూూ=%) జారీ చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. అనుమతులు వచ్చేవరకు ప్లాంట్ నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆదేశించింది. ప్లాంట్ నిర్మాణ పనులు 90 శాతం పూర్తయినప్పటికీ విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం లేకుండా పోయింది. దీంతో రాష్ట్ర అధికారులు గత ఏడాది నవంబర్ 8న మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ జరిపి పర్యావరణ అనుమతుల కోసం ప్రతిపాదనను కేంద్రానికి పంపారు. ప్రతిపాదనలను పరిశీలించిన నిపుణుల మదింపు కమిటీ ప్లాంటు రెండో దశ నిర్మాణానికి అనుమతులను సిఫార్సులను చేసింది. కొన్ని షరతులతో కూడిన అనుమతిని పర్యావరణ శాఖ మంజూరు చేసింది. పర్యావరణానికి ఎలాంటి విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని అనుమతులు సూచించింది. ముఖ్యంగా ప్లాంట్ పరిసరాల్లో మూడు వరుసల్లో మొక్కలు 2024 జూన్ నాటికి నాటాలని ఆదేశించింది. సామాజిక బాధ్యత కింద పనులు చేపట్టేందుకు వంద కోట్లును కేటాయించాలని సూచించింది. థర్మల్ కేంద్రం నుంచి వెలువడే బూడిదను వంద శాతం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అనుమతుల్లో పేర్కొంది. ప్లాంట్ కు 10 కిలోమీటర్ల లోపు ఉండే స్థానికుల ఆరోగ్యాన్ని కాపాడుతూ ఉచిత వైద్య సేవలు అందించాలని ఆదేశించింది.మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం పవర్ ప్లాంట్ నిర్మాణంపై విచారణకు ఆదేశించింది. థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణంలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు అందడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాలపై జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి విచారణ జరుపుతున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967